

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా. అన్నమయ్య జిల్లా : సంపుటి : 11 సంచిక : 271 బుధవారం 30 సెప్టెంబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar


సామాన్యులకు తీపికబురు

- రైతుబజార్లలో రూ.35కే కిలో ఉల్లి
- ధరల స్థిరీకరణలో భాగంగా సబ్సిడీ ధరకు ఉల్లిపాయలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం
- ఉల్లి ధరల నియంత్రణపై ప్రభుత్వం దృష్టి
- రైతు బజార్లలో కిలో ఉల్లి రూ. 35కే విక్రయం
- మొదటి దశలో విజయవాడలో రేపటి నుంచి అమ్మకాలు
- కుటుంబానికి నెలకు 2 కిలోల చొప్పున పంపిణీ



అమరావతి

మార్కెట్లో ఉల్లి ధరలు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సామాన్యులకు తీపికబురు అందించింది. ధరల స్థిరీకరణలో భాగంగా సబ్సిడీ ధరకు ఉల్లిపాయలను అందించేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. రైతు బజార్లలో కిలో ఉల్లిపాయలను కేవలం రూ. 35కే విక్రయించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. సబ్సిడీ ఉల్లి విక్రయాలను - మిగతా3లో



మహిళలను ఇళ్లలో బంధించడం సమస్యకు పరిష్కారం కాదు

- జెన్‌జీ గళం విప్పాలి: రాహుల్
- మహిళలకు మరింత భద్రత కల్పించాలని నిరసనలు చేస్తున్న విద్యార్థులు
- వారికి మద్దతు తెలిపిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- జెన్‌జీ యువతులు ఈ నిరసనల్లో పాల్గొనాలని పిలుపు

సంక్షేమం, అభివృద్ధి మా మంత్రం



- పల్లె పండుగ 3.0 ప్రారంభం.. గ్రామాలకు రూ.11,085 కోట్లు: సీఎం చంద్రబాబు
- ఉదయగిరిలో 'పల్లె పండుగ-3' కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ రోడ్ల అభివృద్ధికి రూ.1,185 కోట్లు కేటాయించినట్లు ప్రకటన
- గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనతో తమ రెండేళ్ల పాలనను పోల్చిన ముఖ్యమంత్రి
- వెలిగొండ ఫేజ్-2 పూర్తితో పాటు ఉదయగిరి ప్రాంతానికి పలు ప్రాజెక్టులు మంజూరు
- సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనే ఎన్డీయే ప్రభుత్వ మంత్రమని స్పష్టీకరణ

నెల్లూరు

రాష్ట్రంలోని పల్లెల్లో నవోదయానికి నాంది పలుకుతూ ఎన్డీయే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 'పల్లె పండుగ-3' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం రామాపురంలో జరిగిన సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన కోసం రూ.11,085 కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నట్లు సీఎం - మిగతా3లో

గత ప్రభుత్వంతో పోలిస్తే పది రెట్ల అభివృద్ధి

- చంద్రబాబు విజన్, మోదీ సహకారంతో గ్రామీణ ప్రగతి పరుగులు పెడుతోంది
- 'పల్లె పండుగ 3.0' కార్యక్రమం ప్రారంభం
- రూ.1.30 లక్షల కోట్లతో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపడతామన్న పవన్

దేశవ్యాప్తంగా 16 ప్రాంతాల్లో ఎన్ఐఏ సోదాలు



- ఆరుగురు అరెస్ట్- కీలక పత్రాలు, ఫోన్లు స్వాధీనం
- ఆరుగురు అనుమానితులను అరెస్ట్ చేసినట్లు చెప్పిన జాతీయ దర్యాప్తు సంస్థ
- ల్యాప్‌టాప్, మొబైల్ ఫోన్లతో సహా అనేక పత్రాలు, ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడి

సాంకేతికత, నైపుణ్యాలతోనే దేశాభివృద్ధి సాధ్యం



- అమెరికాకు 100 ఏళ్లు పట్టింది, భారత్‌కు 20 ఏళ్లు చాలు
- విజయవాడలో జరిగిన మిషన్ కర్మయోగి వర్క్‌షాప్
- ఉద్యోగుల సామర్థ్య పెంపులో ఏపీకి జాతీయ స్థాయిలో తొలి ర్యాంక్
- విజేతలకు అవార్డులు అందజేసి ప్రసంగించిన సీఎం చంద్రబాబు
- రెండో స్థానంలో కర్ణాటక, మూడో స్థానంలో ఒడిశా

అమరావతి

అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి అమెరికాకు వందేళ్లు పడితే, ఆసియా దేశాలకు ఆరు నుంచి ఏడు దశాబ్దాలు పడితే, చైనాకు 45 ఏళ్లు పట్టిందని, కానీ నేటి భారత్‌కు ఆ లక్ష్యాన్ని చేరుకోవడానికి 20 ఏళ్లు చాలని ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు. సరైన నాయకత్వం, సాంకేతికత, అపారమైన యువశక్తితో ఈ అద్భుతాన్ని సాధించగల సత్తా భారత్‌కు ఉందని ఆయన స్పష్టం చేశారు. విజయవాడలోని అంబేద్కర్ కళావేదికలో మంగళవారం జరి గిన 'మిషన్ కర్మయోగి' వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ, ఒడిశా, పుదుచ్చేరి రాష్ట్రాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్యాన్ని పెంచడంలో (కెపాసిటీ - మిగతా3లో



వివేకా హత్య కేసులో లబ్ధిదారుడు జగనే

- వివేకా హత్య కేసులో అంతిమ లబ్ధిదారుడు జగనేనన్న మంత్రి అనగాని
- ఈడీ, సీబీఐ విచారణతో భయపడే ధర్నాల డ్రామాలు ఆడుతున్నారని ఆరోపణ
- డైవర్షన్ రాజకీయాలు మాని నిజాలు చెప్పాలని జగన్‌కు డిమాండ్
- ఉపాధ్యాయుడి మరణంపైనా వైసీపీ శవ రాజకీయం చేస్తోందని విమర్శ
- సచివాలయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ

మంగళగిరి

వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో అసలైన, అంతిమ లబ్ధిదారుడు మాజీ ముఖ్యమంత్రి జగనేనని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళగిరి లోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, ఈడీ, సీబీఐ దర్యాప్తు ముమ్మరం కావడంతో తాడేపల్లి ప్యాలెస్ పునాదులు కదులుతున్నాయని, అందుకే ప్రజల దృష్టిని మళ్లించేందుకు - మిగతా3లో

'తరంగ్ శక్తి' విన్యాసాల్లో అమెరికా ఏఫ్-35 యుద్ధ విమానాలు ఎంట్రీ



- హర్షం వ్యక్తం చేసిన యూఎస్ ఎంబసీ
- సెప్టెంబర్ 26-అక్టోబర్ 12 వరకు రాజస్థాన్‌లో 'తరంగ్ శక్తి' విన్యాసాలు
- ఈ సైనిక విన్యాసాల్లో యూఎస్‌కు చెందిన ఏఫ్-35 యుద్ధ విమానాలు అరంగేట్రం
- భారత్‌లోని అమెరికా ఎంబసీ పోస్ట్



భారత్- చైనా మధ్య సంబంధాలు గతంతో పోలిస్తే మెరుగ్గా ఉన్నాయి

- సరిహద్దు సమస్యలు పరిష్కారం కావడంతో ఇరు దేశాల సంబంధాలు సాధారణ స్థితికి చేరుకుంటున్నాయని వెల్లడి
- న్యూయార్క్‌లో 'ఆసియా సొసైటీ'లో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న జైశంకర్



మోదీ రాజీనామా చేయాలి

- సీఈసీని వెంటనే తొలగించాలి: కాంగ్రెస్ డిమాండ్
- ఎన్నికల సంఘం పనితీరుపై కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు
- ఎస్ఐఆర్‌ను వెంటనే నిలిపివేయాలని సీడబ్ల్యూసీ డిమాండ్
- తొలగించిన 13.30 కోట్ల ఓటర్ల పేర్లను పునరుద్ధరించాలని కోరిన కాంగ్రెస్
- దేశవ్యాప్తంగా శాంతియుత ఆందోళనలు చేపడతామని ప్రకటన

సంక్షేమం, అభివృద్ధి మా మంత్రం



-మొదటిపేజీ తరువాయి

చంద్రబాబు ప్రకటించారు. డబుల్ ఇంజన్ సర్కార్ జెట్ స్పీడ్‌తో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. “2024 ఎన్నికల్లో ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం. మీరు వేసిన ఒక్క ఓటు కూడా వృథా కాలేదు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టాం. నా అనుభవం, పవన్ కల్యాణ్ గారి ఉత్సాహం, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం” అని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామాలు విధ్వంసానికి గురయ్యాయని, రోడ్లు గుంతలమయమై, వీధి దీపాలు వెలగని దుస్థితి ఉండేదని ఆయన విమర్శించారు.

గ్రామీణ రోడ్ల నిర్మాణంలో రికార్డు

‘పల్లె పండుగ-3’లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 15,500 కిలోమీటర్ల బీటీ, సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని సీఎం వివరించారు. మరో రూ.2,700 కోట్లతో 6,000 కిలోమీటర్ల మేర సీసీ రోడ్లు నిర్మిస్తామని, ప్రతి ఇంటి ముందూ బురద లేని రోడ్లు ఉండేలా చూస్తామని హామీ ఇచ్చారు. గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం 880 కిలోమీటర్ల రోడ్లు వేస్తే, తమ ఎన్డీయే ప్రభుత్వం కేవలం రెండేళ్లలోనే 6,500 కిలోమీటర్ల రోడ్లు వేసి చరిత్ర సృష్టించిందని పోల్చి చెప్పారు. “అప్పుడు ఖర్చుపెట్టిన డబ్బులు దొంగల జేబుల్లోకి పోయాయి, ఇప్పుడు మేము ఖర్చుపెట్టే ప్రతి పైసా మీ ఊరిలో అభివృద్ధి రూపంలో కనిపిస్తోంది,” అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

పవన్ నాయకత్వంలో పంచాయతీరాజ్ అద్భుతం

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పంచాయతీరాజ్ శాఖ అద్భుతమైన మార్పులు తీసుకొచ్చిందని సీఎం ప్రశంసించారు. రెండున్నర దశాబ్దాల తర్వాత 10,000 మందికి పదోన్నతులు కల్పించడం, నిలిచిపోయిన 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.4,136 కోట్లు విడుదల చేయించడం వంటి విజయాలను ఆయన గుర్తుచేశారు. పంచాయతీరాజ్ శాఖకు 13 జాతీయ అవార్డులు రావడం పవన్ పనితీరుకు నిదర్శనమని కొనియాడారు.

ఉదయగిరికి వరాల జల్లు

ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి పలు కీలక ప్రాజెక్టులను ముఖ్యమంత్రి మంజూరు చేశారు.

65,000 ఎకరాలకు సాగునీరు అందించే పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ కాలువ పనులకు రూ.52.52 కోట్లు.

90,000 ఎకరాలకు సాగునీరు, 2.35 లక్షల మందికి తాగునీరు అందించే సోమశిల హైలెవల్ కెనాల్ ఫేజ్-1 భూసేకరణకు రూ.85 కోట్లు.

రూ.3,876 కోట్ల పెట్టుబడితో 5,100 మందికి ఉద్యోగాలిచ్చే డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా ఉదయగిరిని తీర్చిదిద్దేందుకు అవసరమైన క్లియరెన్సులు.

కనిగిరిలోని 189 ఫ్లోరైడ్ గ్రామాల సమస్య పరిష్కారానికి రూ.100 కోట్లు.

వెలిగొండ ప్రాజెక్టు ఫేజ్-2ను పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు.

సంక్షేమం, అభివృద్ధి మా మంత్రం

ఎన్నికల్లో ఇచ్చిన ‘సూపర్ సిక్స్’ హామీలను నిలబెట్టుకున్నామని చంద్రబాబు తెలిపారు. తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, రూ.4,000 పెన్షన్ వంటి పథకాలతో ప్రజలకు అండగా నిలుస్తున్నామన్నారు. రూ.10 లక్షల కోట్ల అప్పులతో వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వ సహకారంతో బయటకు తీసుకొచ్చామని పేర్కొన్నారు. రాష్ట్రానికి రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించామని, దీని ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. అభివృద్ధికి ఎవరైనా అడ్డువస్తే ఉపేక్షించేది లేదని, సుస్థిర ప్రభుత్వంతోనే నిరంతర అభివృద్ధి సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

గత ప్రభుత్వంతో పోలిస్తే పది రెట్ల అభివృద్ధి



రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల స్వరూపాన్ని మార్చే లక్ష్యంతో చేపట్టిన ‘పల్లె పండుగ 3.0’ కార్యక్రమం నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గంలో మంగళవారం లాంఛనంగా ప్రారంభమైంది. రామాపురంలో జరిగిన ఈ భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. గ్రామీణాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను, భవిష్యత్ ప్రణాళికలను ఆవిష్కరించారు. రాబోయే సంవత్సరాల్లో పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా విభాగాల ద్వారా రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా రూ.1.30 లక్షల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టబోతున్నామని ప్రకటించారు.

గత ప్రభుత్వంతో పోలిస్తే పది రెట్ల అభివృద్ధి

ఈ సందర్భంగా గత వైసీపీ ప్రభుత్వ పాలనతో ప్రస్తుత కూటమి ప్రభుత్వ పనితీరును పవన్ కల్యాణ్ పోల్చిచూపారు. “వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో 880 కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మిస్తే, మేము కేవలం రెండేళ్లలోనే దానికి పది రెట్లు ఎక్కువగా దాదాపు 9,000 కిలోమీటర్లకు పైగా పూర్తి చేశాం. వారు 304 మినీ గోకులాలు నిర్మిస్తే, మేము 30,000కు పైగా నిర్మించాం. 304 ఎక్కడ, 30,000 ఎక్కడో ప్రజలు ఆలోచించాలి” అని అన్నారు. సీఎం చంద్రబాబు దార్శనికత, ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో గ్రామీణ ప్రగతిని పరుగులు పెట్టిస్తున్నామని తెలిపారు.

రూ.11,085 కోట్లతో ‘పల్లె పండుగ 3.0’

‘పల్లె పండుగ 3.0’ కార్యక్రమాన్ని రూ.11,085 కోట్ల బడ్జెట్‌తో ప్రారంభిస్తున్నట్లు పవన్ కల్యాణ్ ప్రకటించారు. ఇందులో కేంద్రం వాటా రూ.5,400 కోట్లు కాగా, రాష్ట్ర ప్రభుత్వం రూ.5,700 కోట్లు భరిస్తోందని వివరించారు. ఈ నిధులతో 6,000 కిలోమీటర్ల సీసీ రోడ్లు, 9,500 కిలోమీటర్ల బీటీ రోడ్లు, 22,500 మినీ గోకులాలు, 50 వేల ఎకరాల్లో పండ్ల తోటలు, వెయ్యి కిలోమీటర్ల డ్రైన్లు, గ్రామ పంచాయతీ భవనాలు, బస్ షెల్టర్లు, రచ్చబండలు వంటి అనేక పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. చారిత్రక ప్రాధాన్యత, వలసల సమస్య కారణంగానే ఉదయగిరిని ఈ కార్యక్రమానికి వేదికగా ఎంచుకున్నామని స్పష్టం చేశారు.

ఉదయగిరి అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు

ఉదయగిరి నియోజకవర్గానికి మహర్దశ పట్టబోతోందని పవన్ కల్యాణ్ అన్నారు. ఫ్లోరైడ్ సమస్య పరిష్కారానికి గతంలో నిలిచిపోయిన సుజలా స్రవంతి పథకాన్ని రూ.52 కోట్లతో పునరుద్ధరించి 381 పనులు చేపట్టనున్నట్లు హామీ ఇచ్చారు. ఉదయగిరి కోటకు వెళ్లేందుకు రూ.2.5 కోట్లతో రహదారి మంజూరు చేస్తున్నామని, అటవీ అనుమతులు త్వరగా పొందేలా అధికారులను ఆదేశిస్తున్నామని తెలిపారు. ఉదయగిరి కోటను హెరిటేజ్, ఎకో టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు డీపీఆర్ సిద్ధం చేసి, కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా నిధులు సమీకరిస్తామని వెల్లడించారు.

అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ముఖ్యం

అభివృద్ధి పనుల్లో నాణ్యత, పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని, ఇందులో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. “మీ గ్రామంలో జరుగుతున్న పనులను ప్రజలు తమవిగా భావించి పర్యవేక్షించాలి. కాంట్రాక్టర్లు నాణ్యతగా పనిచేస్తున్నారా లేదా అని గమనించాలి. లోపాలు కనిపిస్తే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. అవసరమైతే సోషల్ ఆడిట్ నిర్వహిస్తాం. వెచ్చించే ప్రతి రూపాయి సద్వినియోగం కావాలి” అని కోరారు. రైతుల కోసం డొంక రోడ్ల నిర్మాణానికి పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభిస్తున్నామని, గిరిజన ఆవాసాలకు రహదారి సౌకర్యం కల్పించడానికి ప్రాధాన్యత ఇస్తున్నామని పవన్ కల్యాణ్ వివరించారు. ఈ కార్యక్రమానికి అపూర్వ స్వాగతం పలికిన ప్రజలకు, విజయవంతం చేసిన అధికారులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

సామాన్యులకు తీపికబురు



-మొదటిపేజీ తరువాయి

తొలి దశలో విజయవాడ నగరంలో అమలు చేయనున్నారు. రేపటి నుంచి నగరంలోని అన్ని రైతుబజార్లలో ఈ విక్రయాలు ప్రారంభం కానున్నాయి. విజయవాడలోని ఏపీఐఐసీ రైతుబజార్‌లో పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

కొనుగోలుకు నిబంధనలు ఇవే

సబ్సిడీ ఉల్లిపాయలు కొనుగోలు చేసేందుకు వినియోగదారులకు ప్రభుత్వం నిబంధనలు విధించింది. ఉల్లి కోసం వచ్చే వారు తమ వెంట తప్పనిసరిగా ఆధార్ కార్డు లేదా రేషన్ కార్డు తీసుకురావాల్సి ఉంటుంది. ఈ కార్డుల ఆధారంగా ప్రతి కుటుంబానికి నెలకు గరిష్టంగా రెండు కిలోల ఉల్లిపాయలను మాత్రమే రూ. 35 చొప్పున విక్రయిస్తారు. బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టి, నిజమైన లబ్ధిదారులకు మాత్రమే ఈ ప్రయోజనం చేకూర్చేందుకే అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. బహిరంగ మార్కెట్లో అధిక ధర పలుకుతున్న బీపీటీ సూపర్ ఫైన్ రకం బియ్యాన్ని, ప్రత్యేక కౌంటర్లలో రూ.52-50 లకు ప్రత్యేక కౌంటర్ల ద్వారా పంపిణీ చేస్తున్నారు.

త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అమలు

ప్రస్తుతం విజయవాడకే పరిమితమైన ఈ సబ్సిడీ ఉల్లి పంపిణీని త్వరలో మిగతా ప్రాంతాలకు విస్తరించనున్నారు. ప్రజల నుంచి వచ్చే డిమాండ్‌ను బట్టి, దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని రైతు బజార్లలోనూ సబ్సిడీ ఉల్లిని అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. కూరగాయల మార్కెట్లో ఉల్లి ధరల భారాన్ని సామాన్యుడిపై పడకుండా చూడటమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్ తెలిపారు. ధరల స్థిరీకరణ నిధిని ఉపయోగించి పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కల్పిస్తున్న ఈ సబ్సిడీ ఉల్లి సదుపాయాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మంత్రులు విజ్ఞప్తి చేశారు.

సాంకేతికత, నైపుణ్యాలతోనే దేశాభివృద్ధి సాధ్యం



-మొదటిపేజీ తరువాయి

బిల్డింగ్) దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో నిలిచినందుకు గాను ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, ఏపీఎస్‌డీపీఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అలపర్తి వెంకటేశ్వరరావులకు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా అవార్డును ప్రదానం చేశారు. ఇదే విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచిన కర్ణాటక, తృతీయ స్థానంలో నిలిచిన ఒడిశా రాష్ట్రాల ప్రతినిధులకు కూడా ఆయన అవార్డులు అందజేశారు.

భవిష్యత్తు మనదే.. మార్పు అనివార్యం

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, “భారత్ ఇప్పుడు ఒక నిర్ణయాత్మకమైన దశలో ఉంది. మనకు జ్ఞానం, సాంకేతికత, అపారమైన అవకాశాలు ఉన్నాయి. మన యువతలో అసాధారణమైన ఆకాంక్షలు ఉన్నాయి. ఈ ఆకాంక్షలను నెరవేర్చేందుకు మన పరిపాలనా వ్యవస్థలు సిద్ధంగా ఉన్నాయా? అన్నదే అసలైన ప్రశ్న. రాబోయే 20 ఏళ్లు దేశ భవిష్యత్తుకు అత్యంత కీలకం” అని విశ్లేషించారు. తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నో మార్పులు చూశానని, ఒకప్పుడు కరెంట్, రోడ్లు, కనీసం ట్యాప్ వాటర్ కూడా లేని గ్రామం నుంచి తాను వచ్చానని గుర్తుచేసుకున్నారు. పదుల గ్రామాలకు కలిపి ఒకే ఒక్క టెలిఫోన్ ఉండేదని, అది కూడా పనిచేసేది కాదని నాటి పరిస్థితులను వివరించారు.

సాంకేతికతతో సుపరిపాలన

అలాంటి రోజుల నుంచి నేడు డిజిటల్ ఇండియా వరకు దేశం ఎంతో మారిందన్నారు. “గతంలో ఒక ఫైల్ ముందుకు కదలాలంటే ఎల్‌డీసీ నుంచి అదనపు కార్యదర్శి వరకు 15 నుంచి 20 స్థాయిలు దాటాల్సి వచ్చేది. కొన్నిసార్లు ఫైళ్లు కనపడక రోజుల తరబడి వెతకాల్సి వచ్చేది. కానీ ఈ-ఆఫీస్ విధానంతో ఇప్పుడు నిమిషాల్లో ఫైళ్లను క్లియర్ చేయగలుగుతున్నాం. నేను కూడా రోజుకు 15-20 నిమిషాల్లో ఫైళ్లను పూర్తి చేస్తున్నా” అని తెలిపారు. సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో అంగన్‌వాడీ టీచర్ కూడా తనకంటే మెరుగ్గా ఉన్నారని ప్రశంసించారు. రియల్ టైం గవర్నెన్స్, డేటా లేక్, కృత్రిమ మేధ (AI), డ్రోన్లు, సెన్సార్ల వాడకంతో పాలనను ప్రజలకు మరింత చేరువ చేస్తున్నామని, వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా చివరి వ్యక్తి వరకు ప్రభుత్వ సేవలను చేరవేయడమే లక్ష్యమని వివరించారు.

పిల్లి నల్లదా తెల్లదా అనేది ముఖ్యం కాదు.. ఎలుకను పట్టడమే ముఖ్యం!

ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన ‘మిషన్ కర్మయోగి’ ఒక అద్భుతమైన సంస్కరణ అని చంద్రబాబు కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్యాన్ని పెంచేందుకు ఇది ఎంతగానో దోహదపడుతోందన్నారు. ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా ఒక సెకండరీ గ్రేడ్ టీచర్ 4,200 కోర్సులు పూర్తి చేసి, జాతీయ స్థాయిలో 14,500 క్రెడిట్లు సాధించడం దీని విజయానికి నిదర్శనమన్నారు. చైనా ఆర్థిక సంస్కరణలను ప్రస్తావిస్తూ, “పిల్లి నల్లదా, తెల్లదా అన్నది ముఖ్యం కాదు, అది ఎలుకలను పడుతుందా లేదా అన్నదే ముఖ్యం” అనే డెంగ్ షియావోపింగ్ సూక్తిని గుర్తుచేశారు. ఫలితాలు రాబట్టడమే మన అంతిమ లక్ష్యం కావాలన్నారు.

స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్యం

ఆంధ్రప్రదేశ్‌ను ‘స్వర్ణాంధ్ర ప్రదేశ్ 2047’గా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని చంద్రబాబు పునరుద్ఘాటించారు. రాష్ట్ర జీఎస్‌డీపీ వృద్ధి రేటును 15 శాతానికి పైగా సాధించే సత్తా ఏపీకి ఉందన్నారు. “ఆంధ్రప్రదేశ్‌ను మిగతా రాష్ట్రాలకు ఒక పరిశోధన, అభివృద్ధి కేంద్రంగా ఒక ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్‌గా నిలబెడతాం. ఇక్కడ విజయవంతమైన నమూనాలను ఇతర రాష్ట్రాలు అనుసరించేలా చేస్తాం” అని ప్రకటించారు. సంక్షేమం, అభివృద్ధిని జోడించి సంపద సృష్టించి, ఆ ఫలాలను నిరుపేదలకు అందించడం ద్వారా అసమానతలను తగ్గించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. దేశంలోని నదుల అనుసంధానం పూర్తయితే భారత్‌ను ఎవరూ ఆపలేరని ఆయన అన్నారు. అంతిమంగా మనమంతా భారతీయులమని, పార్టీలు, ప్రాంతాలు వేరైనా దేశాన్ని ప్రపంచంలోనే ప్రథమ స్థానంలో నిలపాలన్నదే అందరి లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు.

వివేకా హత్య కేసులో లబ్ధిదారుడు జగనే

-మొదటిపేజీ తరువాయి

జగన్ ధర్నాల పేరిట డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. “సొంత బాబాయ్ గొడ్డలిపోటుకు గురైతే గుండెపోటుగా నమ్మించి, సాక్ష్యాలను తుడిచిపెట్టిన చరిత్ర జగన్‌ది. ఇప్పుడు కూడా అదే తరహాలో డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నారు. అప్రూవర్‌గా మారిన దస్తగిరి, సునీల్ యాదవ్ వెల్లడించిన వాస్తవాలు, రూ.40 కోట్ల సుపారీ లావాదేవీలన్నీ తాడేపల్లి నివాసం వైపే వేలెత్తి చూపిస్తున్నాయి” అని అనగాని పేర్కొన్నారు. హత్య కేసు దర్యాప్తు కీలక దశకు చేరుకోవడంతోనే డీఎస్పీ వంటి అంశాలపై వైసీపీ అనవసర రాద్ధాంతం చేస్తోందని ఆరోపించారు. అనారోగ్యంతో ఉన్న ఉపాధ్యాయుడు కాకుమాను రాజశేఖర్‌ను ధర్నాకు బలవంతంగా పిలిపించి, ఆయన మృతికి కారకులయ్యారని, ఇప్పుడు ఆ మరణంపై కూడా శవ రాజకీయం చేస్తున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వమే రాష్ట్రంలో గంజాయి, బ్లేడ్ బ్యాచ్ సంస్కృతిని పెంచి పోషించిందని మండిపడ్డారు. తప్పులు చేస్తూ ఇతరులపై ఎదురుదాడికి దిగడం వైసీపీకి అలవాటుగా మారిందని, ఆ పార్టీ తన పేరును ‘గొడ్డలి డైవర్షన్ పార్టీ’గా మార్చుకుంటే బాగుంటుందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా జగన్ మీడియా ముందుకు వచ్చి వివేకా హత్యపై వాస్తవాలను వెల్లడించాలని అనగాని సత్యప్రసాద్ డిమాండ్ చేశారు. సచివాలయ ఉద్యోగుల సమస్యలను కూడా తమ ప్రభుత్వం పరిష్కరించి, వారికి ఉజ్వల భవిష్యత్తును అందిస్తుందని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.

ఏపీ విద్యా సంస్కరణలకు సింగపూర్ ప్రశంసలు.. లోకేశ్‌కు షణ్ముగం కితాబు

ఏపీ విద్యాశాఖ మంత్రి లోకేశ్‌తో సింగపూర్ హోం మంత్రి షణ్ముగం భేటీ

రాష్ట్రంలో విద్యా సంస్కరణలను ప్రశంసించిన సింగపూర్ మంత్రి

మాదకద్రవ్యాల నియంత్రణ, విద్యారంగంలో ఏపీకి సహకారం అందిస్తామని హామీ

ఏపీ ఐటీఐలను సింగపూర్ ఐటీఈతో అనుసంధానించాలని నిర్ణయం

డ్రాపౌట్లను సున్నా శాతానికి తగ్గించాలని షణ్ముగం సూచన



ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వినూత్న సంస్కరణలను సింగపూర్ ప్రభుత్వం ప్రశంసించింది. రాష్ట్ర విద్యావ్యవస్థ బలోపేతానికి తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని సింగపూర్ హోం, న్యాయశాఖల మంత్రి కె. షణ్ముగం హామీ ఇచ్చారు. మంగళవారం తిరుమలలో ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌తో ఆయన భేటీ అయ్యారు. శ్రీవారి దర్శనం అనంతరం ఇరువురు నేతలు రాష్ట్ర అభివృద్ధి, విద్యా సంస్కరణలు, మాదకద్రవ్యాల నివారణ వంటి కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాలను, ముఖ్యంగా విద్యారంగంలో తీసుకువస్తున్న విప్లవాత్మక మార్పులను మంత్రి లోకేశ్ వివరించారు. ప్రభుత్వ పనితీరుతో పాటు విద్యకు ఇస్తున్న ప్రాధాన్యతను మంత్రి షణ్ముగం ఈ సందర్భంగా అభినందించారు. పాఠశాలల్లో డ్రాపౌట్ రేటును సున్నా శాతానికి తగ్గించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి షణ్ముగం సూచించారు. బడి మానేసే పిల్లలే భవిష్యత్తులో మాదకద్రవ్యాల బారిన పడే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు సింగపూర్ తరహా కఠిన చట్టాలు అవసరమని అభిప్రాయపడుతూ, డ్రగ్స్ రహిత ఏపీ నిర్మాణానికి తమ సహకారం అందిస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్న తీరును మంత్రి లోకేశ్ వివరించగా, ఏపీలోని ప్రభుత్వ పాఠశాలలను స్వయంగా సందర్శించేందుకు మంత్రి షణ్ముగం ఆసక్తి వ్యక్తం చేశారు. అలాగే, యువతకు ఉపాధి ఆధారిత నైపుణ్య శిక్షణ అందించే లక్ష్యంతో ఏపీలోని ఐటీఐలను సింగపూర్‌కు చెందిన ‘ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్’ (ఐటీఈ)తో అనుసంధానించేందుకు పరస్పరం సహకరించుకోవాలని ఇరువురు నేతలు నిర్ణయించారు.

కమల్ అమృత్ వాణి-271



ప్రకృతేః సంరక్షణేన జీవనం సుస్థిరం భవేత్ । భూమిర్మాతా సమా నిత్యం తస్యాః రక్షా హి రక్షణమ్ ॥ తాత్పర్యం - ప్రకృతి మన జీవనానికి మూలాధారం.గాలి, నీరు, నేల, చెట్లు లేకుండా జీవితం సాధ్యం కాదు.ప్రకృతిని కేవలం ఉపయోగించుకునే సంపదగా చూడకూడదు.భవిష్యత్తు తరాలకు కూడా అదే సంపద అందాలి.నీటిని వృథా చేయకపోవడం,చెట్లను కాపాడటం, పరిసరాలను సంరక్షించడం ప్రతి వ్యక్తి బాధ్యత.ప్రకృతిని రక్షించడం అంటే మన జీవనాన్ని, భావితరాల భవిష్యత్తును రక్షించడం.

✍ కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

జిల్లా స్థాయి ఆటల్లో మెరిసిన బాలికలు



పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 29

పులివెందుల లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు కడపలోని వైఎస్సార్ క్రీడా పాఠశాల యందు జరిగిన జిల్లా స్థాయి రగ్బీ ఎంపికలలో రాణించి రాష్ట్ర స్థాయికి ఆడనున్నారు. అండర్-14 విభాగంలో టి. గంగా తేజశ్వని మరియు అండర్-17 విభాగంలో సి. అక్షయ ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధ్యాయులు ఏ. సి. గంగిరెడ్డి, పిజికల్ డైరెక్టర్లు ఫ్రాన్సిస్ రవికుమార్, రమేష్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు. అక్టోబర్ 12,13,14 తేదీలలో కాకినాడ లో జరగనున్న పోటీలలో మన జిల్లా తరపున వీరుం

కోతి సమాధి అభయాంజనేయ స్వామికి విశేష పూజలు



పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 29

పులివెందుల పట్టణ పరిధిలోని కోతి సమాధి వద్ద గల అభయాంజనేయ స్వామి దేవస్థానము నందు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పులివెందుల గ్రామ సరిహద్దులో గల అభయాంజనేయ స్వామి ఆలయం నందు స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకుల సిద్ధు స్వామి అభిషేకాలు ఆకు పూజలు అనంతరం ప్రత్యేక అలంకరణలో అభయాంజనేయ స్వామి భక్తులకు దర్శనం ఇవ్వగా మహా మంగళహారతి తో ప్రజలు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాలలో భాగంగానే ఆలయ ప్రాం గణంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఆంజనేయ స్వామికి శుభకరమైన మంగళవారం నిర్వహించే పూజాధికాలతో పాటు తీర్థ ప్రసాద కార్యక్రమాలకు అత్యధిక ప్రాముఖ్యత కలదని ఆలయ అర్చకులు తెలియజేస్తూ ఈ రకమైనటువంటి కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించిన ఉభయదారులందరికీ అభయాంజనేయ స్వామి ఆశీస్సులు మెండుగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు మరియు భక్తజనం తదితరులు పాల్గొన్నారు

మున్సిపాలిటీ సమస్యల పరిష్కారానికి, ప్రాధాన్యత

-ఎక్కడ సమస్య ఉన్నా ముందుంటా -- వైఎస్ మనోహర్ రెడ్డి





పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 29

మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య ఏదైనా తన దృష్టికి తీసుకొస్తే, సమస్య పరిష్కారానికి ముందుండి కృషి చేస్తానని మున్సిపల్ ఇన్‌చార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక బయమ్మ తోట కాలనీలో బోర్ మోటార్ కాలిపోవడంతో తాగునీరు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న ఆయన వెంటనే స్పందించారు. అవసరమైన చర్యలు చేపట్టి బోర్ మోటార్ సమస్యను పరిష్కరించి, కాలనీ ప్రజలకు నీటి సరఫరా పునరుద్ధరించేలా చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా కాలనీలో చెత్త సేకరణ వాహనాలు సక్రమంగా రావడం లేదని స్థానికులు ఆయన దృష్టికి తీసుకురాగా, సంబంధిత మున్సిపల్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా వైఎస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రజల కనీస అవసరాలు కూడా సకాలంలో తీరని పరిస్థితి నెలకొందని విమర్శించారు. ప్రజలు ఏ సమస్యనైనా తమ దృష్టికి తీసుకొస్తే సంబంధిత అధికారులతో మాట్లాడటంతో పాటు, అవసరమైన సందర్భాల్లో ఎంపీ దృష్టికి తీసుకెళ్లి ఎంపీ నిధులతో, అవసరమైతే సొంత నిధులతోనైనా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు పార్నపల్లి కిషోర్, వైఎస్సార్‌సీపీ నాయకులు శేఖర్, సుభాష్, హరి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి సబ్సిడీతో శనగ విత్తనాలు పంపిణీ.

-పులివెందుల వ్యవసాయ డివిజన్ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి.లి



పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 29

పులివెందుల వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ లోని ఐదు మండలాలు వేంపల్లి, వేముల ,లింగాల మరియు పులివెందుల మండలాలకు సంబంధించి 2026 రబీ సీజన్ కు వేంపల్లి కు 1000 క్వింటాళ్లు వేముల మండలానికి 1900 క్వింటాళ్లు మరియు లింగాల మండలానికి 1250 క్వింటాళ్లు అదేవిధంగా పులివెందుల మండలానికి 600 క్వింటాలు కేటాయించారు మొత్తంగా పులివెందుల వ్యవసాయ శాఖ డివిజన్ కు 4750 క్వింటాళ్లు 35% సబ్సిడీతో శనగ విత్తనాలు కేటాయించడం జరిగింది. ఒక రైతుకు ఒక ఎకరాకు 40 కేజీలు అనగా రెండు బ్యాగులు ఐదు ఎకరాలు దాటిన రైతులకు 10 బ్యాగులు గరిష్టంగా ఇవ్వడం జరుగుతుంది. ఒక కిలో గరిష్ట ధర 90 రూపాయలు ఉండగా 35% సబ్సిడీ పోను ఒక కిలో 58.50 రూపాయలు రైతు వాటాగా నిర్ణయించడం జరిగింది. కావున శనగ పంట వేసే రైతులు తప్పనిసరిగా సంబంధిత రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సందర్శించి మీకు కావాల్సిన శనగ విత్తనాలను సబ్సిడీలో పొందవలసిందిగా పులివెందుల వ్యవసాయ శాఖ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి రైతులను ఉద్దేశించి తెలియజేశారు.

జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి సమక్షంలో 200 కుటుంబాలు జనసేన పార్టీలోకి చేరిక

కదిలించే వార్త సెప్టెంబర్ 29:

ధర్మవరం: జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు, ఆశయాలు నచ్చి ధర్మవరం పట్టణానికి చెందిన 200 కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు. జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి సమక్షంలో ఆటో యూనియన్ మధు (మాధవయ్య), గంగరాజు వలి ఆధ్వర్యంలో ఈ చేరిక కార్యక్రమం జరిగింది. సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాల పట్ల ఆకర్షితులై పెద్ద సంఖ్యలో కుటుంబాలు పార్టీలో చేరడం శుభపరిణామమని అన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ జనసేన కుటుంబంలోకి హృదయపూర్వక స్వాగతం పలికారు. ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా జనసేన పార్టీ ముందుకు సాగుతోందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో



జనసేన పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం, బాధ్యతలు కల్పిస్తూ పార్టీ అభివృద్ధిలో



భాగస్వాములను చేస్తామని చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా ధర్మవరం పట్టణంలో 200 ఆటోలతో ఘనంగా ర్యాలీ నిర్వహించారు.

హోటళ్లలో ప్లాస్టిక్ వినియోగంపై ఆకస్మిక తనిఖీలు

-అక్టోబర్ 1 నుంచి ప్లాస్టిక్ లభిస్తే రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు జరిమానా

వేంపల్లె సెప్టెంబరు 29 (కదిలించే వార్త):

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వేంపల్లి మండల పరిధిలోని హోటళ్లు, టిఫిన్ సెంటర్లలో ప్లాస్టిక్ వినియోగంపై అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు డిప్యూటీ ఎంపీడీవో, వేంపల్లి గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, పంచాయతీ పన్నుల వసూలు సిబ్బంది కలిసి తనిఖీలు చేపట్టారు.ఇడ్లీ, కుష్కా భోజనశాలలు, ఫుట్‌పాత్ టిఫిన్ సెంటర్లలో ఆహార పదార్థాల తయారీ, ప్లాస్టిక్ పేపర్లు, ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని పరిశీలించారు. ఆహార పదార్థాల తయారీలో ప్లాస్టిక్ సంబంధిత వస్తువులను ఉపయోగించవద్దని హోటల్ యాజమాన్యాలకు అధికారులు సూచించారు.వేంపల్లిలోని ఆర్య వైశ్య హోటల్, జగన్ హోటల్, విఘ్నేశ్వర హోటల్, రాజేష్ హోటల్, మురళీకృష్ణ హోటల్, రాజా హోటల్, హనుమాన్ హోటల్, సాయి ప్రసాద్ హోటల్, చిన్నోడు హోటల్, పిల్లు కుష్కా హోటల్, అమ్మాజీ హోటల్ తదితర హోటళ్లలో తనిఖీలు నిర్వహించారు. కొన్ని హోటళ్లలో నిల్వ ఉన్న ప్లాస్టిక్ కవర్లు, పేపర్లు, ఇతర ప్లాస్టిక్ వస్తువులను ఈ నెలాఖరు వరకు మాత్రమే విక్రయించుకోవాలని, అనంతరం వినియోగించవద్దని అధికారులు హెచ్చరించారు.అక్టోబర్ 1 నుంచి



రెండో విడత ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. ఆ సమయంలో హోటళ్లలో ప్లాస్టిక్ కవర్లు, పేపర్లు లేదా ఇతర ప్లాస్టిక్ సంబంధిత వస్తువులు లభిస్తే హోటల్ పరిస్థితిని బట్టి రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు అపరాధ రుసుము విధిస్తామని స్పష్టం చేశారు.అలాగే జీకే యాజమాన్యానికి చెందిన హోల్‌సేల్ అంగడిని కూడా అధికారులు తనిఖీ చేశారు. ఇకపై



ప్లాస్టిక్ సంబంధిత వస్తువులను వ్యాపారులకు హోల్‌సేల్‌గా విక్రయించవద్దని సూచించారు. ప్రస్తుతం ఉన్న నిల్వలను ఈ నెలాఖరు లోగా విక్రయించుకోవాలని, అక్టోబర్ 1 నుంచి ప్లాస్టిక్ సంబంధిత వస్తువుల విక్రయాలను నిలిపివేయాలని అధికారులు ఆదేశించారు.

ప్రశాంతంగా పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు

-ఏకగ్రీవంగా చైర్మన్‌గా చంద్రగిరి భాస్కర్, వైస్ చైర్మన్‌గా వి. లక్ష్మీదేవి ఎన్నిక

వేంపల్లె సెప్టెంబరు 29 (కదిలించే వార్త):

వేంపల్లెలోని తలిశెట్టి సుబ్రహ్మణ్యం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పాఠశాల యాజమాన్య కమిటీ (SMC) ఎన్నికలు మంగళవారం ప్రశాంతంగా జరిగాయి. ప్రభుత్వ సూచనలు, నిబంధనల మేరకు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించారు.ఎన్నికల ప్రక్రియలో భాగంగా కమిటీ సభ్యులు 20 మందితో పాటు ప్రధానోపాధ్యాయులు, సీనియర్ ఉపాధ్యాయులు, పాఠశాల శాశ్వత దాతలు తదితరులు కలిపి మొత్తం 25 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులంతా కలిసి పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్‌గా చంద్రగిరి భాస్కర్‌ను, వైస్ చైర్మన్‌గా వి. లక్ష్మీదేవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నూతనంగా



ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల సర్వతోముఖాభివృద్ధికి కమిటీ సభ్యులు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల పూర్వ విద్యార్థి మారుతి మాట్లాడుతూ పాఠశాల యాజమాన్య కమిటీ పాఠశాల అభివృద్ధికి పునాది వంటిదన్నారు.



కమిటీ సభ్యులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు..నూతనంగా ఎన్నికైన పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులకు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రపంచ ఆహార భద్రతపై అంతర్జాతీయ సదస్సు

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 29

పులివెందుల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, పులివెందులలో ప్రపంచ ఆహార భద్రత పై అంతర్జాతీయ సదస్సు జంతు మరియు రసాయనిక శాస్త్ర డిపార్ట్మెంట్స్ కలసి నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ బి శ్రీనివాసులు అధ్యక్షత వహించి ప్రపంచవ్యాప్తంగా ఆహార భద్రతకు ఎదురవుతున్న సవాళ్లు, సురక్షితమైన మరియు పోషక విలువలతో కూడిన ఆహారం అందరికీ అందుబాటులో ఉండేలా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించేందుకు ఈ సదస్సు ఉపయోగపడుతుందని తెలియజేశారు. కన్వీనర్ డాక్టర్ యు. శ్రీనిత మాట్లాడుతూ ఈ సదస్సులో దేశ, విదేశాలకు చెందిన నిపుణులు, శాస్త్రవేత్తలు, అధ్యాపకులు, వరిశోధకులు, విద్యార్థులు పాల్గొని ఆహారంలో కల్తీ, సూక్ష్మజీవుల ద్వారా కలిగే ప్రమాదాలు, రసాయన కాలుష్యం, పురుగుమందుల అవశేషాలు, ఆహార వ్యర్థాలు, వాతావరణ మార్పుల ప్రభావం, ఆహార సరఫరా గొలుసులో భద్రత వంటి అంశాలపై నిపుణులు ద్వారా తెలుసుకొని సురక్షితమైన ఆహారం ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు ఆహార భద్రత ఆరోగ్యకరమైన సమాజం మరియు స్థిరమైన భవిష్యత్తు కోసం ప్రపంచ ఆహార భద్రతకు సమిష్టి కృషి అవసరమని పేర్కొన్నారు. మానవ ఆరోగ్యం జంతు ఆరోగ్యం పర్యావరణ పరిరక్షణ ఆహార భద్రత పై అవగాహన కల్పించడం ఈ సదస్సు ప్రాముఖ్యతని



తెలియజేశారు.డాక్టర్ జి దీపిక అసోసియేట్ ప్రొఫెసర్ ఇన్ వెటర్నరీ మైక్రోబయాలజీ,కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్, శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ప్రపంచవ్యాప్తంగా వెలుగులోనికి వస్తున్న అంటూ వ్యాధుల్లో 60 శాతానికి పైగా జంతువుల నుంచి ఉద్భవిస్తున్నాయని జూనోటిక్ వ్యాధుల ప్రభావము ప్రజారోగ్యంపై ప్రభావం చూపిస్తున్నాయని, ముందస్తునిగా ప్రయోగశాల పరీక్షలు వ్యాధి పర్యవేక్షణ జంతువుల ఆరోగ్య పరిరక్షణ ప్రజల్లో అవగాహన కీలకమని నిపుణులు తెలిపారు డాక్టర్ మన్నూర్ ఇస్మాయిల్ షేక్ సీనియర్ లెక్చరర్ ఫ్యాకల్టీ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ ఆగ్రో టెక్నాలజీ యూనివర్సిటీ ఆఫ్ మలేషియా వారు మాట్లాడుతూ స్టింగ్ లెస్ బి తేనె సాధారణ తేనెతో



పోలిస్తే దీనిలో తేమ ఆమ్లత్వం రుచి మరియు రసాయనిక లక్షణాల్లో ప్రత్యేకత ప్లేవ నాయిడ్లు, పీనాలిక్ సమ్మేళనాలు యాంటీఆక్సిడెంట్లు,పోషకవిలువలు,నాణ్యత,స్వచ్ఛత కలదని మెలిపోని కల్చర్ గ్రామీణ జీవనోపాధికి పంటల వరాగసంవర్ధానికి ప్రధాన ప్రయోజనం అని వివరించారు. డాక్టర్ పి. జయమ్మ ,అసిస్టెంట్ ప్రొఫెసర్ డిపార్ట్మెంట్ ఆఫ్ మైక్రో బయాలజీ కాలేజ్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ, పులివెందుల, ఆచార్య ఎన్జీరంగ్య ఆర్గనైజింగ్ కమిటీ శివరామిరెడ్డి ఓబుల్ రెడ్డి సుగుణ విజయలక్ష్మి ప్రవళిక మరియు ఇతర అధ్యాపక అధ్యాపకేతర బృందం ఇతర కళాశాలలోని లెక్చరర్స్ రీసర్చ్ స్కాలర్స్ విద్యార్థులు కళాశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

ఘనంగాలయోలా డిగ్రీ కళాశాల కళాశాల దినోత్సవంలి





పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 29

పులివెందుల పట్టణం లోని లయోలా డిగ్రీ కళాశాలలో నేడు కళాశాల స్వయం ప్రతిపత్తి పొందినందున కళాశాల దినోత్సవాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యోగి వేమన విశ్వ విద్యాలయం ఉపకులపతి గౌరవ రాజ శేఖర్ బెల్లంకొండ వారు విచ్చేయడం జరిగింది. కళాశాల యాజమాన్యం కరస్పాండెంట్ ఫాదర్ ప్రభు దాస్, ప్రిన్సిపాల్ జోజి రెడ్డి , వైస్ ప్రిన్సిపాల్ వనా వారి ఆధ్వర్యంలో ఎన్సిసి, స్కౌట్ విద్యార్థులచే గౌరవ వందనం పొంది అనంతరం అధికారికంగా ఉపకులపతి బెల్లంకొండ రాజశేఖర్ ప్రకటించి 47 సంవత్సరాల చరిత్రలో ఇదొక ముఖ్యమైన మహిళని పేర్కొన్నారు.అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, పూర్వ విద్యార్థుల యొక్క అనుభవాలు మరియు అధ్యాపకులచే ముచ్చటించడం జరిగినది మరియు విద్యా, క్రీడలలో ఉత్తీర్ణత పొందిన వారికి బహుమతులు అందజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో కళాశాల పూర్వ విద్యార్థులు కళాశాల యాజమాన్యం మరియు కళాశాల సిబ్బంది మరియు బోధ నేతల సిబ్బంది విద్యార్థులు పాల్గొని ఈ యొక్క కార్యక్రమానికి ముగింపు పలికారు.

నేటి నుంచి సబ్సిడీతో శనగ విత్తనాలు పంపిణీ.

-పులివెందుల వ్యవసాయ డివిజన్ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి.లి

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 29

పులివెందుల వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ లోని ఐదు మండలాలు వేంపల్లి, వేముల ,లింగాల మరియు పులివెందుల మండలాలకు సంబంధించి 2026 రబీ సీజన్ కు వేంపల్లి కు 1000 క్వింటాళ్లు వేముల మండలానికి 1900 క్వింటాళ్లు మరియు లింగాల మండలానికి 1250 క్వింటాళ్లు అదేవిధంగా పులివెందుల మండలానికి 600 క్వింటాలు కేటాయించారు మొత్తంగా పులివెందుల వ్యవసాయ శాఖ డివిజన్ కు 4750 క్వింటాళ్లు 35% సబ్సిడీతో శనగ విత్తనాలు కేటాయించడం జరిగింది. ఒక రైతుకు ఒక ఎకరాకు 40 కేజీలు అనగా రెండు బ్యాగులు ఐదు ఎకరాలు దాటిన రైతులకు 10 బ్యాగులు గరిష్టంగా ఇవ్వడం జరుగుతుంది. ఒక కిలో గరిష్ట ధర 90 రూపాయలు ఉండగా 35% సబ్సిడీ పోను ఒక కిలో 58.50 రూపాయలు రైతు వాటాగా నిర్ణయించడం జరిగింది. కావున శనగ పంట వేసే రైతులు తప్పనిసరిగా సంబంధిత రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సందర్శించి మీకు కావాల్సిన శనగ విత్తనాలను సబ్సిడీలో పొందవలసిందిగా పులివెందుల వ్యవసాయ శాఖ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి రైతులను ఉద్దేశించి తెలియజేశారు.

కిడ్నీ రోగులకు ఉచిత డయాలసిస్.. పేద కుటుంబాలకు భారీ ఆర్థిక భారం నుంచి ఊరట







-మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవతో రెండేళ్లకు పైగా నిరంతరాయంగా సేవలు

-ఇతర ప్రాంతాల రోగులకు సైతం అందుబాటులో ఉచిత డయాలసిస్ -- హరీష్ బాబు

కదిలించే వార్త ధర్మవరం, సెప్టెంబరు 29:--

కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు డయాలసిస్ చికిత్స ఆర్థికంగా భారంగా మారకుండా, ధర్మవరం పట్టణంలోని పోతుకుంట ఏరియా హాస్పిటల్‌లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ చొరవతో ఏర్పాటు చేసిన ఉచిత డయాలసిస్ కేంద్రం ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోందని ఆయన నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు. మంగళవారం ఆయన పోతుకుంట ఏరియా హాస్పిటల్‌లోని డయాలసిస్ కేంద్రాన్ని సందర్శించి, అక్కడ రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా డయాలసిస్ చికిత్స పొందుతున్న రోగులతో హరీష్ బాబు నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలు, చికిత్స సమయంలో ఎదురవుతున్న ఇబ్బందులు, ఆసుపత్రిలో సిబ్బంది అందిస్తున్న సహకారం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. రోగుల అనుభవాలను స్వయంగా తెలుసుకోవడంతో పాటు, ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చిన పలువురు ప్రజలను కూడా కలిసి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. హరీష్ బాబు మాట్లాడుతూ.... కిడ్నీలు సక్రమంగా పనిచేయని రోగులకు డయాలసిస్ అనేది క్రమం తప్పకుండా చేయించుకోవాల్సిన అత్యవసరమైన చికిత్స అని, ఒక్కసారి డయాలసిస్ చేయించుకోవడానికే ప్రైవేటుగా వేల రూపాయల ఖర్చు అవుతుందని తెలిపారు. సాధారణంగా అనేక మంది రోగులకు వారానికి మూడుసార్లు డయాలసిస్ అవసరమవుతుందని, ఒక్కోసారి సుమారు రూ. 4 వేల వరకు ఖర్చు అవుతుందని పేర్కొన్నారు. ఈ లెక్కన వారానికి సుమారు రూ. 12 వేల వరకు, నెలకు దాదాపు రూ. 40 వేల నుంచి రూ. 48 వేల వరకు ఒక రోగి డయాలసిస్ చికిత్స కోసం ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉంటుందని వివరించారు. ఇలాంటి పరిస్థితుల్లో పేద కుటుంబానికి చెందిన ఒక కిడ్నీ రోగికి ఉచితంగా డయాలసిస్ అందించడం అంటే కేవలం ఒక వైద్య సేవ అందించడం మాత్రమే కాదని, ఆ కుటుంబంపై పడే భారీ ఆర్థిక భారాన్ని తగ్గించడంతో పాటు, రోగికి నిరంతర వైద్య చికిత్స అందేలా చేయడమని హరీష్ బాబు అన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవతో ధర్మవరం పట్టణం, పోతుకుంట ఏరియా హాస్పిటల్‌లో రెండేళ్లకు పైగా ఉచితంగా డయాలసిస్ సేవలు అందుబాటులో ఉండటం ఎంతోమంది కిడ్నీ రోగులకు ప్రయోజనకరంగా మారిందన్నారు. ఈ సేవలు కేవలం ధర్మవరం నియోజకవర్గ ప్రజలకే పరిమితం కాకుండా, ఇతర ప్రాంతాలు, ఇతర నియోజకవర్గాల నుంచి వచ్చే అర్హులైన రోగులకు కూడా ఉపయోగపడుతున్నాయని హరీష్ బాబు తెలిపారు. దూర ప్రాంతాలకు వెళ్లి ప్రైవేటు ఆసుపత్రుల్లో భారీ మొత్తాలు వెచ్చించి డయాలసిస్ చేయించుకోవాల్సిన పరిస్థితి లేకుండా, ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఉచితంగా డయాలసిస్ సేవలు అందుబాటులోకి రావడం పేదలకు ఎంతో ఊరటనిస్తోందన్నారు. ఆరోగ్య సేవల విషయంలో ధర్మవరం ఏరియా హాస్పిటల్‌ను మరింత బలోపేతం చేసి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నదే మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రధాన లక్ష్యమని హరీష్ బాబు పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ఆసుపత్రి అభివృద్ధిపై మంత్రి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని, ముఖ్యంగా పేదలకు ఖరీదైన వైద్యం భారంగా మారకుండా ప్రభుత్వ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. డయాలసిస్ కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా రోగులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు, కేంద్రంలో వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలు, యంత్రాల నిర్వహణ, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలను హరీష్ బాబు పరిశీలించారు. రోగులకు వైద్య సేవల విషయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.

ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో పి ఎమ్ డి ఎస్ నవధాన్యా కిట్లు తయారీలి





లింగాల కదిలించే వార్త సెప్టెంబర్ 29

ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఎస్ వి ప్రవీణ్ కుమార్ ఆదేశాలు మేరకు మంగళవారం లింగాల మండలం చిన్నకూడాలా గ్రామంలో జయలక్ష్మి బయో రీషోర్చు సెంటర్ నందు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది డివిజన్ మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి,, మాట్లాడుతూ ప్రస్తుత వంటల రసాయన వ్యవసాయం వలన భూమి సర్వంతాన్ని కోల్పోయి నిస్సారంగా మారి పోయింది కాబట్టి అందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా భూమికి పునర్జీవం పోయటానికి కోసం ఫ్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ (నవధాన్యాలు)పద్ధతులలో ప్రతి ఒక్క చీని, అరటి,బీడు ఉన్న రైతు తనకున్న పొలంలో ఖాళీగా ఉన్న బీడు భూములన్నీ కూడా నవధాన్యాలను విత్తుకొని వాటిని 45 నుంచి 65 రోజుల పూత దశలో పశువులకు మేతగా ఉపయోగించి మిగిలిన వ్యర్థ పదార్థాన్ని భూమిలోకి కలయిదున్నుకోవాలి భూమి సారవంతం పెరిగి ప్రధాన వంటకు కావాల్సిన అన్ని రకాల సూక్ష్మ స్థూల పోషకాలు మరియు కార్బన శాతం పెరుగుతుంది, గ్రామం నందు జయలక్ష్మి ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం నందు 60 కిట్లు తయారుచేసి రైతులకు అందుబాటులో ఉంచడం జరిగింది. కావాల్సిన రైతులు తీసుకువెళ్లాలని కోరుచున్నాము, ఫార్మర్ మాస్టర్ ట్రైనర్ జయనాయక్, యామిని లత ఇలాంటి పద్ధతులు వాడడం వల్ల భూమికి కావాల్సిన పోషకాలను అందిస్తూ మరియు పెట్టుబడిని తగ్గించుకుని మంచి దిగుబడి పొందవచ్చని ఆయన తెలియజేశారు . ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంచార్జ్ భాస్కర్ రెడ్డి,మండల ఇంచార్జి జయనాయక్ , యామిని లత ,ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ వర్శన్ జయలక్ష్మి ,శోభ రాణి, యశోద, రమణయ్య, అరుణ గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

8వ వార్డులో తాగునీటి సమస్యకు పరిష్కారం దిశగా నూతన బోరు

-మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాలతో బోరు పనులు ప్రారంభం..

-100 అడుగుల లోతులో 3 ఇంచుల నీటి లభ్యత

-ప్రజలు చెప్పిన సమస్యకు పరిష్కారం చూపడమే మా బాధ్యత -- హరీష్ బాబు

-నీటి సమస్యను గుర్తించాం.. మంత్రి ఆదేశాలతో పరిష్కారానికి చర్యలు చేపట్టాం -- హరీష్ బాబు

-ప్రజల సమస్యలు పరిష్కరించే వరకు నిరంతర పర్యవేక్షణ -- హరీష్ బాబు

కదిలించే వార్త ధర్మవరం, సెప్టెంబరు 29:--





ధర్మవరం పట్టణంలోని 8వ వార్డులో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా నూతన బోరు ఏర్పాటు పనులు ప్రారంభమయ్యాయి. వార్డులో నీటి సమస్యలు ఎదురవుతున్నాయని స్థానిక ప్రజలు రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల విజ్ఞప్తిపై స్పందించిన మంత్రి సత్యకుమార్ యాదవ్, వార్డులో నీటి సమస్యకు పరిష్కారం చూపేలా అవసరమైన చర్యలు చేపట్టాలని 8వ వార్డు బీజేపీ ఇంచార్జి జూటూరు వెంకటేష్‌తో పాటు తన నియోజకవర్గ ఇంచార్జి హరీష్ బాబును ఆదేశించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు 8వ వార్డు బీజేపీ ఇంచార్జి జూటూరు వెంకటేష్ ఆధ్వర్యంలో నూతన బోరు ఏర్పాటు పనులకు శ్రీకారం చుట్టారు. వెంకటేష్ ఆహ్వానం మేరకు మంత్రి నియోజకవర్గ ఇంచార్జి హరీష్ బాబు కార్యక్రమంలో పాల్గొని వార్డు ప్రజలతో కలిసి బోరు పనులను ప్రారంభించారు. బోరు తవ్వకం చేపట్టిన అనంతరం సుమారు 100 అడుగుల లోతులోనే నీటి జాడ లభించింది. సుమారు మూడు ఇంచుల మేర నీరు వడటంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. నూతన బోరు ద్వారా వార్డులోని ప్రజలకు నీటి ఇబ్బందులు తగ్గే అవకాశం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ..ప్రజలకు ఎదురయ్యే సమస్యలను మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 8వ వార్డులో నీటి సమస్యపై ప్రజలు మంత్రి దృష్టికి తీసుకురావడంతో, వారి అవసరాలను పరిగణనలోకి తీసుకుని నూతన బోరు ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారని పేర్కొన్నారు. మంత్రి సూచనల మేరకు బోరు పనులను ప్రారంభించగా, తక్కువ లోతులోనే నీరు లభించడం సంతోషకరమన్నారు. వార్డులో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా నిరంతరం నీటి అందుబాటు ఉండేలా అవసరమైన చర్యలను కొనసాగిస్తామని హరీష్ బాబు తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటి పరిష్కారానికి స్థానిక నాయకులు, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన బోరు పనులు చేపట్టడంపై 8వ వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడంపై స్థానికులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జూటూరు వెంకటేష్, జమీర్, ఓం ప్రకాష్ గౌడ్, నిరంజన్ యాదవ్, లక్ష్మీనారాయణ, రాము, పోతులయ్య, 8వ వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధే లక్ష్యం.. వెదురుకుప్పం మండలం జక్కిదోన జడ్పీ హైస్కూల్‌లో ఎస్ఎంసీ ఎన్నికలు ఏకగ్రీవం : హెచ్ఎం



చిత్తూరు రూరల్ కదిలించే వార్త 29 సెప్టెంబర్

పాఠశాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే డా. థామస్ సూచనల మేరకు వెదురుకుప్పం మండలం జక్కిదోన జడ్పీ హైస్కూల్ లో ఎస్ఎంసీ ఎన్నికలు మంగళవారం ఏకగ్రీవంగా నిర్వహించినట్లు ఎవీ వై. మాధవయ్య తెలిపారు. నూతనంగా ఎన్నికైన ఎస్ఎంసీ చైర్ పర్సన్ గీత, వైస్ చైర్మన్ వెంకటమ్మ ,లను హెచ్ఎం, నాయకులు అభినందించారు. విద్యార్థులకు మెరుగైన విద్య, మౌలిక వసతికల్పనకు ఎస్ఎంసీ సభ్యులు సమన్వయంతో కృషిచేయాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా ఏకగ్రీవంగా జరగడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, కమిటీ సభ్యులు ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెదురుకుప్పం మండల ప్రధాన కార్యదర్శి పి. శ్రీనాథ్ రెడ్డి, ఎక్స్ సర్పంచ్ బాబు రెడ్డి, ఎక్స్ ఎంపీటీసీ మాధవ నాయుడు, జక్కిదోన బూత్ కన్వీనర్ లోకేష్ యాదవ్, గంటవారిపల్లి బూత్ కన్వీనర్ వెంకట్ రెడ్డి,ఎగువకన్నికపురం బూత్ కన్వీనర్ యుగంధర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు తులసి రామ్ యాదవ్, పరశురాం, మరియు మహిళలు ఎస్ఎంసీ కమిటీ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణవార్డు కార్యాలయాలు,పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ

-రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలి

-స్వర్ణవార్డు నిబ్బందికి ఆదేశం

-ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలి

-మున్సిపల్ కమిషనర్ తనూజ

పులివెందుల అర్బన్ కదిలించే వార్త సెప్టెంబర్ 29:





పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డు సచివాలయాలు,పోలింగ్ కేంద్రాలను మున్సిపల్ కమిషనర్ తనూజ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఇందులో భాగంగా కే.వెలమ వారిపల్లిలోని వార్డు కార్యాలయం,మున్సిపాలిటీ పరిధిలోని స్వర్ణవార్డు కార్యాలయలు,పోలింగ్ కేంద్రాలను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.?ముందుగా వార్డు సచివాలయాల్లోని హాజరు పట్టికలు,ప్రజల నుంచి వచ్చిన అర్జీలు,వివిధ సంక్షేమ పథకాల రికార్డులను కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేశారు.వార్డుల్లో అందిస్తున్న పౌర సేవలు,ప్రజల సమస్యల పరిష్కారంపై సిబ్బందితో సమీక్షించారు.విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని,ప్రజలకు అందుబాటులో ఉంటూ నాణ్యమైన సేవలందించాలని సిబ్బందిని ఆదేశించారు.?అనంతరం ఆయా ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలను కమిషనర్ పరిశీలించారు.కేంద్రాల్లో ఓటర్లకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్, ఫ్యాన్లు,దివ్యాంగుల కోసం ర్యాంపులు,మరుగుదొడ్లు వంటి కనీస మౌలిక సదుపాయాలు పక్కాగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు,సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.? ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది,వార్డు సచివాలయ కార్యదర్శులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పెనుమూరు మార్కెట్ కమిటీ ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా.. చైర్మన్ కృష్ణమ నాయుడు



చిత్తూరు రూరల్ కదిలించే వార్త 29 సెప్టెంబర్

చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గ పెనుమూరు మార్కెట్ కమిటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.. ఈ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా పెనుమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణమ నాయుడు పెనుమూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అరుల్ నాధన్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా చైర్మన్ కృష్ణమా నాయుడు మాట్లాడుతూ మార్కెట్ కమిటీని అన్ని రకాల అభివృద్ధి చేస్తామని అందరూ కమిటీ డైరెక్టర్లు అందరు సహకరించాలని తెలియజేశారు అలాగే.. మార్కెట్ కమిటీ అదనపు భవనానికి సమావేశంలో తీర్మానించామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు, కొందండ రెడ్డి,దేవరాజులు, నియజ్ అలీ, అరుణ, జ్యోతి, సుబ్రహ్మణ్యం నాయుడు పెనుమురు మండల అధ్యక్షులు రుద్రయ్య నాయుడు,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారుం

సునీల్ యాదవ్ వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యం,

-వైఎస్ కుటుంబంపై ఇష్టానుసారం మాట్లాడటం సరికాదు.

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 29



వివేకా హత్య కేసులో నిందితుడిగా ఉన్న సునీల్ యాదవ్‌కు గన్‌మెన్ కావాలనే ఉద్దేశంతో ఎవరిపై పడితే వారిపై కేసులు పెట్టడం, తనకు ప్రాణహాని ఉందంటూ ఫిర్యాదులు చేయడం వరిపాటిగా మారిందని వైసీపీ నాయకులు విమర్శించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ దస్తగిరి తరహాలో గన్‌మెన్‌లతో పబ్లిక్‌లో కనిపిస్తూ పబ్లిసిటీ పొందాలనే ఉద్దేశ్యంతో న్యూస్ చానళ్లలో వైఎస్ కుటుంబానికి , వైఎస్ జగన్ కి భారతి కి సంబంధించి ఏది పడితే అది మాట్లాడితే మీడియా లో హైలెట్ అవుతామనే ఆలోచన, వ్యక్తిగత ప్రచారం కోసం ఒక కుటుంబంపై నిరాధార ఆరోపణలు చేయడం సరైన వైఖరి కాదని, సునీల్ యాదవ్ గత ప్రవర్తనకు సంబంధించి ల్యాండ్ సెటిల్‌మెంట్లు, గుప్తనిధుల అన్వేషణ, వజ్రాల వేట వంటి కార్యకలాపాలకు సంబంధించిన ఆరోపణలు గతంలో ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో తనకు గన్‌మెన్ భద్రత లభిస్తే మరింతగా అరాచకాలకు పాల్పడవచ్చనే ఉద్దేశంతోనే భద్రత కోరుతున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. అయితే ఈ అంశాలపై సంబంధిత అధికారుల విచారణ, రికార్డుల ఆధారంగానే వాస్తవాలు తేలాల్సి ఉంటుందని పేర్కొన్నారు. గతంలో పులివెందుల కు చెందిన పవన్ కుమార్, లోకేష్ రెడ్డిలు దేవాలయంలో వుంటే ఆ సమయంలో వారిని హత్య చేసేందుకు ప్రయత్నించారంటూ సునీల్ యాదవ్ తప్పుడు ఆరోపణలు చేయగా, పోలీసులు ఈ అంశంపై విచారణ జరిపారని తెలిపారు. అదేవిధంగా బ్రాహ్మణపల్లి ప్రాంతంలో బైక్‌పై వెళ్తున్న తనను ఓ యువకుడు చంపుతానంటూ బెదిరించాడని సునీల్ యాదవ్ పోలీసులకు తప్పుడు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు సీసీ కెమెరాల ఫుటేజీ పరిశీలించి విచారణ చేపట్టగా, ఆరోపణలకు ఆధారాలు లేవని తేలినట్లు పేర్కొన్నారు. ఇటీవల వినాయక నిమజ్జనం సందర్భంగా కూడా ఒక గ్రామంలోని కొంతమంది యువకులపై పోలీసులకు తప్పుడు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు . ఇలా ప్రతి సందర్భంలోనూ తనకు ప్రాణహాని ఉందని, తనపై దాడులు జరుగుతున్నాయని చెబుతూ ప్రచారం పొందాలని ప్రయత్నించడం సరైన విధానం కాదని అన్నారు. ఎలాగైనా ప్రజల్లో పావులారిటీ సంపాదించుకోవాలనే ఉద్దేశంతో నిరాధారమైన ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఎన్నికలు సమీపించిన ప్రతి సారి వివేకా హత్యకేసు తో తెరపైకి రావడం, వైఎస్కుటుంబం పై బురద చల్లడం అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు.నీకు గన్ మెన్ కావాలంటే వైఎస్ కుటుంబం పై ఆరోపణలు మానుకొని చంద్రబాబు నాయుడు ను పొగిడితే సరిపోతుంది అని, వైఎస్ కుటుంబంపై ఎవరు పడితే వారు, ఏది పడితే అది మాట్లాడటం సహించేది లేదని , రాజకీయంగా విమర్శలు ఉంటే ఆధారాలతో మాట్లాడాలని అన్నారు. వ్యక్తిగత ప్రచారం కోసం వైయస్ కుటుంబం ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఆరోపణలు చేయడం సరికాదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి సుంకర రవి, నియోజకవర్గ బిసి అధ్యక్షులు చెన్నూరు కార్తీక్, జిల్లా యువజనవిభాగం ప్రధాన కార్యదర్శి ఏకశి మహేష్, యూత్ నాయకులు అరవింద్ తదితరులు పాల్గొన్నారు

రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ కు ఘన స్వాగతం



తిరుపతి రూరల్ కదిలించే వార్త 29 సెప్టెంబర్



తిరుపతి జిల్లా రెండు రోజుల పర్యటన నిమిత్తం నేటి సోమవారం రాత్రి రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ఆం.ప్ర. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారికి ఘన స్వాగతం లభించింది. ,జిల్లా కలెక్టర్ డా. ఎన్. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బారాయుడు, కాళహస్తి, సూళ్లూరుపేట, నగిరి, పూతలపట్టు, చంద్రగిరి ఎమ్మెల్యేలు బొజ్జల సుధీర్ రెడ్డి, భాను ప్రకాష్, నెలవల విజయశ్రీ, , పులివర్తి నాని, మురళీమోహన్, ఎస్ వి బి సి చైర్మన్ శ్రీధర్ వర్మ, మాజీమంత్రి వరసారత్నం, తుడ చైర్మన్ డాలర్ దివాకర్, ఎమ్మెల్సీ కళ్యాణ చక్రవర్తి, శ్రీకాళహస్తి ఆర్డిఓ, డీఈవో, బిజెపి నాయకులు కోలా ఆనంద్, , కూటమి ప్రభుత్వ ప్రజాప్రతినిధులు తదితరులు స్వాగతం పలికారు.

విద్యార్థులకు చైల్డ్ హెల్ప్ లైన్ 1098, 112 టోల్ ఫ్రీ నెంబర్లపై అవగాహన కార్యక్రమం



రాయచోటి కదిలించే వార్త సెప్టెంబర్ 29

విద్యార్థులకు చైల్డ్ హెల్ప్ లైన్ 1098, 112 టోల్ ఫ్రీ నెంబర్లపై అవగాహన కార్యక్రమం కల్పించడం జరిగింది జిల్లా శిశు సంక్షేమ,సాధికారత జిల్లా బాలల పరిరక్షణ విభాగం చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది ఆధ్వర్యంలో ఎంపిపి ఉర్దూ స్కూల్ రాయుడు కాలనీ రాయచోటి మండలంలోని అన్నమయ్య జిల్లా విద్యార్థులకు 1098, 112 టోల్ ఫ్రీ నెంబర్ల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైల్డ్ హెల్ప్ లైన్ మరియు డి సి పి యు శ్రీమతి ఖైరన్, కౌన్సిలర్ షుక్రియ, కేసువర్కర్ ఇర్షాద్ మాట్లాడుతూ నేటి బాల బాలికల పరిరక్షణకు సంబంధించిన చర్యలకు 1098, 112 నంబర్లకు సమాచారం ఇవ్వాల్సిందిగా తెలిపారు. అదేవిధంగా జిల్లాలో బాల్య వివాహాలను అరికట్టాలని తెలిపారు. 0 నుంచి 18 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా సమాచారం ఇవ్వాలన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని పిల్లలు ఎవరైనా ఉంటే దత్తతకు అప్జె చేసుకోవచ్చునని వివరించారు. తల్లిదండ్రులు లేని పిల్లలకు ఇచ్చే స్కాలర్‌షిప్‌ల గురించి కూడా వివరించారు. ఇచ్చే స్కాలర్షిప్ మూడు సంవత్సరాలు మాత్రమే వస్తుంది అని వివరించారు. ఇందులో స్కూల్ హెడ్ మాస్టర్ షోకత్ అలీ సార్, ఇతరుల పాల్గొన్నారు

డీఎస్సీ స్పోర్ట్స్ కోటా ఉపాధ్యాయ నియామకాలపై ఆరోపణలు అవాస్తవం

-అర్హత ఉన్నవారికే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు.... రవాణా,యువజన,క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి కదిలించే వార్త సెప్టెంబర్ 29



2025-డీఎస్సీ ద్వారా స్పోర్ట్స్ కోటాలో జరిగిన ఉద్యోగ నియామకాల్లో అవినీతి జరిగిందన్న వైసీపీ ఆరోపణల్లో వాస్తవం లేదని కూటమి నాయకులు పేర్కొన్నారు. క్రీడా ప్రతిభ, నిబంధనల ప్రకారం అర్హత సాధించిన అభ్యర్థులకే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశాలు లభించాయని తెలిపారు.విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు గారి లక్ష్యమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే అసూయతోనే ప్రతిపక్షాలు అసత్య ఆరోపణలు చేస్తున్నాయని విమర్శించారు.ఈ సందర్భంగా రాయచోటి పట్టణంలోని తిరుపతి నాయుడు కాలనీకి చెందిన డీఎస్సీ స్పోర్ట్స్ కోటా ఉద్యోగులు చీ.లక్ష్మీవతి నాయక్ మరియు కట్ల రాముడిని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు మర్యాదపూర్వకంగా కలిశారు. వారు ఉద్యోగం సాధించేందుకు చేసిన కృషి, క్రీడా రంగంలో సాధించిన అర్హతల గురించి మంత్రి అడిగి తెలుసుకున్నారు.స్పోర్ట్స్ కోటాలో తమకు ఎలాంటి అవినీతి, అక్రమాలకు తావులేకుండా డీఎస్సీ ద్వారా ఉద్యోగం లభించిందని లక్ష్మీవతి, కట్ల రాముడు మంత్రి ఎదుట తెలిపారు.అర్హత ఆధారంగానే తమకు ఉద్యోగ అవకాశం లభించిందని, దీనిపై తాము సంతోషంగా ఉన్నామని వారు పేర్కొన్నారు..

చెత్త ఇస్తే నగదు కాదు... లక్కీ డ్రాలో బహుమతులు - దసరా ధమాకా ప్రత్యేక కార్యక్రమం పోస్టర్ను విడుదల చేసిన ఎంపీడీవో పరిపూర్ణ అరుంధతి






రాయచోటి కదిలించే వార్త సెప్టెంబర్ 29

మండలంలోని ప్రజలందరికీ శుభవార్త. గ్రామాల్లో తడి, పొడి చెత్త సేకరణను మరింత సమర్థవంతంగా నిర్వహించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం దసరా ధమాకా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛరథం నిర్వహణపై పంచాయతీ అభివృద్ధి అధికారులు, స్వచ్ఛరథం నిర్వాహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గృహ యజమానులు పాత సామాగ్రి (గుజిరి) 10 కిలోలకు పైగా అందజేస్తే, దసరా ధమాకా లో లక్కీ డ్రా ద్వారా బహుమతులు పొందే అవకాశం ఉంటుంది. గ్రామపంచాయతీల పరిధిలో ఈ విషయాన్ని మైకులు, దండోరా, స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా విస్తృతంగా ప్రజలకు తెలియజేస్తున్నారు 1. ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అధికంగా ధర పొందే అవకాశం ఉందనే విషయాన్ని ప్రజలకు వివరించాలి. 2. ప్రతి నెల తడి, పొడి చెత్త సేకరణపై ప్రభుత్వం నుంచి ప్రతి ఇంటికి ఫోన్ ద్వారా సమాచారం వస్తుందని యు ఆర్ డి, ఎంపీడీఓ తెలిపారు. 3. చెత్త సేకరణ కోసం నిజంగా ప్రతిరోజూ లేదా వారానికి కనీసం రెండుసార్లు వస్తున్నారా, స్వచ్ఛరథం గ్రామానికి వస్తుందా, వస్తే పొడి చెత్తను స్వచ్ఛరథం నిర్వాహకులకు విక్రయిస్తున్నారా అనే అంశాలపై ఫోన్ ద్వారా వివరాలు అడుగుతారని చెప్పారు. 4. ఈ సేవలు అందుతున్నట్లయితే ఫోన్లో ఒకటి నొక్కి సమ్మతి తెలియజేయాలని ప్రజలను కోరారు. 5. చెత్త సేకరణ, స్వచ్ఛరథం నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా 90 శాతానికి పైగా ప్రగతి సాధించాలని పంచాయతీ అభివృద్ధి అధికారులను కోరడం జరిగినది. – పేరు: మీ చెత్తకి సంపద – మీ చెత్తమా బాధ్యత – తేదీ: సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 22 వరకు – విధానం: 10 కిలోల పొడి చెత్త ఇచ్చిన ప్రతి కుటుంబానికి ఒక లక్కీ కూపన్ – బహుమతులు: దసరా పండుగ రోజున లక్కీ డిప్ ద్వారా మొదటి బహుమతి రూ.10,000/-, రెండవ బహుమతి రూ.7,000/-, మూడవ బహుమతి రూ.5,000/- విలువైన వస్తువులు అందజేస్తామని ఎంపీడీవో పరిపూర్ణ అరుంధతి తెలిపారు ఈ సమావేశంలో ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీమతి టీ జయశ్రీ గారు,వంచాయతీ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



లింగాల కదిలించే వార్త సెప్టెంబర్ 29

లింగాల మండలం లింగాల గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ లో 1983-84 విద్యార్థుల సమ్మేళనం కొనసాగాయి. ఈ కార్యక్రమాలలో భాగంగా లింగాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో 1983-84 విద్యా సంవత్సరం నందు పదవ తరగతి విద్య అభ్యసించినటువంటి తమ ఆత్మీయ సమ్మేళనం లో భాగంగా అనంతపురం జిల్లా పుట్లూరు మండలం బాలావురం గ్రామంలో కేశంరెడ్డి సుదర్శన్ రెడ్డి ఇంటి ప్రాంగణంలో ఈ ఆత్మీయ సమ్మేళనం జరిగింది ఈ సమ్మేళనానికి పూర్వపు విద్యార్థులు అందరూ హాజరై ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తుకు చూసుకుంటూ ఆత్మీయంగా పలకరించుకున్నారు వీరందరికీ సుదర్శన్ రెడ్డి ఆతిథ్యం అందించి విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 1983 84 విద్యా సంవత్సరం విద్యార్థులు మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

వేంపల్లెలో పారిశుధ్య సమస్యలపై కాంగ్రెస్ ఆందోళన

-మురుగుకాల్వలు శుభ్రం చేయాలి.. దసరా నేపథ్యంలో ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టాలని వినతి

వేంపల్లె సెప్టెంబరు 29 (కదిలించే వార్త):



వేంపల్లె మేజర్ పంచాయతీలో నెలకొన్న పారిశుధ్య సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముల్లమరెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు.గ్రామంలోని పలు ప్రాంతాల్లో మురుగుకాల్వలు చెత్తాచెదారంతో నిండిపోయి ఉన్నాయని, మురుగునీరు రోడ్లపైకి వస్తోందని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పారిశుధ్య లోపాల కారణంగా దోమలు, పందులు, వీధికుక్కల సంచారం పెరిగిందని, మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని పేర్కొన్నారు.దసరా పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో వేంపల్లిలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, మురుగుకాల్వలను వెంటనే శుభ్రం చేసి చెత్తను తొలగించాలని అధికారులను కోరారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా పారిశుధ్య పనులను నిరంతరం పర్యవేక్షించాలని విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ నాయకులు అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లడంతో స్పందించిన అధికారులు సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలించి, జేసీబీల సహాయంతో మురుగుకాల్వలను శుభ్రం చేయిస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.కార్యక్రమంలో వేంపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీగల రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి వేమయ్య, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు తలపిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, కిసాన్ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు పసుపులేటి బద్రీనాథ్, మండల ప్రధాన కార్యదర్శి రాఘవయ్యతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఫకీరుపల్లెలో రూ.35 లక్షలతో రహదారి పనులు

-ఎన్నో ఏళ్ల నాటి సమస్యకు పరిష్కారం.. పనులను పరిశీలించిన మహమ్మద్ షబ్బీర్

వేంపల్లె సెప్టెంబరు 29 (కదిలించే వార్త):



వేంపల్లెమండలం చింతలమడుగుపల్లె గ్రామంలోని ఫకీరుపల్లెలో ఎన్నో ఏళ్లుగా అధ్వానంగా ఉన్న ప్రధాన రహదారి సమస్యకు పరిష్కారం లభించింది. ఆర్‌అండ్‌బీ నిధులు రూ.35 లక్షలతో చేవడుతున్న రహదారి నిర్మాణ పనులను స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫకీరుపల్లె ప్రధాన రహదారి సమస్యను పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఆయన చొరవతో రహదారి నిర్మాణానికి రూ.35 లక్షల నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా రహదారి కోసం ఎదురుచూస్తున్న గ్రామస్తుల సమస్యకు టీడీపీ ప్రభుత్వ హయాంలో పరిష్కారం లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.రహదారి నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. నిర్మాణంలో నాణ్యత విషయంలో రాజీపడకుండా అధికారులు పర్యవేక్షించాలని కోరారు.కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు లాడెన్, మదార్ తదితరులు పాల్గొన్నారు.

45 పాఠశాలల్లో ఎస్ఎంసీ కమిటీల ఎన్నికలు





-చైర్మన్, వైస్ చైర్మన్‌లుగా సభ్యుల ఏకగ్రీవ ఎన్నిక

వేంపల్లె సెప్టెంబరు 29 (కదిలించే వార్త):

వేంపల్లె మండలంలోని మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలల్లో పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికలు మంగళవారం ప్రశాంతంగా జరిగాయి. మండలంలోని మొత్తం 45 పాఠశాలల్లో ఎన్నికల ప్రక్రియ నిర్వహించి కమిటీ సభ్యులతో పాటు చైర్మన్, వైస్ చైర్మన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.వేంపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ఉర్దూ)లో జరిగిన ఎన్నికలను మండల విద్యాశాఖ అధికారి వి. వెంకటరామిరెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పాఠశాల యాజమాన్య కమిటీ చైర్‌పర్సన్ కాజా హుస్సేన్‌తో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం చైర్మన్, సభ్యుల విధులు, బాధ్యతలను ఎంఈవో వివరించారు.బడి మానేసిన విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు కమిటీ సభ్యులు చొరవ చూపాలని సూచించారు. పాఠశాల అభివృద్ధిలో ఎస్ఎంసీ సభ్యులు క్రియాశీలక పాత్ర పోషించాలని, పాఠశాలకు అవసరమైన అంశాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.విద్యార్థుల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ, వారి తల్లిదండ్రులకు అవసరమైన సమాచారం అందించాలని తెలిపారు. విద్యార్థుల్లో సానుకూల మార్పు తీసుకురావడంతో పాటు వారు క్రమశిక్షణతో చదువుకునేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వేంపల్లి మండల తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ రామమునిరెడ్డి హాజరయ్యారు. ఉపాధ్యాయులు, నూతనంగా ఎన్నికైన ఎస్ఎంసీ సభ్యులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

చింతలమడుగుపల్లె ప్రాథమిక పాఠశాలలో ఎస్ఎంసీ ఎన్నిక

-ఏకగ్రీవంగా చైర్మన్‌గా యార్ల వెంకటప్రసాద్, వైస్ చైర్మన్‌గా ఎన్. యాస్మిన్ ఎన్నిక

వేంపల్లె సెప్టెంబరు 29 (కదిలించే వార్త):



వేంపల్లె మండలం చింతలమడుగుపల్లె ప్రాథమిక పాఠశాలలో పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికలు మంగళవారం ప్రశాంతంగా జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి. మహాలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో ఎస్ఎంసీ చైర్మన్‌గా యార్ల వెంకటప్రసాద్, వైస్ చైర్మన్‌గా ఎన్. యాస్మిన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న వేంపల్లి శ్రీ వృషభ చలేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. రమణ నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్‌లను అభినందించారు. అనంతరం వారిని ఘనంగా సత్కరించారు. పాఠశాల అభివృద్ధికి ఎస్ఎంసీ సభ్యులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా నాయకులు సూచించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు కమిటీ చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో చావలి నాగశేఖర్, ఎన్. రామాంజనేయులు, ఎన్. రామస్వామి, ఏ. గిరిధర్‌రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారుం

ధర్మవరం పట్టణంలో చెడ్డీ గ్యాంగ్ చోరీకి యత్నం

-మూడు ఇళ్లలో చోరీకి విఫలయత్నం.. సీసీ కెమెరాల్లో ఏడుగురు వ్యక్తుల గుర్తింపు

కదిలించే వార్త ధర్మవరం సెప్టెంబర్ 29 :

ధర్మవరం: పట్టణంలో చెడ్డీ గ్యాంగ్ సంచారం కలకలం రేపింది. మంగళవారం తెల్లవారుజామున పట్టణంలోని గీతానగర్, మారుతి రాఘవేంద్ర స్వామి దేవాలయం వీధి తదితర ప్రాంతాల్లో మూడు ఇళ్లలో చోరీకి యత్నించినట్లు సీసీ కెమెరాలు, సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి వచ్చింది. నాగశేషు, రంగనాథ్, ఫణీంద్రకు చెందిన ఇళ్ల కిటికీల గ్రిల్స్‌ను రంపంతో కోసి లోపలికి ప్రవేశించేందుకు దుండగులు ప్రయత్నించినట్లు సమాచారం. శబ్దాలు రావడంతో అప్రమత్తమైన కుటుంబ సభ్యులు లైట్లు వేయడంతో దుండగులు అక్కడి నుంచి పరారయ్యారు. అనంతరం తమ ఇళ్ల వద్ద ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాలను పరిశీలించగా దొంగలు వచ్చినట్లు గుర్తించారు. ఈ విషయాన్ని ధర్మవరం వన్‌టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వన్‌టౌన్ సీఐ జయనాయక్, పోలీసు సిబ్బందితో కలిసి సంఘటన స్థలాలను పరిశీలించారు. సీసీ కెమెరాల ఫుటేజీలో ఏడుగురు వ్యక్తులు ఉన్నట్లు గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. వీరు ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వారై ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

-డీఎస్పీ జగన్నాథరాజు, వన్‌టౌన్ సీఐ జయనాయక్ ప్రెస్‌మీట్

ఈ ఘటనకు సంబంధించి డీఎస్పీ జగన్నాథరాజు, వన్‌టౌన్ సీఐ జయనాయక్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన కొందరు దొంగలు అక్టోబర్, ఫిబ్రవరి నెలల్లో కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో చోరీలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. దొంగలు రైలు లేదా బస్సుల్లో ఆయా ప్రాంతాలకు చేరుకుని, రాత్రి 10 గంటల నుంచి 12 గంటల వరకు పట్టణాల్లో తిరుగుతూ తాళం వేసి ఉన్న ఇళ్లను గుర్తిస్తారని తెలిపారు. అనంతరం రాత్రి ఒంటిగంట నుంచి తెల్లవారుజామున 4 గంటల మధ్య చోరీలకు పాల్పడి అక్కడి నుంచి వెళ్లిపోతారని వివరించారు. వీరు సాధారణంగా నడుచుకుంటూ సంచరిస్తారని, ద్విచక్ర వాహనాలను ఉపయోగించరని తెలిపారు. అయితే చోరీ అనంతరం అక్కడ ద్విచక్ర వాహనాలు కనిపిస్తే వాటిని కూడా తీసుకెళ్లే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో చెడ్డీ గ్యాంగ్‌కు సంబంధించిన కేసులు కూడా నమోదైనట్లు తెలిపారు. ఐదుగురు లేదా ఆరుగురు వ్యక్తులు విడివిడిగా రాత్రి వేళల్లో సంచరిస్తూ చోరీలకు పాల్పడుతున్నట్లు వివరించారు. పట్టణంలోని వన్‌టౌన్, టూటౌన్, రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నైట్ బీట్‌ను మరింత కఠినతరం చేస్తామని తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణాల్లోగానీ, గ్రామాల్లోగానీ ప్రజలు ఎవరైనా ఊరికి వెళ్లాల్సి వస్తే ముందుగా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

-లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ (LHMS)

ను ప్రజలందరూ వినియోగించుకోవాలని పోలీసులు సూచించారు. దీనివల్ల తాళం వేసిన ఇళ్లపై పోలీసుల నిఘా ఉంటుందని తెలిపారు. రాత్రి వేళల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా 112కు సమాచారం అందించాలని పోలీసులు తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

-హెల్మెట్, ఇన్సూరెన్స్ తప్పనిసరి.. మైనర్ల డ్రైవింగ్‌పై చర్యలు

వేంపల్లె సెప్టెంబరు 29 (కదిలించే వార్త):

ట్రాఫిక్ నిబంధనల అమలులో భాగంగా వేంపల్లె పోలీసులు మంగళవారం గండి రోడ్డులో ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. సీఐ టీ. నరసింహులు వర్యవేక్షణలో చేపట్టిన తనిఖీల్లో నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు ఈ-చలాన్లు విధించారు. ఈ సందర్భంగా వాహనదారులకు హెట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు హెల్మెట్, ఇన్సూరెన్స్ తప్పనిసరి.. మైనర్ల డ్రైవింగ్‌పై చర్యలు ట్రాఫిక్ నిబంధనల అమలులో భాగంగా వేంపల్లె పోలీసులు మంగళవారం గండి రోడ్డులో ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. సీఐ టీ. నరసింహులు వర్యవేక్షణలో చేపట్టిన తనిఖీల్లో నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు ఈ-చలాన్లు విధించారు.ఈ సందర్భంగా వాహనదారులకు హెల్మెట్ ఆవశ్యకత, వాహనాలకు ఇన్సూరెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాల్సిన విషయంపై పోలీసులు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనానికి సంబంధించిన ధ్రువపత్రాలను



వెంట ఉంచుకోవాలని సూచించారు.మైనర్లు వాహనాలు నడవడం ప్రమాదకరమని, నిబంధనలకు విరుద్ధమని పోలీసులు తెలిపారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని, వాహనదారులు పోలీసులకు సహకరించాలని సీఐ టీ. నరసింహులు కోరారు.లైట్ ఆవశ్యకత, వాహనాలకు ఇన్సూరెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాల్సిన విషయంపై పోలీసులు అవగాహన కల్పించారు. ద్విచక్ర



వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనానికి సంబంధించిన ధ్రువపత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు.మైనర్లు వాహనాలు నడపడం ప్రమాదకరమని, నిబంధనలకు విరుద్ధమని పోలీసులు తెలిపారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని, వాహనదారులు పోలీసులకు సహకరించాలని సీఐ టీ. నరసింహులు కోరారు.

మహిళలు, బాలికల్లో గుండె ఆరోగ్యంపై అవగాహన

-యోగా, ఏరోబిక్స్, ధ్యానంపై ప్రత్యేక శిక్షణ

వేంపల్లె సెప్టెంబరు 29 (కదిలించే వార్త):

రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్‌జీయూకేటీ)--ఆర్‌కే వ్యాలీ క్యాంపస్‌లో ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా మహిళలు, బాలికా విద్యార్థులకు గుండె ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కెమికల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్--4, ఉమెన్స్ క్లబ్ సంయుక్తంగా ఎన్ఎస్ఎస్ యూనిట్--4 ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీమతి కోటేశ్వరి మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.గుండె ఆరోగ్య పరిరక్షణ, ఆరోగ్యకరమైన జీవనశైలి, గుండె సంబంధిత సమస్యల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా యోగా, ఏరోబిక్స్, ధ్యానంపై ప్రత్యేక సెషన్లు నిర్వహించారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఒత్తిడి నియంత్రణ, భావోద్వేగ సమతుల్యతకు యోగా, వ్యాయామం, ధ్యానం దోహదపడతాయని



వివరించారు.క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, సమతుల్య ఆహారం తీసుకోవడం, తగినంత విశ్రాంతి తీసుకోవడం, ఒత్తిడిని నియంత్రించుకోవడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు. చిన్న వయస్సు నుంచే ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం ద్వారా భవిష్యత్తులో అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని డైరెక్టర్ ప్రొఫెసర్ విజయప్రకాష్



పేర్కొన్నారు. 'ఆరోగ్యకరమైన హృదయం--ఆరోగ్యకరమైన మనసు--ఆరోగ్యకరమైన జీవితం' అనే సందేశాన్ని విద్యార్థులకు అందించారు.కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ పి.రవి కుమార్, డీఏ రమేష్ కైలాష్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జె.దీప్తి, యూనిట్--4 వాలంటీర్లు, ఉమెన్స్ క్లబ్ సభ్యులు, కెమికల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన విద్యార్థినులు పాల్గొన్నారు.

రోగాన్ని నయం చేసే చోటే రోగాల ముప్పు!

-వైద్యాలయం వద్ద వేధిస్తున్న మురుగు సమస్య

-ఏఐవైఎఫ్ ఏరియా కార్యదర్శి గుడిమే సురేష్ కుమార్ ఆగ్రహం

బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త సెప్టెంబర్ 29

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఉన్న మురుగునీటి కాలువల్లో ఎన్నో ఏళ్లుగా పూడిక తీయకపోవడంతో మురుగునీరు రోడ్లపైకి చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఏరియా కార్యదర్శి గుడిమే సురేష్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీ కాలువలను సక్రమంగా శుభ్రం చేయకపోవడంతో మురుగునీరు రోడ్లపైనే నిలిచిపోతోందని, దీనివల్ల ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి బంధువులు, స్థానిక ప్రజలు నడవడానికి కూడా అవస్థలు పడుతున్నారని తెలిపారు. రోడ్లపై నీరు నిలవడం వల్ల దుర్వాసన వెదజల్లుతోందని, దోమల బెడద పెరిగి ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని



ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులు కళ్లముందే కనిపిస్తున్నా పంచాయతీ సిబ్బంది, సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఆసుపత్రి వంటి సున్నితమైన ప్రాంతంలో పారిశుద్ధ్య లోపం ఉండటం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు వెంటనే స్పందించాలని కోరారు.



కాలువల్లో పేరుకుపోయిన పూడికను తక్షణమే తొలగించి, మురుగునీరు రోడ్లపైకి రాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని, అలాగే పారిశుద్ధ్య పనులను క్రమం తప్పకుండా నిర్వహించాలని పంచాయతీ అధికారులను, ఉన్నతాధికారులను సురేష్ కుమార్ డిమాండ్ చేశారు.

ఆంధ్రప్రదేశ్ ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ ఆవుల శిరీషకు ఘన సత్కారం

బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త సెప్టెంబర్ 29

మంగళగిరి ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ – 2026 పోటీల్లో ఆల్‌రౌండ్ ప్రతిభతో రాణించిన ఆవుల శిరీషను స్థానికులు, బంధువులు ఘనంగా సత్కరించారు. వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరు ఎర్రన్న కొట్టాలకు చెందిన ఆవుల చిన్న నాగముని, వరలక్ష్మి దంపతుల కుమార్తె శిరీష, ఈ టోర్నమెంట్‌లో 'రాయలసీమ జెంట్స్ స్టార్' జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. టోర్నమెంట్ పొడవునా బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో మెరుపులు మెరిపించిన శిరీష.. బ్యాటింగ్‌లో 90 స్ట్రైక్ రేట్‌తో వరుగులు సాధించారు. కాగా, ఉత్కంఠభరితంగా జరిగిన ఫైనల్ పోరులో 4 ఓవర్లు బౌలింగ్ చేసి కేవలం 19 పరుగులిచ్చి, ప్రత్యర్థి జట్టులోని కీలకమైన మొదటి 4 వికెట్లను పడగొట్టారు. జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' (మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్) అవార్డును దక్కించుకున్నారు. టోర్నమెంట్ ముగించుకొని స్వగ్రామానికి చేరుకున్న శిరీషకు బంధువులు, క్రీడాకారులు, శ్రేయోభిలాషులు పూలమాలలు, గజమాలలతో ఘనంగా స్వాగతం పలికి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన శిరీష సన్నిహితులు.. గత పదేళ్లుగా క్రికెట్‌లో కష్టపడుతున్న శిరీష త్వరలోనే భారత జాతీయ జట్టుకు ఎంపికకావాలని ఆకాంక్షించారు.

-భారత జట్టుకు ఆడటమే లక్ష్యం: శిరీష

తన విజయం వెనుక జట్టు సభ్యులు, కోచ్, ఫ్రాంచైజీ యాజమాన్యం ప్రోత్సాహం ఎంతో ఉందని శిరీష సన్నిహితులు తెలిపారు. తనపై ఎనలేని అభిమానం చూపిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, రానున్న రోజుల్లో మరింతగా శ్రమించి భారత మహిళా క్రికెట్ జట్టుకు ప్రాతినిధ్యం వహించడమే శిరీష ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శిరీష కుటుంబ సభ్యులు ఆవుల నాగసుధ, ముండ్లపాటి భాస్కర్, ఆవుల గణేష్, సూర్యనారాయణ, ముండ్లపాటి చంద్రశేఖర్, కవిత, మునీశ్వర్, సుధీర్‌తో పాటు వలువురు క్రీడాకారులు, స్థానికులు పాల్గొన్నారు.



మహిళలు అప్రమత్తంగా ఉండాలి.. వేధింపులు ఎదురైతే వెంటనే ఫిర్యాదు చేయాలి మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ డా. రాయపాటి శైలజ

తిరుపతి కదిలించే వార్త 29 సెప్టెంబర్

తిరుపతిలో ఒకప్పుడు ఫిజికల్ స్టాకింగ్ ఎక్కువగా ఉండేదని, ప్రస్తుతం సాంకేతికత వినియోగం పెరగడంతో సైబర్ స్టాకింగ్ ఎక్కువవుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ డా. రాయపాటి శైలజ అన్నారు. సోషల్ మీడియా, ఫోన్‌లు, మెసేజ్‌ల ద్వారా మహిళలను నిరంతరం సంప్రదించడం, వెంటపడటం, వ్యక్తిగత సమాచారాన్ని దుర్వినియోగం చేయడం వంటి వాటిపై మహిళలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) సహకారంతో రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో మంగళవారం తిరుపతిలోని ఎస్వీ విశ్వవిద్యాలయం సెనేట్ హాల్‌లో 'స్టాకింగ్ నివారణ'పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ.. ఒక నంబర్‌ను బ్లాక్ చేసినా మరో నంబర్ నుంచి పదేపదే కాల్స్, మెసేజ్‌లు చేయడం కూడా స్టాకింగ్‌లో భాగమేనన్నారుఅనుమతి లేకుండా గిఫ్ట్‌లు, బొకేలు పంపడం, మహిళల డీపీలు, ఫొటోలతో నకిలీ సోషల్ మీడియా ఖాతాలు సృష్టించడం, వ్యక్తిగత ఫొటోలు, సమాచారాన్ని దుర్వినియోగం చేసి వేధించడం వంటి చర్యల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా పరిచయం పెంచుకుని నిరంతరం సంప్రదించడం, వెంటపడటం వంటి ఘటనలను తొలిదశలోనే గుర్తించాలని సూచించారు.

-మానసిక బలం కూడా అవసరం

మహిళల భద్రతకు చట్టాలు, పోలీసు వ్యవస్థతో పాటు మానసిక బలం కూడా అవసరమని శైలజ అన్నారు. వేధింపులు ఎదురైనప్పుడు భయపడకుండా తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు చెప్పాలని సూచించారు. 'సమాజం ఏమనుకుంటుంది.. బంధువులు ఏమంటారు' అనే ఆలోచనతో సమస్యను దాచిపెట్టకూడదన్నారు. సమస్యను ముందుగానే గుర్తించి ఫిర్యాదు చేస్తే మరింత తీవ్రం కాకుండా అడ్డుకోవచ్చని తెలిపారు.

-హెల్ప్‌లైన్ నంబర్లపై అవగాహన

మహిళలు అత్యవసర సమయంలో 181 మహిళా హెల్ప్‌లైన్, 112 అత్యవసర సేవలు, 1930 సైబర్ నేరాల హెల్ప్‌లైన్ నంబర్లను గుర్తుంచుకోవాలని సూచించారు. మహిళల భద్రత కోసం శక్తి యాప్‌ను వినియోగించుకోవాలని తెలిపారు. జీరో ఎఫ్ఐఆర్‌పై కూడా మహిళలకు అవగాహన అవసరమన్నారు. ఫిర్యాదు సమయంలో అవసరమైతే మహిళా పోలీసు అధికారిని కోరే హక్కు ఉందని చెప్పారు.

-వేధింపులను ఉపేక్షించొద్దు

ఈవ్‌టీజింగ్, లైంగిక వేధింపులు, స్టాకింగ్ వంటి ఘటనలను సాధారణంగా తీసుకోరాదని శైలజ అన్నారు. ఆత్మహత్య ఏ సమస్యకూ పరిష్కారం కాదని, క్లిష్ట పరిస్థితుల్లో కుటుంబ సభ్యులు, పోలీసులు, సహాయ వ్యవస్థల అండ తీసుకోవాలని సూచించారు. పిల్లలకు చిన్నప్పటి నుంచే గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్‌పై అవగాహన కల్పించి, అనుచిత ప్రవర్తన ఎదురైతే



తల్లిదండ్రులకు చెప్పేలా ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో తిరువతి అదనపు ఎస్పీ శ్రీమతి శ్రీలత, ఎస్ఐ ఏ. జయస్వాములు, న్యాయ నిపుణురాలు డా. కె. శ్రావణి, ఎస్పీ విశ్వవిద్యాలయం సైకాలజీ విభాగం సైకాలజిస్ట్, కౌన్సిలర్ డా. ఎస్. విశ్వనాథ్‌రెడ్డి, మహిళా కమిషన్ సలహాదారు ఆర్. సూయజ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ హైస్కూల్‌లో స్కూల్ కమిటీ ఎన్నికలు





వేముల కదిలించే వార్త సెప్టెంబర్ 29

వేముల మండల పరిధిలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో స్కూల్ కమిటీ ఎన్నికల్లో స్కూల్ చైర్మన్‌గా వలెవు వెంకటేష్, వైస్ చైర్మన్‌గా శ్రీమతి ఆర్. నాగరాణి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగిరెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బందితో కలిసి ఎన్నికల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి, పేర్ల శేషారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్‌లకు శుభాకాంక్షలు తెలిపి పాఠశాల అభివృద్ధికి మరియు విద్యార్థుల ఉత్తమ ఫలితాలకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

విజయవంతంగా అండర్-19 క్రీడా పోటీలు





పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 29

పులివెందులలోని డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల యందు ఎస్ జి ఎఫ్ అండర్ 19 క్రీడా పోటీలు విజయవంతంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో భాగంగా ఖోఖో, రగ్బీ మరియు బాస్కెట్బాల్ కు కు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 350 మంది విద్యార్థులు విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు తమ శరీర దృఢత్వాన్ని మరియు మానసిక ఆలోచనలు పెంపొందించుకునేందుకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో ప్రిన్సిపాల్ నరసింహులు, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి మురళీకృష్ణారెడ్డి, అబ్జర్వర్ ఓబుల్ రెడ్డి, సెలక్షన్ కమిటీ సభ్యులు విజయ ప్రసాద్ రెడ్డి, సుబ్బరాజు, రామిరెడ్డి, సురేంద్ర, అనిల్, ఖాదర్, మల్లేశ్వరి మరియు వివిధ కళాశాల పీడీలులు మరియు పిఈటిలు తదితరులు పాల్గొన్నారు.

అమ్మ కమిషనర్ అమ్మ ఒకసారి ఇటువైపు చూడండి

-ఇళ్లల్లోకి నీరు వెళ్లి ఇబ్బందులు

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 29



పులివెందుల పట్టణ పరిధిలోని నగరిగుట్ట మంగళ స్ట్రీట్ కాలనీలో వర్షపు నీరు, మురుగునీరు ఇళ్లల్లోకి ప్రవహించి వలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, మున్సిపల్ కమిషనర్ అమ్మ ఇటువైపు వచ్చి ఒకసారి చూడండి అని ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ ప్రాంతవాసులు మాట్లాడుతూ చిన్నపాటి వర్షం కురిసిన రోడ్లపై వర్షపు నీరు, మురుగునీరు నిలిచి ఇళ్లల్లోకి ప్రవహించడం వలన, దుర్వాసన, పురుగులు , ప్రవహించడం వలన అనారోగ్య పాలవుతున్నారని, చిన్నపిల్లలకు జబ్బులు వచ్చే అవకాశాలు కూడా ఉన్నాయని, ఈ విషయాలను పలుమార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేసి ఆ ప్రాంత వాసులు ఇబ్బందులు పడకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఏకగ్రీవంగా పీఎం శ్రీ పాఠశాల ఎస్ఎంసీ కమిటీ ఎన్నిక

-చైర్మన్‌గా వై. జయంతి.. వైస్ చైర్మన్‌గా డి. ప్రసాద్‌రెడ్డి



వేంపల్లె సెప్టెంబరు 29 (కదిలించే వార్త):

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వేంపల్లిలోని పీఎం శ్రీ తలిశెట్టి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికలు మంగళవారం ప్రశాంతంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జై నాగ ఆంజనేయులు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో ఎస్ఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికల అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్ఎంసీ చైర్మన్‌గా ఎన్నికైన వై. జయంతి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్‌ను పెంచడంతో పాటు పాఠశాలకు అవసరమైన కనీస వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానన్నారు.పాఠశాలలో గదుల కొరత ఉందని, అసంపూర్తిగా నిలిచిపోయిన గదుల నిర్మాణాన్ని అధికారులతో మాట్లాడి పూర్తి చేయించేందుకు కృషి చేస్తానని జయంతి తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులతో సమన్వయంతో పనిచేస్తానన్నారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జై నాగ ఆంజనేయులు నూతనంగా ఎన్నికైన ఎస్ఎంసీ చైర్మన్ వై. జయంతి, వైస్ చైర్మన్ డి. ప్రసాద్‌రెడ్డితో పాటు కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు.కార్యక్రమంలో పాఠశాల ఫస్ట్ అసిస్టెంట్ చెరుకూరు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు తదితరులు పాల్గొన్నారు.

గండి ఆలయంలో కొబ్బరికాయల విక్రయ హక్కులకు రూ.95.10 లక్షల పాట

-గతేడాదితో పోలిస్తే రూ.19.75 లక్షల అదనపు ఆదాయం

గండి సెప్టెంబరు 29 (కదిలించే వార్త):

వైఎస్సార్ కడప జిల్లా గండి క్షేత్రంలోని శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థాన ఆవరణలో కొబ్బరికాయలు విక్రయించుకునే హక్కు కోసం నిర్వహించిన ఇ-టెండరు, సీల్డ్ టెండరు, బహిరంగ వేలంలో రూ.95.10 లక్షల అత్యధిక పాట నమోదైంది.2026 నవంబరు 1 నుంచి 2027 అక్టోబరు 31 వరకు ఏడాది కాలానికి నిర్వహించిన ఈ వేలంలో రూ.10 లక్షల ధరావత్తు (ఈఎండీ) చెల్లించి 12 మంది పాల్గొన్నారు. వేంపల్లి మండలం కుప్పాలపల్లి గ్రామానికి చెందిన కె. రామగంగి రెడ్డి, తండ్రి గంగీ రెడ్డి, రూ.95,10,000లకు హెచ్చు పాటదారుగా నిలిచారు. గత ఏడాది ఇదే హక్కు ద్వారా దేవస్థానానికి రూ.75,35,000 ఆదాయం రాగా, ఈ ఏడాది రూ.95,10,000లకు పాట ఖరారు కావడంతో గతేడాదితో పోలిస్తే రూ.19,75,000 అదనపు ఆదాయం సమకూరనుంది.టెండరు, వేలం ప్రక్రియను వేంపల్లిలోని శ్రీ వృషభాచలేశ్వరస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి కె. సుభాష్ పర్యవేక్షించారు. దేవస్థాన చైర్మన్ కల్లూరు వెంకటస్వామి, ప్రధాన అర్చకులు వి. కేసరి, ఏపీజీబీ చక్రాయపేట బ్యాంకు సిబ్బంది, ఆర్.కె. వ్యాలీ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.ఈ వివరాలను దేవస్థాన సహాయ కమిషనర్, కార్యనిర్వాహణాధికారి సి. విశ్వనాథ్ వెల్లడించారు.

వేముల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీకి ఆహ్వానం

-బోటనీ బోధనకు దరఖాస్తుల ఆహ్వానం.. నెలకు రూ.27 వేల వరకు గౌరవ వేతనం

వేముల సెప్టెంబరు 29 (ప్రభాత వార్త):



వేముల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వృక్షశాస్త్రం (బోటనీ) బోధించేందుకు గెస్ట్ ఫ్యాకల్టీ నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. దక్షిణామూర్తి తెలిపారు .సంబంధిత సబ్జెక్టులో పోస్టు గ్రాడ్యుయేషన్ (పీజీ)లో కనీసం 50 శాతం లేదా అంతకంటే ఎక్కువ మార్కులు సాధించిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. నెట్, సెట్ అర్హత కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు సెప్టెంబరు 30వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంపికైన గెస్ట్ ఫ్యాకల్టీకి నెలకు గరిష్ఠంగా రూ. 27 వేల వరకు గౌరవ వేతనం అందజేస్తామని తెలిపారు.అభ్యర్థుల ఎంపికలో భాగంగా అక్టోబరు 1వ తేదీన ఉదయం 10 గంటలకు కళాశాలలో డెమో నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ వెల్లడించారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

నేటి నుంచి సబ్సిడీపై శనగ విత్తనాల పంపిణీ

-35 శాతం రాయితీతో 1,000 క్వింటాళ్ల కేటాయింపు

వేంపల్లె సెప్టెంబరు 30 (కదిలించే వార్త):



వేంపల్లె మండల రైతులకు 35 శాతం సబ్సిడీతో శనగ విత్తనాలను బుధవారం నుంచి పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి ఈ. బాలగంగాధర్‌రెడ్డి తెలిపారు. మండలానికి మొత్తం 1,000 క్వింటాళ్ల శనగ విత్తనాలను కేటాయించినట్లు ఆయన వెల్లడించారు.మండలంలోని పామలూరు, రామిరెడ్డిపల్లి, అలవలపాడు, ముత్తుకూరు, కత్తలూరు రైతు సేవా కేంద్రాల వద్ద శనగ విత్తనాల పంపిణీ జరుగుతుందని తెలిపారు. ఒక్క రైతుకు ఎకరాకు 40 కిలోల చొప్పున రెండు బ్యాగులు అందజేస్తామని, ఐదు ఎకరాలు అంతకంటే ఎక్కువ భూమి ఉన్న రైతులకు గరిష్ఠంగా 10 బ్యాగులు మాత్రమే పంపిణీ చేస్తామని వివరించారు.శనగ విత్తనాల కిలో గరిష్ఠ ధర రూ. 90 కాగా, 35 శాతం సబ్సిడీ అనంతరం రైతు వాటాగా కిలోకు రూ. 58. 50 చెల్లించాల్సి ఉంటుందని బాలగంగాధర్‌రెడ్డి తెలిపారు.విత్తనాలు పొందాలనుకునే రైతులు భూమి పాసుపుస్తకం, ఆధార్ కార్డు, ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ ఫోన్ నంబర్ తదితర వివరాలను వెంట తీసుకెళ్లి తమ పరిధిలోని రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ అనంతరం అర్హత మేరకు శనగ విత్తనాలను పొందాలని ఆయన కోరారు.

అశోక్‌నగర్‌లో ఘనంగా పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికల సమావేశం

-టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ బోనం శిలాస్

కడప సెప్టెంబర్ 29 కదిలించే వార్త



కడప నగరం అశోక్‌నగర్ మండల ప్రాథమిక వరిషత్ హైస్కూల్‌లో పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ ఎం సి) ఎన్నికల సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బోనం శిలాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై, నూతన పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు ముఖ్యఅతిథి బోనం శిలాస్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులకు పూర్తి సహకారం అందిస్తూ, పాఠశాలను క్రమపద్ధతిలో సమర్థవంతంగా నిర్వహిస్తున్న హెడ్‌మాస్టర్ యానాదయ్యను బోనం శిలాస్ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించారు. పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, యాజమాన్య కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఈ దాడి ఆకతాయి పని లేక అక్కసుతో కూడిన పని

కడప సెప్టెంబర్. 29 కదిలించే వార్త



కడప నగరం బళ్లారి రోడ్ లోని మారమ్మ తల్లి గుడి దగ్గర ఉన్న రాష్ట్ర బలిజ జేఏసీ జిల్లా అధ్యక్షుడు గండికోట విజయకుమార్ ఫార్చునార్ వాహనం ఏపీ 31 బివి 5557 సోమవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు తీవ్రంగా దాడి చేసి అద్దాలు పగలగొట్టారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు వివాహనాన్ని పరిశీలించడానికి తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు బాలిశెట్టి హరిప్రసాద్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి బలిజ సంఘం నాయకులు వచ్చి వాహనమును పరిశీలన చేసి దాడిని తీవ్రంగా ఖండించారు. అనంతరం టూ టౌన్ పోలీస్ స్టేషన్కు వెళ్లి కంప్లైంట్ ఇచ్చారు. అనంతరం బాధ్యుడు గండికోట విజయకుమార్ మాట్లాడుతూ స్థానిక ఎన్నికల పరీక్షలకు దీపక్ రెడ్డి వచ్చినపుడు 32, 34, 35 డివిజన్లో మేయర్ గా అభ్యర్థి అవకాశం కల్పించాలని ఉన్నత పత్రం ఇవ్వడం జరిగింది అన్నారు. గత కొద్ది రోజుల నుంచి మా డివిజన్లో ఉన్న కొంతమంది తెలుగుదేశం నాయకులతో ఎమ్మెల్సీ సి రామచంద్రయ్య ను కలుస్తున్నారంటూ మా బంధువులను బెదిరిస్తున్నారన్నారు. వీటన్నిటి పైన సమగ్ర విచారణ పోలీసులు చేసి దాడి చేసిన వారిని శిక్షించాలని ఆయన పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి

-చైర్మన్ సాలిమెని వెంకటయ్య

కడప సెప్టెంబర్ 29 కదిలించే వార్త



వీరబల్లి మండల వరిధిలోని మట్లి కొత్తపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పాఠశాల చైర్మన్ గా ఎంపికైన సాలిమెని వెంకటయ్య స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక ప్రాథమిక పాఠశాలలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఎంపిక జరిగింది. చైర్మన్గా ఎన్ వెంకటయ్య వైస్ చైర్మన్ గా టి భార్గవి ఎంపికైనట్లు ఉపాధ్యాయులు వెంకటరాజు, వెంకట రమణయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ గిరిజన అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్, ఎపి ఎరుకుల డెవలప్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పూజారి. రెడ్డిశేఖర్, తెదేపా ఇన్చార్జి భాస్కర్ రాజు తదితరులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం స్థానికుల సహకారంతో ప్రత్యేక దృష్టి సారిస్తామని ఇక్కడున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నూతన భవనాన్ని మంజూరు చేసేలా చూస్తామన్నారు చైర్మన్గా ఎంపికైన వెంకటయ్య ను అభినందించారు. విద్యార్థుల సంక్షేమానికి 5000 వితరణ,. పాఠశాల అభివృద్ధి కోసం తన వంతు సహాయంగా రాష్ట్ర గిరిజన అభివృద్ధి సంఘం కడప జిల్లా అధ్యక్షుడు సాలిమేని వెంకటేష్ 5000 రూపాయల విరాళం చేశారు. ఉపాధ్యాయులు ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే తన వంతు సహాయంగా మరింత చేయూతల అందిస్తామని వెంకటేష్ స్పష్టం చేశారు. తెదేపా నాయకులు మహేష్ ధర్మారెడ్డి, పూజారి రెడ్డయ్య,సూరపురాజు సుబ్బరా మరాజు,గిరిజన వివిధ సంఘం నేతలు కేద్రీ హరి, పోలా శ్రీనివాసులు స్థానిక పెద్దలు మహిళలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్లైవేట్ పాఠశాలలో ఫైర్ అవేర్‌నెస్ కార్యక్రమం

రాయచోటి కదిలించే వార్త సెప్టెంబర్ 29

రాయచోటిలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఫైర్ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని ఫైర్ ఆఫీసర్ ఎం. వెంకట్రామిరెడ్డి, సిబ్బంది నిర్వహించారు. ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ల ఉపయోగాలు, వాటిని ఆపరేట్ చేసే విధానం, ఎల్పీజీ గ్యాస్ లీకైనప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. అనుకోని అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు వెంటనే ఫైర్ స్టేషన్ 08561-251099, ఫైర్ ఆఫీసర్ 9963737253 లేదా 101కు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట గ్రామ రెవెన్యూ సహాయకుల వంట-వార్పు

-వీ.ఆర్.ఎ సమస్య లపై ముఖ్యమంత్రి స్పందించాలి

-ఏ.పీ వీ ఆర్ ఎ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్మిద్ది ఈశ్వరయ్య

కడప సెప్టెంబర్ 29 కదిలించే వార్త



రాష్ట్రములో గ్రామ రెవిన్యూ సహాయకులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం కై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించాలని, లేని పక్షం లో మా ఆందోళన ఉధృతం చేస్తామని ఏపీ వీ ఆర్ ఎ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్మిద్ది ఈశ్వరయ్య అన్నారు.మంగళవారం వీరపునాయని వల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట జరిగిన వంట-వార్పు కార్యక్రమం లో అయన పాల్గొన్నాడు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రెవిన్యూ, పంచాయతీ రాజ్, పోలీస్, అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ లకు సంబంధించిన అధికారులు గ్రామంలోకి వస్తే ముందు ఉండి వారికి తగిన సమాచారం అందజేసేది మా వీ ఆర్ ఏ లే అని అన్నారు. వీ ఆర్ ఎ లకు తెలంగాణ తరహాలో పే స్కేల్ అమలు చేయాలనీ అన్నారు. నామిని వీ ఆర్ ఎ లను రెగ్యులర్ చేయాలనీ అన్నారు. అర్హులైన వీ ఆర్ ఎ లకు వన్ టైం సెటిల్మెంట్ కింద విఆర్ఓ ప్రమోషన్లు కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో వీ ఆర్ ఎ జేఏసీ నాయకులు కోడూరు పుల్లయ్య, మణికుమార్, గ్రామ రెవిన్యూ సహాయకులు బోగాది, రామదాసు, ఓబుళయ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

750 గ్రాముల గంజాయి స్వాధీనం

-గంజాయి సాగు చేస్తున్న వృద్ధుడి అరెస్ట్

-వివరాలు వెల్లడించిన డిఎస్పి మురళి నాయక్

పులివెందుల క్రైమ్ కదిలించే వార్త సెప్టెంబర్ 29



తదితరులు పాల్గొన్నారు

పులివెందుల సబ్ డివిజన్ వరిధిలోని లింగాల మండలం కొమ్మనూతల గ్రామంలో గంజాయి సాగు చేస్తున్న వృద్ధుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి వద్ద నుండి 750 గ్రాముల గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు.ఈ విషయాన్ని పులివెందుల డీఎస్పీ మురళీ నాయక్ వెల్లడించారు. గంజాయి సాగు చేస్తున్నట్లు అందిన వక్కా సమాచారంతో కడప జిల్లా ఎస్పీ సెల్కే నచ్చికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు, డీఎస్పీ పర్యవేక్షణలో రూరల్ సీఐ శాంతిలాల్, లింగాల ఎస్సై జగదీశ్వర్ రెడ్డి తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు.దాడుల్లో కొమ్మనూతల గ్రామానికి చెందిన నడిపి వెంకటరమణ (63) తన పొలంలో సుమారు ఆరు అడుగుల ఎత్తు గల ఆరు గంజాయి మొక్కలను సాగు చేస్తున్నట్లు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న మొక్కల బరువు 750 గ్రాములు ఉందని పోలీసులు తెలిపారు.మంగళవారం డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మురళీ నాయక్ మాట్లాడుతూ నిందితుడు తన అవసరాల కోసమే గంజాయి సాగు చేసి, సొంతంగా వాడుతున్నట్లు విచారణలో తేలిందన్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది

కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీల అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ

-కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సతీష్ చంద్ర

కమలాపురం కదిలించే వార్త సెప్టెంబర్ 29



పాల్గొన్నారు.

కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలో అన్ని అంగన్వాడి కేంద్రాల అభివృద్ధి కోసం చిన్నపిల్లల ఆరోగ్యం గర్భిణీలకు భరోసా అందిస్తూ అంగన్వాడీల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సతీష్ చంద్ర తెలిపారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని చేపట్టిన సేవా సంకల్ప్ అభియాన్లో భాగంగా కమలాపురం మండలం టీ చదిపిరాల గ్రామంలో మంగళవారం అంగన్వాడి ఉత్సవ్ కమిటీ ఇన్చార్జి రామ్మోహన్ రెడ్డి అధ్యక్షతన అంగన్వాడీ ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా అన్ని అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు గర్భవతులకు బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు చిన్నారుల ఆరోగ్యం ప్రత్యేకత చూపుతున్నారని వారి అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సహకారంతో అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు గతంలో రక్తహీనతతో గర్భిణీ స్త్రీలు చాలామంది మరణించేవారని నరేంద్ర మోడీ వాటిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఏ ఒక్క గర్భిణీ మరణించకూడదని ఏ ఒక్క చిన్నారి మరణించకూడదని అందుకు అవసరమైన అన్ని ప్రణాళికలను అమలు చేస్తున్నారన్నారు ప్రతి అంగన్వాడి సెంటర్ నందు బాలామృతం తో పాటు పిల్లలకు గర్భవతులకు పౌష్టిక ఆహారం అందిస్తున్నారన్నారు పౌష్టిక ఆహార లోపంతో అధిక శాతం పిల్లలు బరువు తక్కువగా పుట్టడం చాలామంది పిల్లలు అనారోగ్య పరిస్థితులు వచ్చేయమన్నారు అదేవిధంగా అంగన్వాడీ సెంటర్ నుంచి ప్రతిరోజు గర్భవతులకు పౌష్టికాహారం అందిస్తున్నారని వాటిని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు అంగన్వాడి కేంద్రాలలో ప్రతి సంవత్సరం తల్లిపాల వారోత్సవ నిర్వహిస్తున్నారని పుట్టిన బిడ్డకు వెంటనే తల్లి పాలను తాపిస్తే ఆ పాలల్లో ఉన్న పోషకాల వలన బిడ్డకు ఎలాంటి అనారోగ్య పరిస్థితి రాదన్నారు అనంతరం గర్భిణీ స్త్రీలకు సన్మాన కార్యక్రమం నిర్వహించామన్నారు ఈ కార్యక్రమంలో కమలాపురం మండల బిజెపి అధ్యక్షుడు డి ఓబయ్య కమలాపురం ఐసిడిఎస్ సూపర్వైజర్ వై సుబ్బమ్మ అంగన్వాడీ కార్యకర్త పి వరలక్ష్మి ఎం యశోద డి.భారతి ఎన్ ఉమాకాంతమ్మ కె హేమలత బిజెపి నాయకులు రాంప్రసాద్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకుడు ఆయవారయ్య వై శివ కిషోర్ రెడ్డి మాజీ మండలాధ్యక్షుడు సత్తుల గాల విజయభాస్కర్ మరియు బిజెపి కార్యకర్తలు గ్రామ ప్రజలు , తదితరులు

8వ వార్డులో తాగునీటి సమస్యకు పరిష్కారం దిశగా నూతన బోరు

-మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాలతో బోరు పనులు ప్రారంభం..

-100 అడుగుల లోతులో 3 ఇంచుల నీటి లభ్యత

-ప్రజలు చెప్పిన సమస్యకు పరిష్కారం చూపడమే మా బాధ్యత -- హరీష్ బాబు

-నీటి సమస్యను గుర్తించాం.. మంత్రి ఆదేశాలతో పరిష్కారానికి చర్యలు చేపట్టాం -- హరీష్ బాబు

-ప్రజల సమస్యలు పరిష్కరించే వరకు నిరంతర పర్యవేక్షణ -- హరీష్ బాబు

ధర్మవరం, కదిలించే వార్త, సెప్టెంబరు 29:--





ధర్మవరం పట్టణంలోని 8వ వార్డులో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా నూతన బోరు ఏర్పాటు పనులు ప్రారంభమయ్యాయి. వార్డులో నీటి సమస్యలు ఎదురవుతున్నాయని స్థానిక ప్రజలు రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల విజ్ఞప్తిపై స్పందించిన మంత్రి సత్యకుమార్ యాదవ్, వార్డులో నీటి సమస్యకు పరిష్కారం చూపేలా అవసరమైన చర్యలు చేపట్టాలని 8వ వార్డు బీజేపీ ఇంచార్జి జూటూరు వెంకటేష్‌తో పాటు తన నియోజకవర్గ ఇంచార్జి హరీష్ బాబును ఆదేశించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు 8వ వార్డు బీజేపీ ఇంచార్జి జూటూరు వెంకటేష్ ఆధ్వర్యంలో నూతన బోరు ఏర్పాటు పనులకు శ్రీకారం చుట్టారు. వెంకటేష్ ఆహ్వానం మేరకు మంత్రి నియోజకవర్గ ఇంచార్జి హరీష్ బాబు కార్యక్రమంలో పాల్గొని వార్డు ప్రజలతో కలిసి బోరు పనులను ప్రారంభించారు. బోరు తవ్వకం చేపట్టిన అనంతరం సుమారు 100 అడుగుల లోతులోనే నీటి జాడ లభించింది. సుమారు మూడు ఇంచుల మేర నీరు వడటంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. నూతన బోరు ద్వారా వార్డులోని ప్రజలకు నీటి ఇబ్బందులు తగ్గే అవకాశం ఉందని తెలిపారు.

ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ.... ప్రజలకు ఎదురయ్యే సమస్యలను మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 8వ వార్డులో నీటి సమస్యపై ప్రజలు మంత్రి దృష్టికి తీసుకురావడంతో, వారి అవసరాలను వరిగణనలోకి తీసుకుని నూతన బోరు ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారని పేర్కొన్నారు. మంత్రి సూచనల మేరకు బోరు పనులను ప్రారంభించగా, తక్కువ లోతులోనే నీరు లభించడం సంతోషకరమన్నారు. వార్డులో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా నిరంతరం నీటి అందుబాటు ఉండేలా అవసరమైన చర్యలను కొనసాగిస్తామని హరీష్ బాబు తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటి పరిష్కారానికి స్థానిక నాయకులు, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన బోరు పనులు చేపట్టడంపై 8వ వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడంపై స్థానికులు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జూటూరు వెంకటేష్, జమీర్, ఓం ప్రకాష్ గౌడ్, నిరంజన్ యాదవ్, లక్ష్మీనారాయణ, రాము, పోతులయ్య, 8వ వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ రోగులకు ఉచిత డయాలసిస్.. పేద కుటుంబాలకు భారీ ఆర్థిక భారం నుంచి ఊరట

-మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవతో రెండేళ్లకు పైగా నిరంతరాయంగా సేవలు

-ఇతర ప్రాంతాల రోగులకు సైతం అందుబాటులో ఉచిత డయాలసిస్ -- హరీష్ బాబు

ధర్మవరం, కదిలించే వార్త, సెప్టెంబరు 29:--





కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు డయాలసిస్ చికిత్స ఆర్థికంగా భారంగా మారకుండా, ధర్మవరం పట్టణంలోని పోతుకుంట ఏరియా హాస్పిటల్‌లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ చొరవతో ఏర్పాటు చేసిన ఉచిత డయాలసిస్ కేంద్రం ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోందని ఆయన నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు. మంగళవారం ఆయన పోతుకుంట ఏరియా హాస్పిటల్‌లోని డయాలసిస్ కేంద్రాన్ని సందర్శించి, అక్కడ రోగులకు అందుతున్న సేవలను వరిశీలించారు. ఈ సందర్భంగా డయాలసిస్ చికిత్స పొందుతున్న రోగులతో హరీష్ బాబు నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలు, చికిత్స సమయంలో ఎదురవుతున్న ఇబ్బందులు, ఆసుపత్రిలో సిబ్బంది అందిస్తున్న సహకారం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. రోగుల అనుభవాలను స్వయంగా తెలుసుకోవడంతో పాటు, ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చిన వలువురు ప్రజలను కూడా కలిసి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. హరీష్ బాబు మాట్లాడుతూ.... కిడ్నీలు సక్రమంగా పనిచేయని రోగులకు డయాలసిస్ అనేది క్రమం తప్పకుండా చేయించుకోవాల్సిన అత్యవసరమైన చికిత్స అని, ఒక్కసారి డయాలసిస్ చేయించుకోవడానికే ప్రైవేటుగా వేల రూపాయల ఖర్చు అవుతుందని తెలిపారు. సాధారణంగా అనేక మంది రోగులకు వారానికి మూడుసార్లు డయాలసిస్ అవసరమవుతుందని, ఒక్కోసారి సుమారు రూ.4 వేల వరకు ఖర్చు అవుతుందని పేర్కొన్నారు. ఈ లెక్కన వారానికి సుమారు రూ.12 వేల వరకు, నెలకు దాదాపు రూ.40 వేల నుంచి రూ.48 వేల వరకు ఒక రోగి డయాలసిస్ చికిత్స కోసం ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉంటుందని వివరించారు. ఇలాంటి పరిస్థితుల్లో పేద కుటుంబానికి చెందిన ఒక కిడ్నీ రోగికి ఉచితంగా డయాలసిస్ అందించడం అంటే కేవలం ఒక వైద్య సేవ అందించడం మాత్రమే కాదని, ఆ కుటుంబంపై పడే భారీ ఆర్థిక భారాన్ని తగ్గించడంతో పాటు, రోగికి నిరంతర వైద్య చికిత్స అందేలా చేయడమని హరీష్ బాబు అన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవతో ధర్మవరం పట్టణం, పోతుకుంట ఏరియా హాస్పిటల్‌లో రెండేళ్లకు పైగా ఉచితంగా డయాలసిస్ సేవలు అందుబాటులో ఉండటం ఎంతోమంది కిడ్నీ రోగులకు ప్రయోజనకరంగా మారిందన్నారు. ఈ సేవలు కేవలం ధర్మవరం నియోజకవర్గ ప్రజలకే పరిమితం కాకుండా, ఇతర ప్రాంతాలు, ఇతర నియోజకవర్గాల నుంచి వచ్చే అర్హులైన రోగులకు కూడా ఉపయోగపడుతున్నాయని హరీష్ బాబు తెలిపారు. దూర ప్రాంతాలకు వెళ్లి ప్రైవేటు ఆసుపత్రుల్లో భారీ మొత్తాలు వెచ్చించి డయాలసిస్ చేయించుకోవాల్సిన పరిస్థితి లేకుండా, ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఉచితంగా డయాలసిస్ సేవలు అందుబాటులోకి రావడం పేదలకు ఎంతో ఊరటనిస్తోందన్నారు. ఆరోగ్య సేవల విషయంలో ధర్మవరం ఏరియా హాస్పిటల్‌ను మరింత బలోపేతం చేసి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నదే మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రధాన లక్ష్యమని హరీష్ బాబు పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ఆసుపత్రి అభివృద్ధిపై మంత్రి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని, ముఖ్యంగా పేదలకు ఖరీదైన వైద్యం భారంగా మారకుండా ప్రభుత్వ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. డయాలసిస్ కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా రోగులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు, కేంద్రంలో వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలు, యంత్రాల నిర్వహణ, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలను హరీష్ బాబు పరిశీలించారు. రోగులకు వైద్య సేవల విషయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.

విద్యార్థినుల సమస్యల పరిష్కారానికి మంత్రి సత్యకుమార్ చొరవ

-బాలికల పాఠశాలలో కొత్త యూరిన్ టాయిలెట్లు, లెట్రిన్ పిట్స్ నిర్మాణానికి చర్యలు

-బాలికల పాఠశాలలో మౌలిక వసతుల మెరుగుదలకు మంత్రి చొరవ

టాయిలెట్ల నిర్మాణం, స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుకు చర్యలు

-మంత్రి సత్యకుమార్ హామీని కార్యరూపంలోకి తెచ్చేందుకు క్షేత్రస్థాయిలో హరీష్ బాబు పరిశీలన

ధర్మవరం, కదిలించే వార్త, సెప్టెంబరు 29:--

ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యల పరిష్కారంపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక దృష్టి సారించారు. విద్యార్థినులు స్వయంగా తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురావడంతో, వెంటనే స్పందించిన మంత్రి త్వరితగతిన పరిష్కార చర్యలు చేపట్టాలని తన సిబ్బందిని మరియు అధికారులను ఆదేశించారు. సెప్టెంబరు 25న ధర్మవరం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్న సందర్భంగా పాఠశాల విద్యార్థినులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. పాఠశాలలో యూరిన్ టాయిలెట్లు, ఇండివిడ్యువల్ లెట్రిన్ పిట్స్ పాతవి కావడంతో సరిగా వినియోగించుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విద్యార్థినులు మంత్రికి వివరించారు. అదేవిధంగా పాఠశాల ఎదురుగా వాహనాలు వేగంగా వెళుతుండటంతో విద్యార్థినుల భద్రత దృష్ట్యా రెండు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరారు. విద్యార్థినుల సమస్యలను సానుకూలంగా పరిశీలించిన మంత్రి సత్యకుమార్ యాదవ్, పాఠశాలలో అవసరమైన కొత్త యూరిన్ టాయిలెట్లు, ఇండివిడ్యువల్ లెట్రిన్ పిట్స్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే పాఠశాల ఎదుట స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకోవాలని సూచించారు. మంత్రి ఆదేశాల మేరకు ఆయన నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు మంగళవారం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాల ప్రిన్సిపాల్ సుమనతో కలిసి పాఠశాలలోని పాత యూరిన్ టాయిలెట్లు, ఇండివిడ్యువల్ లెట్రిన్ పిట్స్‌ను పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న వసతుల పరిస్థితి, విద్యార్థినులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల అవసరాలకు అనుగుణంగా కొత్త యూరిన్ టాయిలెట్లు, ఇండివిడ్యువల్ లెట్రిన్ పిట్స్ నిర్మాణానికి అవసరమైన పనులను త్వరితగతిన చేపట్టేందుకు కాంట్రాక్టర్‌తో చర్చించారు. పాఠశాల ప్రిన్సిపాల్‌తో సమన్వయం చేసుకుని అవసరమైన నిర్మాణ పనులను గుర్తించి, వాటికి సంబంధించిన అంచనా వ్యయాన్ని (ఎస్టిమేషన్) త్వరగా సిద్ధం చేసి అందించాలని కాంట్రాక్టర్‌ను హరీష్ బాబు కోరారు. ఎస్టిమేషన్ అందిన వెంటనే నిర్మాణ పనులను ముందుకు తీసుకెళ్లేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థినుల భద్రతను దృష్టిలో ఉంచుకుని పాఠశాల ఎదురుగా రెండు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని హరీష్ బాబు



మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పాఠశాల వద్ద విద్యార్థినుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా, వాహనాల వేగాన్ని నియంత్రించేలా అవసరమైన చర్యలు త్వరగా చేపట్టాలని సూచించారు. విద్యార్థినులు తమ సమస్యలను మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే స్పందించి, వాటి పరిష్కారానికి చర్యలు ప్రారంభించడంపై పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థినులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు, వారి భద్రతకు ప్రాధాన్యతనిస్తూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు మంత్రి సత్యకుమార్ యాదవ్ కృషి చేస్తున్నారని హరీష్ బాబు తెలిపారు.

జిల్లా ఎస్పీ పి.జగదీష్ IPS ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతపై చర్యలు

-జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు.... ఉల్లంఘనలపై చర్యలు

అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, సెప్టెంబర్ 29 :

జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు మరియు ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ పి.జగదీష్ IPS ఆదేశాల మేరకు ఈరోజు సాయంత్రం అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ వినియోగించుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం, వేగంగా డ్రైవింగ్ చేయడం, మొబైల్ ఫోన్ ఉపయోగించడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయని



హెచ్చరించారు. అలాగే..రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని ప్రజలకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా



ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, ప్రజలు పోలీసులకు సహకరించి రోడ్డు భద్రతకు తోడ్పడాలని పోలీసు అధికారులు కోరారు.

సార్వత్రిక ఎన్నికల స్ఫూర్తితోనే స్థానిక సంస్థల్లో విజయం సాధిద్దాం











-అనంతపురం అర్బన్ కూటమి పార్టీ నాయకుల పిలుపు

-నగరంలో కూటమి పార్టీల సర్వసభ్య సమావేశం

-ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించిన నాయకులు

-టికెట్లు ఎవరికిచ్చినా అన్ని స్థానాలు గెలిపించి చూపిస్తాం ...ఎమ్మెల్యే దగ్గుపాటి

-పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు..శ్రీనివాస్ రెడ్డి

-వైసిపికి ఓటు వేస్తే మళ్లే వినాశనమే.. ఏరాసు ప్రతాప్ రెడ్డి

-సమన్వయంతో ముందుకు సాగుదాం.. టిడిపి జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు

-అభివృద్ధి వైపు అడుగులు వేద్దాం.. బీజేపీ నాయకులు సందిరెడ్డి శ్రీనివాసులు, కొనకొండ్ల రాజేష్

అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 29 :

సార్వత్రిక ఎన్నికల స్ఫూర్తితో వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో అంతకుమించిన విజయాన్ని సాధిద్దామని అనంతపురం అర్బన్ నియోజకవర్గ కూటమి పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. అనంతపురం నగర శివారులోని ఆర్కే ఫంక్షన్ హాల్లో కూటమి పార్టీల సర్వసభ్య సమావేశం జరిగింది. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్నికల పరిశీలకుడు మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి గారు, టిడిపి జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ తో పాటు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాల గురించి నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. అలాగే ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ అనంతపురంకి కొత్తగా వచ్చిన తనను గత సార్వత్రిక ఎన్నికల్లో 23 వేల మెజార్టీతో గెలిపించడానికి ప్రధానమైన కారణం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, టిడిపి, బిజెపి, జనసేన, నాయకులేనన్నారు. ఆరోజు అందరం కలిసి అంత ఐక్యంగా పనిచేసినందు వల్లే భారీ స్థాయిలో విజయం లభించిందన్నారు. ఇప్పుడు వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికలు కూడా అదే స్ఫూర్తితోనే ముందుకు వెళ్లామని ఆయన పిలుపునిచ్చారు. గతంలో మున్సిపల్ ఎన్నికల్లో ఒక విధ్వంసపూరిత వాతావరణంలో జరిగాయని అభ్యర్థులను పోలింగ్ బూతుల నుంచి బయటకు తీసుకొచ్చి స్టేషన్ లో నిలబెట్టి వైసిపి నాయకులు ఓట్లు వేయించుకున్నారన్నారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి ఉండదని రెండేళ్లలో నగరంలో మనం ఎంతో అభివృద్ధి, సంక్షేమం చేశామని.. దాన్నే ప్రజల్లోకి తీసుకెళ్లి ఓట్లు అడుగుదామన్నారు. డివిజన్ దగ్గరనుంచి మేయర్ వరకు సీట్లు ఆశించే వారు ఎంతో మంది ఉన్నారని.. అయితే ఏ పార్టీ వారికి అధిష్టానం టికెట్ ఇచ్చినా అందరం కలిసికట్టుగా పని చేద్దామన్నారు. మొత్తం 62 డివిజన్లలోనూ విజయం సాధించేలా ముందుకు వెళ్లామన్నారు. అలాగే పంచాయతీలోని ప్రతి వార్డులో కూడా మన జెండానే ఎగరాలన్నారు. అయితే మనమంతా ఒక కుటుంబంలా ఉంటామని... కుటుంబంలో చిన్నపాటి విభేదాలు సహజంగా ఉంటాయని.. వాటిని కలిసి చర్చించుకోవాలన్నారు. ఏ సమస్య ఉన్నా మన మన మధ్యనే చర్చలు జరగాలని.. వీలైతే అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకుందామన్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు పాల్పడవద్దని దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అనంతపురం నగరంలో వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం 62 డివిజన్లలోనూ గెలిచే విధంగా కూటమి పార్టీ నాయకులు పని చేయాలని పిలుపునిచ్చారు నగరంలో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయన్నది అధిష్టానం పూర్తిగా గమనిస్తోందని దీనిని ప్రతి ఒక్కరు దృష్టిలో ఉంచుకోవాలని చెప్పారు. మన మూడు పార్టీలు ఐక్యంగా ఉన్నప్పుడు పొత్తు ధర్మం పాటించాల్సి ఉంటుందన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో సీట్లు త్యాగానికి కూడా సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. పార్టీ అధిష్టానం అన్ని పరిశీలించి ఎవరైతే సరైన అభ్యర్థి అన్నది నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఎవరికి టికెట్లు ఇచ్చినప్పటికీ కూడా అంతా సమిష్టిగా పని చేయాలన్నారు. పార్టీ వ్యతిరేక చర్యలకు ఎవరైనా పాల్పడితే తగిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. వైసిపికి కనీసం ఎక్కడా డిపాజిట్లు కూడా రానివ్వకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. పొరపాటున వైసిపి గెలిస్తే అభివృద్ధి మళ్లీ కుంటు పడుతుందన్నారు. క్షేత్రస్థాయి నుంచి ఢిల్లీ వరకు ఒకే ప్రభుత్వం ఉంటే అభివృద్ధి సాధ్యమవుతుందనే విషయాన్ని ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలన్నారు. గుజరాత్ తరహాలో నిర్దిష్టంగా 15 ఏళ్ల పాటు ఒక ప్రభుత్వ అధికారంలో ఉంటే అక్కడ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఇవి కొనసాగాలంటే వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో అలాగే ఇతర స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూటమి పార్టీలు విజయం సాధించాలని అన్నారు. ఎన్నికల పరిశీలకుడు, మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ అసలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎందుకు పెట్టారన్నది ఎవరికైనా స్పష్టత ఉందా అని నిలదీశారు. తెలుగుదేశం పార్టీ ప్రజలకు మంచి చేయాలన్న సంకల్పంతో ఆవిర్భవించిందని గుర్తు చేశారు. పార్టీ ఆవిర్భావం నుంచి ఎన్నో కార్యక్రమాలు చేసిందన్నది కూడా ఆయన వివరించారు. వైసిపి అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకే ప్రజావేదికను కూల్చారన్నారు. ముస్లిం మైనార్టీలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకుగా వాడుకుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు వారి కోసం ఈ రెండేళ్లలో అనేక కార్యక్రమాలు చేశారని వివరించారు. ముస్లింలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాట విని మరోసారి మోసపోవద్దని ఆయన సూచించారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం 62 డివిజన్లో మనం గెలవడమే కాకుండా వైసిపికి ఎక్కడా డిపాజిట్లు కూడా రాకుండా చేయాల్సిన బాధ్యత ఉందని ఏరాసు పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజేష్ గారు, రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ వైసీపీ అంటేనే కూల్చివేయడం, దోచుకుని దాచుకోవడం అని విమర్శించారు. అలాంటి పార్టీకి ఎక్కడా అవకాశం ఇవ్వకూడదని ఆయన సూచించారు. పొరపాటున కూడా వారికి అవకాశం ఇస్తే రాష్ట్రంలో మరోసారి విధ్వంసం తప్పదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, టిడిపి రాష్ట్ర కమిటీ నాయకులు తలారి ఆదినారాయణ, కొండవీటి భావన, సంగా తేజస్విని, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు సాలార్ భాష, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాపు రామచంద్రారెడ్డి, టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, టిడిపి మాజీ రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, మాజీ గ్రంథాలయ చైర్మన్ జిరాయితీ గౌస్ మోద్దిన్ టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల స్వావలంబనకు కూటమి ప్రభుత్వం అండ

-పదిమంది దివ్యాంగులకు స్కూటీల పంపిణీ.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్







అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 29 :

దివ్యాంగులు ఆత్మగౌరవంతో జీవించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తోందని తెలిపారు. అనంతపురం నియోజకవర్గంలో పదిమంది దివ్యాంగులకు స్కూటీలను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అందజేశారు. మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, టీడీపీ జోనల్ కోఆర్డినేటర్ రెడ్డప్ప శ్రీనివాస్ రెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ వూల నాగరాజు, వివిధ్న ప్రతిభావంతుల చైర్మెన్ నారాయణస్వామి తో కలిసి లబ్ధిదారులకు స్కూటీలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ..దివ్యాంగుల జీవితాల్లో చిన్న సహాయం కూడా వారికి ఎంతో పెద్ద అవకాశాన్ని కల్పిస్తుంది. స్కూటీ ద్వారా వారు తమ అవసరాల కోసం ఇతరులపై ఆధారపడకుండా స్వయంగా రాకపోకలు సాగించడంతో పాటు విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవడానికి వీలు కలుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి పరిష్కారం చూపించడమే ప్రజాప్రతినిధిగా నా ప్రధాన బాధ్యత. ముఖ్యంగా దివ్యాంగులు, వృద్ధులు, పేదలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా నిరంతరం కృషి చేస్తాను. అనంతపురం నియోజకవర్గంలో దివ్యాంగులకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. స్కూటీలు అందుకున్న దివ్యాంగులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. తమ రాకపోకలకు ఎంతో ఉపయోగపడే వాహనాలను అందించడం ద్వారా తమలో ఆత్మవిశ్వాసం పెరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, దివ్యాంగుల కుటుంబ సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

గుజరాత్ తరహాలో ప్రతి ఇంట్లో ఒక చిన్న తరహా పరిశ్రమ రావాలి

-ఎం.ఎస్.ఎం.ఈ పరిశ్రమల వృద్ధి వర్క్‌షాప్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

-హోటల్ అలెగ్జాండర్లో కార్యక్రమం.. పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా

-ఎం.ఎస్.ఎం.ఈలో మహిళా పాడుపు సంఘాల ప్రాధాన్యత ఇస్తామన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

-ప్రభుత్వం చిన్న తరహా పరిశ్రమలు ప్రోత్సహిస్తుందన్న ఎంపీ అంబికా





అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 29 :

గుజరాత్ తరహాలో ప్రతి ఇంట్లో ఒక చిన్న తరహాలో.. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలోని సప్తగిరి సర్కిల్‌లో గల అలెగ్జాండర్ హోటల్ నందు నిర్వహించిన చిన్న, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల వృద్ధి వర్క్‌షాప్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కార్పొరేషన్ డైరెక్టర్లు, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ... అనంతపురం జిల్లా అత్యంత వెనుకబడిన ప్రాంతమని, ఇక్కడి యువతకు ఉపాధి లభించాలన్నా, అభివృద్ధి చెందాలన్నా పారిశ్రామిక ప్రగతి చాలా అవసరమని స్పష్టం చేశారు. గుజరాత్ రాష్ట్రంలో ప్రతి ఇంట్లోనూ వనులు చేసుకుంటూనే ఒక చిన్న తరహా పరిశ్రమను నడుపుతుంటారని, అలాంటి సరికొత్త పారిశ్రామిక వ్యవస్థ అనంతపురం జిల్లాలో కూడా రావాలని ఆకాంక్షించారు. గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి ఇంటికీ ఒక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఉండాలనే ఉద్దేశంతో ఐటీ రంగాన్ని ప్రోత్సహించి, హైటెక్ సిటీని నిర్మించారని గుర్తుచేశారు. ఇప్పుడు అదే విజన్‌తో ప్రతి ఇంటి నుంచి ఒక ఇంటర్‌ప్రెన్యూర్ రావాలన్నదే సీఎం చంద్రబాబు ముఖ్య లక్ష్యమని, అందుకు అనుగుణంగానే ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు అనంతపురం నగరంలో నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ప్రత్యేకంగా ఎం.ఎస్.ఎం.ఈ పార్కును ఏర్పాటు చేశామని... ఈ పనులు దాదాపు పూర్తయ్యాయని ఎమ్మెల్యే వెల్లడించారు. ఇక్కడ పరిశ్రమలు స్థాపించే వారికి ప్రభుత్వ పరంగా రాయితీలు ఇస్తున్నట్లు ప్రకటించారు. విద్యుత్ కనెక్షన్లు, ఇతర వసతుల విషయంలో ఎం.ఎస్.ఎం.ఈలతో పాటు మీడియం స్కేల్, లార్జ్ స్కేల్ పరిశ్రమలకు కూడా సబ్సిడీలు ఉంటాయని చెప్పారు. ముఖ్యంగా మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ, స్వయం సహాయక సంఘాల మహిళలు పారిశ్రామిక రంగంలో ముందడుగు వేయాలని, వారికి ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు, ప్రాధాన్యత ఉంటాయన్నారు. రాయలసీమ ప్రాంతానికి గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ పెట్టుబడులు వస్తున్నాయని, గతంలో కియా మోటార్స్ సంస్థ ద్వారా దాదాపు 50వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయని వివరించారు. ఇప్పుడు అదే పంథాలో సుమారు లక్ష కోట్ల రూపాయల భారీ పెట్టుబడితో మరొక పెద్ద పరిశ్రమను ఈ ప్రాంతానికి తీసుకువస్తున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... అనంతపురం జిల్లాను పారిశ్రామికంగా నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. కేంద్రంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు, ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి, ముఖ్యంగా చిన్న తరహా పరిశ్రమలకు పెద్దపీట వేస్తున్నాయన్నారు. రాయలసీమ ప్రాంతంలో పారిశ్రామిక వృద్ధికి ఎన్నో అనుకూలతలు ఉన్నాయని, ముఖ్యంగా అనంతపురం జిల్లాలో యువతకు, మహిళలకు సరికొత్త ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి మరిన్ని నిధులు, రాయితీలు తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బ్యాంకు రుణాల మంజూరులో కానీ, సబ్సిడీల విషయంలో కానీ స్థానిక పారిశ్రామికవేత్తలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు.

ఏలేరు జలాశయంలో 38 లక్షల చేప పిల్లలు విడుదల చేసిన ఎమ్మెల్యే సత్యప్రభ

-మత్స్యశాఖ అధికారి వి కృష్ణారావు సూచనలతో ఇన్స్పెక్టర్ బి రాజేంద్ర ఆధ్వర్యంలో విడుదల





ఏలేశ్వరం,సెప్టెంబర్ 29 (కదిలించే వార్త):

కాకినాడ జిల్లా ఏలేశ్వరంలో ఉన్న ఏలేరు జలాశయం వద్ద ఆంధ్రప్రదేశ్ మత్స్యశాఖ ఆధ్వర్యంలో మేలు రకం చేప పిల్లల విడుదల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా పాల్గొని ఏలేరు జలాశయంలో 38 లక్షల చేప పిల్లలను విడుదల చేశారు. కాకినాడ జిల్లా మత్స్యశాఖ అధికారి వి కృష్ణారావు సూచనలతో, మత్స్యశాఖ ఇన్స్పెక్టర్ రాజేంద్ర ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కాకినాడ జిల్లా, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలకు చెందిన ప్రభుత్వ మత్స్య విత్తన క్షేత్రాల్లో తయారైన మేలు రకం చేప పిల్లలను జలాశయంలోకి విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. ఏలేరు జలాశయంలో చేప పిల్లలను విడుదల చేయడం ద్వారా చేపల ఉత్పత్తి పెరిగి మత్స్యకారులకు మరింత ఉపాధి లభిస్తుందని, వారి జీవనోపాధి మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఏలేరు జలాశయంలో లభించే చేపలు రుచికి ప్రసిద్ధి చెందాయని, చేపల ఉత్పత్తి పెరగడం వల్ల జలాశయం పరిసర ప్రాంత ప్రజలకు కూడా నాణ్యమైన ప్రోటీన్ ఆహారం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. వేట నిషేధ సమయంలో మత్స్యకారులు జలాశయంలో వేట నిర్వహించరాదని, చిన్న కన్ను వలలను వేటకు ఉపయోగించరాదని సూచించారు. వేట నిషేధ కాలంలో మత్స్యకారుల జీవనోపాధికి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వంతో చర్చించి అవసరమైన సహాయ సహకారాలు, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఏ శ్రీనివాసరావు, జిల్లా మత్స్యశాఖ అధికారులు వి కృష్ణారావు, కె కరుణాకర్, ఎస్సెస్సీ కోఆర్డినేటర్ సత్యనారాయణ, తహసీల్దార్ కె కీర్తి, ఆప్కాఫ్ వైస్ చైర్మన్ బలసాడి రంగారావు, నాలుగు మండలాల ఎంపీడీవోలు ఎంవిఆర్ కుమార్ బాబు, రామరాజు వర్మ, ఏలేశ్వరం మండల పార్టీ అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు, పట్టణ పార్టీ అధ్యక్షుడు మూది నారాయణస్వామి, కూటమి నాయకులు బొదిరెడ్డి గోపి, అలమండ చలమయ్య, మామిడి లలిత, మైరాల కనకారావు, జిగటావు సూరిబాబు, కర్రోతు గాంధీ, కోట్ల కృష్ణ, నూకతాటి ఈశ్వరుడు, మత్స్యశాఖ అధికారులు అనురాధాదేవి, నూకరాజు, పలువురు అధికారులు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, మత్స్యకారులు పాల్గొన్నారు.

గండేపల్లి మండలంలో ముగిసిన స్కూల్ కమిటీ ఎన్నికలు





SMC election completed. Mpups Ramayyapalem

గండేపల్లి సెప్టెంబర్ 29 (కదిలించే వార్త)

గండేపల్లి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.మండలంలోని 41 ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక పాఠశాలలు 31, ప్రాథమికోన్నత పాఠశాలలో 2, ఉన్నత పాఠశాలలు 8 సంబంధించి ఎన్నికలు నిర్వహణ ప్రభుత్వ ఉత్తర్వులు అనుసరించి జరిగింది.ఎన్నికలు సజావుగా జరగటానికి సహకరించిన గండేపల్లి మండల అభివృద్ధి అధికారి వారికి,సచివాలయ సిబ్బందికి,వంచాయతీ సెక్రెటరీలకు పోలీసు శాఖ వారికి మండల విద్యాశాఖధికారి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.మండల విద్యాశాఖ అధికారులు కె హెచ్ నాయక్ ,కె వెంకట రెడ్డి మండల విద్యాశాఖ సిబ్బంది పర్యవేక్షణలో ప్రశాంతంగా ఎన్నికలు ముగిశాయి.ఎన్నికైన సభ్యులు రెండు సంవత్సరాల పాటు తమ పదవీకాలం ఉంటుంది పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములై ప్రభుత్వ కార్యక్రమాలన్నీ కూడా పాఠశాలలో నిర్వహణ జరిగేలాగా సభ్యులందరూ కూడా పాల్గొనాలని ప్రధానోపాధ్యాయులు ఎన్నికైన సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

సూరంపాలెం గ్రామంలో 2.20 కోట్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఘన ప్రారంభం

-పల్లె పండుగ 3.0 తో జగ్గంపేటలో అభివృద్ధి పరుగులు

-ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ









గండేపల్లి,సెప్టెంబర్ 29 (కదిలించే వార్త) :

జగ్గంపేట నియోజకవర్గంలో పల్లె పండుగ 3.0 అభివృద్ధి పనులు శరవేగంగా దూసుకుపోతున్నాయి.కాకినాడ జిల్లా గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు.15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 2.20 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఆరోగ్య కేంద్రాన్ని జగ్గంపేట ఎమ్మెల్యే టీటీడీ పాలకమండలి సభ్యుడు , టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు.అనంతరం జరిగిన పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. మరో అతిథిగా జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ గండేపల్లి మండల వైస్ ఎంపీపీ కుంచె రాజా రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహన్ రావు రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు,ఇన్ఛార్జ్ డీఎంహెచ్వో డాక్టర్ చలమయ్య,ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఎస్. రాఘవరావు హాస్పిటల్ డాక్టర్ డాక్టర్ హారిత తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలను మరింత బలోపేతం చేస్తున్నామని, సూరంపాలెం పరిసర గ్రామాల ప్రజలకు ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా మెరుగైన, నాణ్యమైన వైద్యం అందుతుందని అన్నారు.వల్లె పండుగ 3.0 ద్వారా నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా రూ. 10,400 కోట్లతో ప్రతి గ్రామంలో అభివృద్ధి జాతర జరుగుతోందని అన్నారు. ముఖ్యంగా 149 పనులకు సహకారం అందించడమే వి బి జి రాంజీ పథకం ద్వారా 250 రోజులు పని దినాలు కల్పించేందుకు ఉపాధి కూలీలకు ఏర్పాటు చేస్తున్నారని అన్నారు.యువనేత నారా లోకేష్ విదేశాల నుండి భారీ పెట్టుబడులను తీసుకురావడమే కాకుండా, విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చి "అందరికీ విద్య" అనే నినాదంతో ముందుకు వెళుతున్నారని కొనియాడారు.జగ్గంపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలుపుతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పుష్కర ప్రాజెక్టు కమిటీ చైర్మన్ అడబాల భాస్కరరావు, సూరంపాలెం ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ ఉంగరాల రాము, కందుల చిట్టిబాబు ఎస్వీఎన్ అప్పలరాజు, పిల్ల చంటిబాబు, జనవరెడ్డి బాబు, మారిశెట్టి భద్రం, పాలచర్ల నాగేంద్ర చౌదరి, కుంచే రామకృష్ణ, పాలకుర్తి ఆదినారాయణ, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సూరంపాలెం బాలు, యర్రం శెట్టి బాబ్జి, జనసేన ఉభయగోదావరి జిల్లాల ప్రోగ్రాం కమిటీ కన్వీనర్ రామకుర్తి నరసింహ, గండేపల్లి ఎండిఓ, ఎమ్మార్వో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

20 సంవత్సరాల సమస్యకు కేవలం 3 నెలల్లోనే శాశ్వత పరిష్కారం







-పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి

-రూ.73.95 లక్షలతో నూతన సీసీ రోడ్డు పనులకు భూమి పూజ

-కూటమి ప్రభుత్వంతో గ్రామీణ ప్రాంతాలకు కొత్త వెలుగు..ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 29 :

20 ఏళ్ల సమస్యకు కేవలం 3 నెలల్లోనే పరిష్కారం చూపించామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా రుద్రంపేట పంచాయతీ చంద్రబాబునగర్ లోని చైతన్య కాలనీలో నూతన సిసి రోడ్డుకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు. 73.95 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల రూపు రేఖలు మారిపోతున్నాయని.. పల్లెలకు కొత్త వెలుగు వచ్చిందన్నారు. పల్లె పండుగ 3.0 లో భాగంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి మొత్తం రూ.2.35 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. వీటితో రోడ్లు, డ్రైనేజీలు నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీడవిద్యాశాఖ మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, శరవేగంగా అడుగులు వేస్తోందన్నారు. మూడు నెలల క్రితం చైతన్య కాలనీకి పింఛన్ల పంపిణీ కార్యక్రమం కోసం వచ్చినప్పుడు, స్థానిక ప్రజలు తమ కాలనీలో రోడ్లు లేక పడుతున్న ఇబ్బందులను మా దృష్టికి తెచ్చారన్నారు. గత 20 ఏళ్లుగా ఇక్కడ రోడ్డు సౌకర్యం లేదని ఆవేదన వ్యక్తం చేశారని.. ఆరోజు ఇచ్చిన మాట ప్రకారం.. కేవలం 3 నెలల స్వల్ప వ్యవధిలోనే నిధులు మంజూరు చేయించి, నేడు ఇక్కడ పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. గతంలో ఈ చైతన్య కాలనీ స్వల్ప వర్షాలకే ముంపునకు గురయ్యేదని, ఇప్పుడు కొత్తగా సీసీ రోడ్లతో పాటు పటిష్టమైన డ్రైనేజీ వ్యవస్థను కూడా నిర్మిస్తున్నందున ఆ ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన వివరించారు. ప్రజా సంక్షేమంతో పాటు గ్రామాల మౌలిక వసతుల కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందంటూ పల్లె పండుగ ప్రాధాన్యతను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దివాకర్, టిడిపి నాయకులు కోనంకి భక్తవత్సలం నాయుడు, బోయపాటి బాలప్ప, కదిరప్ప, వెంకటరాముడు, కొత్తకోట ఖానీం, ఎన్ ఎం భాష, పెద్దన్న, దబ్బర నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



జగ్గంపేటలో పల్లె పండుగ 3.0

-శెట్టిబలిజిపేటలో 3 జిఎల్ఆర్ ట్యాంకులతో సురక్షిత మంచినీటి పథకం,

-75 లక్షలతో మంతెన నీలాద్రిరాజు మార్గం ప్రారంభం

జగ్గంపేట,సెప్టెంబర్ 29 (కదిలించే వార్త) :

కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ 3.0 కార్యక్రమం జగ్గంపేట నియోజకవర్గంలో అభివృద్ధి జాతరలా సాగింది.జగ్గంపేట ఎమ్మెల్యే , టీటీడీ బోర్డు సభ్యుడు , టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా పాల్గొని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేశారు.మొదట శెట్టిబలిజిపేటలో భావారం ఫిల్టర్ వాటర్ స్కీం నుండి శుద్ధి చేసిన సురక్షితమైన తాగునీటిని ప్రజలకు అందించేందుకు ఏర్పాటు చేసిన 3 జిఎల్ఆర్ ట్యాంకులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ ట్యాంకులతో ఆ ప్రాంత ప్రజల దీర్ఘకాల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది.అనంతరం గోకవరం రోడ్డులోని బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలకు మెయిన్ రోడ్డు నుండి 75 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు.జగ్గంపేట పట్టణ ప్రముఖుడు , దాత మంతెన నీలాద్రిరాజు సేవలను గుర్తిస్తూ ఆ రోడ్డుకు మంతెన నీలాద్రిరాజు మార్గము గా నామకరణం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా 11 వేల కోట్ల రూపాయలతో పల్లె పండుగ 3.0 కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి జాతర జరుగుతోందని అన్నారు. జగ్గంపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతామని, ప్రతి గ్రామంలో మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, అడపా భరత్, రాష్ట్ర డైరెక్టర్లు పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, గెద్దాడ సత్యవేణి, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, అడబాల భాస్కరరావు, ఉంగరాల రాము, మారిశెట్టి భద్రం, కన్నబాబు, కందుల చిట్టిబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి,పాండ్రంగి రాంబాబు, వేములకొండ జోగారావు, ఎస్ఏ గపూర్ కూటమి నాయకులు, పంచాయతీ ఇంజనీరింగ్ అధికారులు, మండల అధికారులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తితో సొంత నిధులతో తుమ్మలపల్లి రమేష్ సేవా కార్యక్రమం

-ప్రతి మంగళవారం డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహణ

-ప్రతి మంగళవారం నిరుపేదలకు అన్నదానం

జగ్గంపేట,సెప్టెంబర్ 29 (కదిలించే వార్త) :

జగ్గంపేట పట్టణంలోని పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్, జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా సుమారు 500 మందికి ఉచితంగా భోజనం అందించారు. తుమ్మలపల్లి రమేష్ స్వయంగా భోజనం వడ్డిస్తూ కార్యక్రమంలో పాల్గొన్నారు.జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజాసేవా స్ఫూర్తితో ప్రతి మంగళవారం డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రమేష్ తెలిపారు. ఈ సేవా కార్యక్రమాన్ని తన సొంత నిధులతో కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.పేదలు, కూలీలు, వృద్ధులు, ప్రయాణికులు, అవసరంలో ఉన్న వారికి ఉచితంగా భోజనం అందిస్తూ వారికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తున్నామని తెలిపారు.అన్నదాన కార్యక్రమానికి వచ్చిన వారితో రమేష్ ఆప్యాయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, అభిమానులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు



ఉప్పలపాడులో లక్ష్మీ గణపతి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్

గండేపల్లి సెప్టెంబర్ 29 (కదిలించే వార్త):

జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో శ్రీ లక్ష్మీ గణపతి సరస్వతి ఆలయం 47వ వార్షికోత్సవం, గణపతి నవరాత్రులు, సంకటహర చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయం వద్ద ప్రత్యేక పూజలు, హోమాలు, అన్నదాన ప్రసాద కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు, హోమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయం వద్ద నిర్వహించిన అన్నదాన ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉప్పలపాడు గ్రామ జనసేన నాయకుడు మేడిబోయిన శ్రీను తుమ్మలపల్లి రమేష్‌కు ఘన స్వాగతం పలికి, శాలువాతో సత్కరించారు.ఆలయ వార్షికోత్సవం, గణపతి నవరాత్రుల సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు





మహిళలతోనే లంపకలోవలో ఎస్ఎంసీ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక





-చైర్మన్‌గా కింతాడ లక్ష్మి.. వైస్ చైర్మన్‌గా కక్కల దుర్గాభవాని

-లంపకలోవ ఎంవీయూపీ పాఠశాలలో ప్రత్యేకతగా స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ

-ఎమ్మెల్యే సత్యప్రభ సూచనలతో గొంతిన సురేష్, చక్కపల్లి నవీన్, గంటా చంటిబాబు ఆధ్వర్యంలో ఎన్నిక

-ఎన్నికైన పాలకవర్గానికి అభినందించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సత్యప్రభ

ప్రత్తిపాడు, సెప్టెంబర్ 29 (కదిలించే వార్త) :

ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాలతో లంపకలోవ గ్రామంలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు గొంతిన సురేష్, చక్కపల్లి నవీన్, గంటా చంటిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో ఎస్ఎంసీ చైర్మన్‌గా కింతాడ లక్ష్మి, వైస్ చైర్మన్‌గా కక్కల దుర్గాభవాని ఎన్నికయ్యారు. కమిటీలోని 12 మంది సభ్యులనూ మహిళలనే ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ఈ ఎన్నికల్లో ప్రత్యేకతగా నిలిచింది. పాఠశాల నిర్వహణలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచేలా కమిటీని పూర్తిగా మహిళలతో ఏర్పాటు చేయడం పట్ల ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజాతో పాటు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ కూటమి నాయకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజాను కలవగా, ఎమ్మెల్యే వారిని పూలమాలలతో సత్కరించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

స్థానిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయానికి సమన్వయంతో పనిచేయాలి

-కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ముందుకు సాగాలి..టిడిపి జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు

అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 29 :

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయానికి టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఎన్డీఏ కూటమి నాయకుల సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కూటమి పార్టీల మధ్య సమన్వయం మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పరస్పర సహకారంతో పనిచేయాలని సూచించారు. ప్రతి గ్రామం, మండలం, డివిజన్ స్థాయిలో కూటమి శ్రేణులను సమన్వయం చేసుకుని ఎన్నికలకు సన్నద్ధం కావాలని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా





సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని పూల నాగరాజు పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు సాగుతోందన్నారు. స్థానిక సంస్థల్లో కూడా కూటమి బలమైన పాలన అందించేలా ప్రజలతో మమేకమై పనిచేయాలని ఆయన సూచించారు. కూటమి పార్టీల మధ్య ఎలాంటి అపోహలకు తావులేకుండా పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని, ప్రతి కార్యకర్త ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జనసేన జిల్లా అధ్యక్షుడు వరుణ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్, ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, బండారు శ్రావణి శ్రీ, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, బీజేపీ నాయకులు కాపు రామచంద్రారెడ్డి, సంధి రెడ్డి శ్రీనివాసులు, జనసేన నాయకులు సాదినేని ఉదయభాను, జయరాం రెడ్డి, జయమ్మ, మణికంఠ, బాబురావు, రాజేష్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పీవీకేకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో యువతుల కోసం పీసీఓడీ అవగాహన కార్యక్రమం







అనంతపురం, విద్య, కదిలించే వార్త, సెప్టెంబర్ 29 :

అనంతపురం: పాలీసిస్టిక్ ఓవరీ డిసీజ్ (పీసీఓడీ)పై యువతులలో అవగాహన కల్పించడం, ఆరోగ్యకరమైన జీవనశైలి పద్ధతులను ప్రోత్సహించడం అనే లక్ష్యంతో పీవీకేకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలోని మహిళా సాధికారత విభాగం యువతుల కోసం ఒక అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో మొదటిగా మహిళా సాధికారత విభాగం కన్వీనర్ వై. మమత గారు మాట్లాడుతూ పిసిఒడి పైన విద్యార్థులు తీసుకోవలసినటువంటి జాగ్రత్తలను వివరిస్తూ, పీసీఓడీకి గల కారణాలు, లక్షణాలు, నివారణ చర్యలు, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ, ఒత్తిడి నిర్వహణ, సకాలంలో వైద్యుడిని సంప్రదించడం యొక్క ప్రాముఖ్యత వంటి ముఖ్యమైన అంశాలను వివరించారు. తదువరి ముఖ్య అతిథిగా విచ్చేసిన అనంతపురంలోని శ్రీ శ్రీకర హాస్పిటల్స్‌కు చెందిన గైనకాలజిస్ట్ ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ చిత్తా శ్రీ లక్ష్మితో మాట్లాడి, పీసీఓడీ, మహిళల ఆరోగ్యానికి సంబంధించిన వివిధ అంశాలపై స్పష్టత కోరారు. ఈ కార్యక్రమం విలువైన సమాచారాన్ని అందించడంతో పాటు, ఆరోగ్యకరమైన జీవనశైలి పద్ధతులను అలవర్చుకోవడానికి విద్యార్థులను ప్రోత్సహించారు. యాజమాన్యం మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రమేష్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. దీప్తి జోర్దన మరియు పరిపాలనా అధికారి డాక్టర్ కె. మనోహర్ రెడ్డి పాల్గొని, విద్యార్థులలో ఆరోగ్యం మరియు శ్రేయస్సును ప్రోత్సహించడానికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన మహిళా సాధికారత సెల్ యొక్క ప్రయత్నాలను అభినందించారు. విద్యార్థులు మరియు అధ్యాపక సభ్యుల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

ప్రమోషన్ల పేరుతో ఉద్యోగులను మభ్యపెట్టొద్దు

-సచివాలయ ఉద్యోగుల శాంతియుత నిరసనపై పోలీసు నిర్బంధాన్ని తీవ్రంగా ఖండించిన సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగేంద్ర కుమార్

అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 29 :

స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయ ఉద్యోగులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 27, ఆదివారం విజయవాడ ధర్నాచౌక్‌లో తలపెట్టిన శాంతియుత నిరసన కార్యక్రమాన్ని అడ్డుకుని, పోలీసు నిర్బంధం, అరెస్టులు, లాఠీచార్జ్‌కు పాల్పడటం దారుణమని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగేంద్ర కుమార్ తీవ్రంగా ఖండించారు. నిరసనకు అనుమతి కోరినప్పటికీ ప్రభుత్వం అనుమతి రద్దు చేసి, విజయవాడకు బయలుదేరిన ఉద్యోగులను మార్గమధ్యంలో అడ్డుకుని వందలాది మందిని అరెస్టు చేసిందన్నారు. అయినప్పటికీ ఉద్యోగులు పోలీసు ఆంక్షలను అధిగమించి ధర్నాచౌక్‌కు చేరుకుని సుమారు 11 గంటలపాటు శాంతియుతంగా నిరసన కొనసాగించారని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన పోలీసు చర్యలను ఖండిస్తూ, అనారోగ్యంతో విధుల్లో ఉన్న సీఐ అహ్మద్ ఆలీ మృతి పట్ల సీఐటీయూ సంతాపం వ్యక్తం చేసింది. ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని నాగేంద్ర కుమార్ డిమాండ్ చేశారు. నాలుగు కేటగిరీలకు జీవో నం. 244 ద్వారా ప్రమోషన్ చానల్స్ ఏర్పాటు చేసినంత మాత్రాన ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావని అన్నారు. ముఖ్యంగా శానిటేషన్ అండ్ ఎన్విరాన్‌మెంట్ సెక్రటరీలకు కేవలం గ్రేడ్ మార్పు కాకుండా తగిన హోదా, వేతనం, సర్వీస్ ప్రయోజనాలు కల్పించాలని కోరారు. సోషనల్ ఇంక్రిమెంట్లు, AAS, PRC, DA, బకాయి వేతనాలు అమలు చేయాలని, సర్వేల భారం తగ్గించాలని, జీఓ నం.11ను రద్దు చేసి జీఓ నం.5 ప్రకారం రేషనలైజేషన్‌ను పునఃసమీక్షించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులపై పెట్టిన కేసులను ఉపసంహరించి, సస్పెన్షన్లు ఎత్తివేసి, అరెస్టు చేసిన ఉద్యోగులను విడుదల చేయాలని కోరారు.



ప్రభుత్వం వెంటనే సచివాలయ ఉద్యోగుల సంఘాలతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలి. మొండి వైఖరి కొనసాగిస్తే సీఐటీయూ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఎస్. నాగేంద్ర కుమార్ హెచ్చరించారు. -- ఎస్. నాగేంద్ర కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి, సీఐటీయూ

ఏ.ఆర్.ఎస్ రేకులకుంటలో ఘనంగా అగ్రి ఎక్స్పో కిసాన్ మేళా..

అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 29 :

వ్యవసాయ శాఖ, ఆత్మ అనంతపురం మరియు వ్యవసాయ పరిశోధన స్థానం రేకులకుంట ఆధ్వర్యంలో మంగళవారం ఏ.ఆర్.ఎస్ రేకులకుంటలో అగ్రి ఎక్స్పో కిసాన్ మేళా కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్సీ దలవాయి రమాదేవి, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బల్ల పల్లవి, ఇతర ప్రజాప్రతినిధులు మరియు వ్యవసాయ అనుబంధ శాఖల జిల్లా అధికారులు, అనంతపురం జిల్లా వ్యవసాయ శాఖ సిబ్బంది, ఏఆర్ఎస్ రేకులకుంట, కె.వి.కె రెడ్డి పల్లి మరియు కె.వి.కె కళ్యాణదుర్గం శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు. ంపార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మదనపల్లిలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆలోచన మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్టోబర్ 2 తేదీన మదనవల్లిలో పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్





తో లక్ష కోట్ల రూపాయల కార్పస్ ఫండ్ తో రాయలసీమ ఇంటిగ్రేటెడ్ హార్టికల్చర్ హబ్ శంకుస్థాపన కార్యక్రమాన్ని చేస్తున్నామని తెలియజేశారు. కరువు, వెనుకబడిన అనంతపురం జిల్లాను అభివృద్ధి బాటలో పయనించడానికి కేంద్ర ప్రభుత్వం నుండి ప్రధానమంత్రి ధనధాన్య కృషి యోజన కింద నిధులు మంజూరు చేసి జిల్లా అభివృద్ధికి తోడ్పాటు చేస్తామని తెలిపారు. అధిక సంఖ్యలో శీతల గిడ్డంగులు ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు అదేవిధంగా జిల్లాలోని పండ్ల తోటల్లో ఉత్పత్తి నాణ్యతను పెంచి రాయలసీమను గ్లోబల్ హబ్ గా తయారు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తామని తెలియజేయడం జరిగినది. అగ్రి ఎక్స్పో కిసాన్ మేళలో భాగంగా వ్యవసాయ అనుబంధ శాఖల, వ్యవసాయ పరిశోధన స్థానం ప్రదర్శనశాలలు మరియు యంత్ర పరికారాలు, వివిధ వ్యవసాయ ఉత్పత్తుల కంపెనీల ప్రదర్శనశాలలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సాలు రెడ్డి, ఏపిఎంఐపీ పిడి రఘునాథరెడ్డి, ఆత్మ పిడి విద్యావతి, జిల్లా పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్చంద్, సిటీడఐఓ లక్ష్మనాయక్, ఆయా శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులు, పాల్గొన్నారు.

విజయనగర లా కాలేజ్‌లో "యువత భవితకు భరోసా" కార్యక్రమం నిర్వహణ..





-పాల్గొన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ..

అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 29 :

అనంతపురం నగరంలోని హౌసింగ్ బోర్డు వద్ద ఉన్న విజయనగర లా కాలేజ్‌లో నిర్వహించిన "యువత భవితకు భరోసా" కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని, లా విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ న్యాయ విద్య అనేది కేవలం ఒక వృత్తికి సంబంధించిన విద్య మాత్రమే కాదని, సమాజంలో న్యాయం, ధర్మం, రాజ్యాంగ విలువలను కాపాడే బాధ్యతను ప్రతి న్యాయ విద్యార్థికి అందించే గొప్ప విద్య అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ, విద్యార్థులకు మెరుగైన విద్య, ఆధునిక సౌకర్యాలు, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. గౌరవ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యార్థులను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దేలా సాంకేతిక విద్య, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమలకు అనుసంధానం వంటి అంశాలకు ప్రాధాన్యత లభిస్తోందని, యువతలో ప్రతిభను గుర్తించి, వారికి మెరుగైన





అవకాశాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ భారత రాజ్యాంగం, న్యాయ వ్యవస్థపై లోతైన అవగాహన పెంపొందించుకోవాలని, న్యాయ రంగంలో వృత్తిపరంగా ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. న్యాయవాదులు ప్రజలకు న్యాయం అందించడంలో, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తారన్నారు. వివిధ కేస్ స్టడీల ద్వారా న్యాయ వ్యవస్థ ప్రాధాన్యతను అర్థం చేసుకోవచ్చని, తప్పు చేసిన వారికి చట్ట ప్రకారం శిక్ష పడేలా చేయడంలో న్యాయవాదుల పాత్ర ఎంతో ముఖ్యమని వివరించారు. ఈ కళాశాల నుంచి గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులు ఉండటం అభినందనీయం. జూనియర్ న్యాయవాదులకు అవసరమైన మార్గదర్శకత్వాన్ని అందిస్తూ, విద్యార్థులను న్యాయ రంగంలో ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కళాశాల చేస్తున్న కృషి ప్రశంసనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫౌండర్ రామిరెడ్డి, కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ రాఘవేంద్రాచారి, సీనియర్ అడ్వకేట్ నరసింహులు, సీనియర్ లెక్చరర్ హరి, అధ్యాపకులు మరియు లా విద్యార్థులు పాల్గొన్నారు.

జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా తల్లిదండ్రుల యాజమాన్య కమిటీ' ఎన్నికలు



జగ్గంపేట సెప్టెంబర్ 29 (కదిలించే వార్త)

జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2026 సంవత్సరానికి గానూ 'తల్లిదండ్రుల యాజమాన్య కమిటీ' ఎన్నికలు మంగళవారం ప్రశాంత వాతావరణంలో, జయప్రదంగా నిర్వహించబడ్డాయి.ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఉదయం 9 గంటల నుంచి పాఠశాల ప్రాంగణంలో ఈ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది.?ఈ ఎన్నికల్లో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులందరూ ఐక్యతతో, ప్రజాస్వామ్య బద్ధంగా ఏకగ్రీవంగా సభ్యులను ఎన్నుకున్నారు. కమిటీ నిబంధనల ప్రకారం ఎస్సీ నుంచి 3o2, ఎస్టీ నుంచి 01, బీసీ నుంచి 5o5,ఓసీ నుంచి 2o1 నిష్పత్తిలో మహిళలు, పురుష సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. నూతన పాలకవర్గం: కమిటీ చైర్మన్: శ్రీమతి ఏనుగు పద్మావతి వైస్ చైర్మన్: శ్రీమతి దొండ్ల భవానీ ఈ ఎన్నికల ప్రక్రియకు మండల విద్యాశాఖాధికారి ఆర్ స్వామి పరిశీలకులుగా వ్యవహరించగా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీవీఎస్ రంగారావు ప్రిసైడింగ్/ఎన్నికల అధికారిగా బాధ్యతలు నిర్వహించారు.?ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు మల్లేశ్వరి బేగం, దాసరి బాబూరావు, వి ఎస్ ఎన్ మూర్తి,, సుబ్రహ్మణ్యం, డి పద్మావతి, ఇతర ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విశేష కృషి చేశారు.పాఠశాల యాజమాన్య కమిటీకి నూతనంగా ఎన్నికైన సభ్యులకు ఎమ్మెల్యే టీటీడీ బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూ , జ్యోతుల నవీన్ , మారిశెట్టి భద్రం,ఎస్ వి ఎన్ అప్పలరాజు,జాను మురళి, పలువురు ప్రముఖులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, క్రమశిక్షణతో కూడిన భవిష్యత్తును అందించాలని నూతన కమిటీకి ఈ సందర్భంగా సూచించారు.

గొల్లలగుంట హై స్కూల్ విద్యా కమిటీ ఎన్నికలు ఏకగ్రీవం - చైర్మన్ గా గొంప శివ రామకృష్ణ



జగ్గంపేట,సెప్టెంబర్ 29 (కదిలించే వార్త) :

జగ్గంపేట మండలం గొల్లలగుంట జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు అన్ని కులాలకు, అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇస్తూ ఏకగ్రీవంగా జరిగాయి.ఈ ఎన్నికల్లో చైర్మన్ గా గొంప శివ రామకృష్ణ, వైస్ చైర్మన్ గా గండికోట శివ గంగ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన చైర్మన్ గొంప శివ రామకృష్ణ మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామ పెద్దలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ సహకారంతో పాఠశాలను అన్ని విధాలా అభివృద్ధి చేసి విద్యార్థులకు మెరుగైన వసతులు, నాణ్యమైన విద్య అందిస్తామని హామీ ఇచ్చారు.నూతనంగా ఎన్నికైన పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులుగా గొపిల్లు వరలక్ష్మి, గంజి అప్పలరాజు, గుర్రాల నాగరాజు, కొత్తపల్లి దుర్గా భవాని, కర్రి వెంకట లక్ష్మి, పొన్నాడ సత్యవాణి, పితాని భవాని, బత్తిన రమేష్, ఇచాపవరపు పద్మావతి దేవి, కావపరపు వెంకట రమణ, కుంజం సుబ్రహ్మణ్యం ఏకగ్రీవంగా నియమితులయ్యారు. విజయం సాధించిన వారందరికీ కూటమి నాయకులు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తిరుమల రాజు మురళి రాజు, కలిదిండి శేఖర్ రాజు, కృష్ణంరాజు,పి మురళి రాజు, చిత్ర పుబాబు, ఈశ్వరరావు, కే బుజ్జి,కృష్ణుడు రేగళ్ల రమణ,సూర్యచంద్ర,వీరబాబు,పి శ్రీను, దుర్గయ్య, కాటమరాజు, గొల్లలగుంట కూటమి నాయకులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


ప్రశాంతంగా నూతన ఎస్ఎంసి సభ్యుల ఎన్నిక



పొన్నూరు, సెప్టెంబర్ 29 (కదిలించే వార్త)

గా పొన్నూరు పట్టణం లోని నేతాజీ నగర్ మున్సిపల్ హై స్కూల్ నందు ఎస్ ఎం సి ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ ఎన్నికలలో ఎస్.ఎం.సి. చైర్ పర్సన్ గా భత్తుల నాగమణి మరియు వైస్ చైర్ పర్సన్ గా ఎం. శ్రీలత ఎన్నికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాకుమాను లాజరు బాబు తెలియజేశారు. ఈ ఎన్నికల కార్యక్రమానికి పొన్నూరు ఎం.ఈ.ఓ., డి.రాజు సందర్శించి చడం జరిగింది. ఈ ఎన్నికల కార్యక్రమాన్ని పాఠశాల ఉపాధ్యాయులు సి.హెచ్. నాగ శ్రీనివాసరావు,ఎం .వి. గౌతమ్, డి.రమేష్ , ఎన్. సుధీర్ తో పాటు ఇతర ఉపాధ్యాయులు నిర్వహించారు.

సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ముక్తి హోమం ముక్తి దీపం కార్యక్రమం



అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 29 :

గత కొన్ని సంవత్సరాలుగా ఆనవాయితీగా మహాలయపక్షాలను పురస్కరించుకొని సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో గతించిన పెద్దవారిని లిపితృదేవతలను స్మరించుకుంటూ వారి కొరకు ముక్తి హోమం ముక్తి దీపం కార్యక్రమాన్ని ఈ అక్టోబర్ 4వ తేదీన మారుతీ నగర్ లోని సీతారామ ఫంక్షన్ హాల్, కోదండ రామస్వామి దేవాలయం కాంపౌండ్ జరుగును. సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను చిన్మయా మిషన్ శ్రీ ఆత్మ విరామస్వామి ఆవిష్కరించారు ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ గతించిన మన పూర్వీకులను స్మరించుకోవడం వారికి మనం ఇచ్చే నిజమైన గౌరవం అని వారి ఆశీస్సులను తప్పనిసరిగా తీసుకోవాలని అందుకొరకు మహాలయ పక్షంలో సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముక్తి హోమంలో పాల్గొనాలని ఆయన కోరారు. సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ్ సాయికుమార్ మాట్లాడుతూ మనకు శరీరం , గోత్రం, సంస్కృతి సంప్రదాయాలు, ఆస్తిపాస్తులు ఎన్నో మనకు ఇచ్చినటువంటి పూర్వీకులను స్మరించుకోవడం కొరకే ఈ మహాలయ పక్షాలు ఏర్పాటు చేశారని ఈనెల నాలుగో తేదీన మారుతి నగర్ లోని సీతారామ ఫంక్షన్ హాల్ శ్రీ కోదండరామస్వామి దేవాలయం కాంపౌండ్ నందు ఈ కార్యక్రమం జరుగును అని ఆసక్తిగలవారు డాక్టర్ విజయ సాయికుమార్ 8712345520 లో సంప్రదించవలెనని ఆయన కోరారు

రెండో రోజు ప్రజా దర్బార్





అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 29 :
అనంతపురంలో రెండవ రోజు మంగళవారం ఉదయం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహణ..– అనంతపురంలోని రాంనగర్‌లోని ఉన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఉదయం రాష్ట్ర ఆర్థిక ఒ ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీ పయ్యావుల కేశవ్ ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు, నాయకులు, కార్యకర్తలు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. – లిప్రజల నుంచి వినతులను స్వీకరించిన మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, ప్రతి సమస్యను సానుకూలంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని మంత్రివర్యులు తెలిపారు.

రాయలసీమ ఇంటిగ్రేటెడ్ హార్టికల్చర్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ వర్క్‌షాప్

-శ్రీ సత్యసాయి జిల్లాను మరింత ప్రగతిపథంలోకి తీసుకెళ్లడమే లక్ష్యం
-రూ. 1,00,000 కోట్ల ప్రాజెక్టు వ్యయంలో రైతులకు భారీ ఊరట
-'ఎల్ నినో' ప్రభావం దృష్ట్యా టార్గెట్‌తో నిమిత్తం లేకుండా ఫామ్ పాండ్స్, వీడ్ మ్యాట్ సౌకర్యాలు
-ఆంధ్రప్రదేశ్ 'ఫ్రూట్ బౌల్' గా మన జిల్లాను మరింత ముందుకు తీసుకెళ్దాం
-జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



కొత్తచెరువు, కదిలించే వార్త,సెప్టెంబర్, 29:
శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు మండలం నారేపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన "రాయలసీమ ఇంటిగ్రేటెడ్ హార్టికల్చర్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్" పై ప్రత్యేక అవగాహన వర్క్‌షాప్ ఘనంగా నిర్వహించబడింది.

-జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...
రాయలసీమ ప్రాంతం ఉద్యాన పంటలకు ప్రసిద్ధి చెందిందని, అందులోనూ శ్రీ సత్యసాయి జిల్లా వివిధ రకాల తోటవంటల సాగులో అగ్రగామిగా నిలుస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే "ఫ్రూట్ బౌల్" గా గుర్తింపు పొందిందని గౌరవ జిల్లా కలెక్టర్ గారు కొనియాడారు.రాయలసీమ ఇంటిగ్రేటెడ్ హార్టికల్చర్ ప్రాజెక్ట్ మొత్తం వ్యయం రూ. 1,00,000 కోట్లు (లక్ష కోట్లు) అని కలెక్టర్ తెలిపారు. రూ. 40,000 కోట్లు -- ప్రభుత్వ వాటారూ. 60,000 కోట్లు -- ప్రైవేట్ భాగస్వామ్య / రైతుల వాటా ఈ బృహత్తర పథకాన్ని జిల్లాలోని రైతు సోదరులందరూ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు.ప్రస్తుతం నెలకొన్న 'ఎల్ నినో' వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా, నీటి నిల్వ మరియు సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వీడ్ మ్యాట్ మరియు ఫారం పాండ్స్ ప్రాముఖ్యతను రైతులకు వివరించాలి. ల్లాలో ఎలాంటి టార్గెట్లతో నిమిత్తం లేకుండా అర్హులైన ప్రతి రైతుకూ ఈ పథకాలను విస్తృతంగా అమలు చేయాలని ఉద్యానవన శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ వర్క్‌షాప్‌లో జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్య, జిల్లా ఉద్యాన అధికారి జయకుమార్ బాబు, జిల్లా సూక్ష్మ సేద్య అధికారి దేవానంద్, జిల్లా డాట్ సెంటర్ అధికారి బాలాజీ నాయక్, అగ్రికల్చర్ కమిషనరేట్ స్పెషల్ ఆఫీసర్ మాధవి లత, కొత్తచెరువు మరియు బుక్కపట్నం మండలాల తహశీల్దార్లు, వ్యవసాయ అధికారులు, పుట్టపర్తి ఉద్యాన అధికారి నవీన్ కుమార్, అలాగే కొత్తచెరువు, బుక్కపట్నం మండలాల గ్రామ ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు.

శ్రీ సత్యసాయి జిల్లాను మాదకద్రవ్య రహితంగా మార్చడమే లక్ష్యం

-డ్రగ్స్ నివారణకు సమగ్ర కార్యాచరణ
-ఈగల్ 1972 టోల్ ఫ్రీ నంబర్‌పై విస్తృత అవగాహన కల్పించాలి
-డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు మౌనం వీడండి 1972కు కాల్ చేయండి
-'ఆపరేషన్ త్రిశూల్' పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ
- జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్



పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 29:
శ్రీ సత్యసాయి జిల్లాను మాదకద్రవ్య రహిత (డ్రగ్ ఫ్రీ) జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు మాదకద్రవ్యాల నివారణ, అవగాహన, సమన్వయ చర్యలపై నిర్వహించిన ఈగల్ కార్యాచరణ సమావేశంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో డ్రగ్స్ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రతి ప్రభుత్వ శాఖ తన వంతు బాధ్యత వహించాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో యువత డ్రగ్స్ బారిన పడకుండా విస్తృత అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ ఈగల్ విభాగానికి చెందిన 1972 టోల్ ఫ్రీ నంబర్ ను ప్రతి ఒక్కరికీ చేరువయ్యేలా బ్యానర్లు, కరపత్రాలు, ప్రచార కార్యక్రమాల ద్వారా ప్రచారం చేయాలని స్పష్టం చేశారు. డ్రగ్స్ సమాచారాన్ని గోప్యంగా అందించేందుకు ఈ నంబర్ ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'ఆపరేషన్ త్రిశూల్' ద్వారా మాదకద్రవ్యాల విక్రయదారులు, సరఫరాదారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని హెచ్చరించారు. డ్రగ్స్ రవాణా, మహిళలపై నేరాలు, రహదారి భద్రత (రోడ్ సేఫ్టీ) వంటి అంశాలపై రాజీ లేని పోరాటం సాగిస్తున్నట్లు తెలిపారు. దనంగా, జిల్లాలోని డీ–అడిక్షన్ సెంటర్‌ల ద్వారా చికిత్స పొంది సాధారణ జీవితంలోకి అడుగుపెట్టిన యువకుల వివరాలను అధికారులు ఆరా తీశారు. ప్రస్తుతం వారు ఎలాంటి వృత్తుల్లో ఉన్నారు, వారి ఆరోగ్యం ఎలా ఉందనే విషయాలపై ఈగల్ సిబ్బందితో చర్చించి, తగిన సూచనలు చేశారు. పునరావాసం పొందిన యువకులు మళ్లీ డ్రగ్స్ బారిన పడకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. సమీక్షా సమావేశం అనంతరం, జిల్లాలో మాదకద్రవ్యాల నిరోధానికి మరియు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు రూపొందించిన 'ఆపరేషన్ త్రిశూల్' ప్రచార పోస్టర్లను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ కలెక్టరేట్ వేదికగా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ఈగల్ బృందం ప్రతినిధులు పాల్గొన్నారు.



చైల్డ్ కేర్ హోమ్స్ నిర్వాహకులు మరియు సిబ్బందికి ఒకరోజు శిక్షణ కార్యక్రమం







అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 29 :
అనంతపురం జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమం ఒ సాధికారత అధికారి సాజిదా ఆదేశాల మేరకు, జిల్లా బాలల పరిరక్షణ యూనిట్ ఆధ్వర్యంలో అనంతపురం బుడ్డప్ప నగరంలోని మై భారత్ కేంద్రంలో జిల్లాలోని చైల్డ్ కేర్ హోమ్స్ నిర్వాహకులు, ఇన్‌చార్జ్‌లు, సిబ్బందికి మంగళవారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో జువెనైల్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) యాక్ట్, 2015 మరియు సంబంధిత జువెనైల్ జస్టిస్ రూల్స్ ప్రకారం చైల్డ్ కేర్ హోమ్స్ నిర్వహణ, సిఎన్‌సిపి పిల్లల కేర్ ఒ ప్రొటెక్షన్, పిల్లల వ్యక్తిగత రికార్డుల నిర్వహణ, ఆరోగ్యం మరియు విద్యకు సంబంధించిన పత్రాల నిర్వహణ, భద్రతా చర్యలు, సిడబ్ల్యుసి ఆదేశాల అమలు, పిల్లల కుటుంబ పునరేకీకరణ (=వర్శీతీథ్అశీఅ), ాూఎశీజ్‌అశీఅ, రాజూశీఅంశీతీంప్త్రఅజూ, ఖీశీర్‌వతీ ఝుతీవ మరియు ాూట్‌వతీ ఝుతీవ వంటి పునరావాస సేవలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా మిషన్ వాత్సల్య పోర్టల్‌లో పిల్లల వివరాలను నమోదు చేయడం, పిల్లల ప్రొఫైల్‌లను అప్‌డేట్ చేయడం మరియు సంబంధిత డేటాను సక్రమంగా అప్‌లోడ్ చేయడంపై సాంకేతిక శిక్షణ కూడా అందించారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ సాజిదా మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని చైల్డ్ కేర్ హోమ్స్ జెజెయాక్ట్, 2015 మరియు సంబంధిత రూల్స్ ప్రకారం నిర్దేశించిన ప్రమాణాలు, విధానాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. చైల్డ్ కేర్ హోమ్స్‌లో ఉన్న సిఎన్‌సిపి పిల్లలకు వారి అవసరాలకు అనుగుణంగా కేర్, ప్రొటెక్షన్, ఆరోగ్యం, విద్య మరియు ఇతర సేవలను సకాలంలో అందించడంతో పాటు, అర్హత కలిగిన పిల్లలకు ాూఎశీజ్‌అశీఅ, రాజూశీఅంశీతీంప్త్రఅజూ, ఖీశీర్‌వతీ ఝుతీవ మరియు ాూట్‌వతీ ఝుతీవ వంటి పునరావాస అవకాశాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. డిపిఓ ఖలీల్ మాట్లాడుతూ, చైల్డ్ కేర్ హోమ్స్‌లో నిర్వహించాల్సిన రికార్డులు, రిజిస్టర్లు, పిల్లల వ్యక్తిగత ఫైళ్లు, ఆరోగ్యం, విద్య మరియు ఇతర సంబంధిత రికార్డులను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. పిల్లల భద్రతకు సంబంధించిన అవసరమైన సేఫ్టీ మెజర్స్ మరియు చైల్డ్ ప్రొటెక్షన్ స్టాండర్డ్స్ పాటించాలని, పిల్లవాడు హోమ్‌లో ప్రవేశించినప్పటి నుండి సిడబ్ల్యుసి ఆదేశాల అమలు, కుటుంబానికి =వర్శీతీథ్అశీఅ, ాూఎశీజ్‌అశీఅ, ఖీశీర్‌వతీ ఝుతీవ తదితర ప్రక్రియల వరకు ప్రతి దశలో నిర్దేశిత విధానాలను పాటించాలని వివరించారు. చైల్డ్ కేర్ హోమ్స్‌లో దీర్ఘకాలంగా ఉంటున్న పిల్లలను గుర్తించి, తల్లిదండ్రులు లేదా గార్డియన్లు పిల్లలను సందర్శించని సందర్భాల్లో వారి వివరాలను ఎప్పటికప్పుడు డిసిపిఓ మరియు సిడబ్ల్యుసి దృష్టికి తీసుకువచ్చి, పిల్లలకు అవసరమైన తదుపరి కేర్ మరియు ప్రొటెక్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. డిసిపిఓ మంజునాథ్ మాట్లాడుతూ, చైల్డ్ కేర్ హోమ్స్‌లో ఉన్న పిల్లలకు సంబంధించిన ఆరోగ్యం, విద్య, ఆధార్, బర్త్ సర్టిఫికెట్ మరియు ఇతర అవసరమైన పత్రాలను సకాలంలో సిద్ధం చేసి, పిల్లల వ్యక్తిగత ఫైళ్లలో సక్రమంగా భద్రపరచాలని తెలిపారు. హోమ్‌లో నిర్దేశించిన మినిమం స్టాండర్డ్స్ ఆఫ్ కేర్ మరియు సేఫ్టీ మెజర్స్ తప్పనిసరిగా పాటించాలని, సిఎన్‌సిపి పిల్లలకు సంబంధించిన డేటాను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, అవసరమైన అంశాలను సిడబ్ల్యుసి దృష్టికి తీసుకువచ్చి పిల్లల కేర్ ఒ ప్రొటెక్షన్‌లో ఎటువంటి లోపాలు లేకుండా చూడాలని సూచించారు. పీఓ (ఐసి) ఎం.వెంకటేశ్వరి మాట్లాడుతూ, చైల్డ్ కేర్ హోమ్స్‌లో ఉన్న సిఎన్‌సిపి పిల్లలను సిడబ్ల్యుసి ముందు హాజరుపరిచి, నిబంధనల ప్రకారం అవసరమైన సిడబ్ల్యుసి ఆదేశాలు పొందేలా చూడాలని తెలిపారు. సిడబ్ల్యుసి ఆదేశాలతో హోమ్‌లో ఉన్న పిల్లలకు సంబంధించిన ఆధార్, బర్త్ సర్టిఫికెట్, విద్య, హెల్త్ రికార్డ్స్ తదితర పత్రాలను హోమ్ ఇన్‌చార్జ్‌లు సకాలంలో సిద్ధం చేయాలని, పిల్లలకు తగిన ఆరోగ్యం, విద్య, పోషకాహారం, రక్షణ మరియు ఇతర అవసరమైన సేవలను అందించాలని సూచించారు.అదేవిధంగా పిల్లలలో వారి ప్రతిభ, సాంస్కృతిక మరియు సామాజిక అభివృద్ధికి దోహదపడే విధంగా జాతీయ దినోత్సవాలు మరియు బాలల సంబంధిత కార్యక్రమాలను హోమ్స్‌లో నిర్వహించాలని తెలిపారు. తల్లిదండ్రులు/గార్డియన్లు పిల్లలను సందర్శించని పిల్లల వివరాలను సేకరించి, సిడబ్ల్యుసి మరియు డిసిపిఓ దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకువచ్చి, వీలైనంత వరకు పిల్లలను కుటుంబ వాతావరణానికి దగ్గర చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా మిషన్ వాత్సల్య పోర్టల్ లో పిల్లల వివరాలను నమోదు చేయడం, పిల్లల ప్రొఫైల్‌ను అప్‌డేట్ చేయడం, అవసరమైన డేటాను సక్రమంగా సబ్మిట్ చేయడం తదితర అంశాలపై సాంకేతిక సెషన్ నిర్వహించారు. పీఓ – ఎన్ఐసి చంద్రకళ మాట్లాడుతూ, చైల్డ్ కేర్ హోమ్స్‌లో ఉన్న ాతీజూప్త్రుఅ, ాఝుఅశీఅవఎ, ాబతీతీవఅవతీవఎ మరియు ఇతర సిఎన్‌సిపి పిల్లలను గుర్తించి, వారి కేసుల వివరాలను సిడబ్ల్యుసి దృష్టికి సకాలంలో తీసుకురావాలని తెలిపారు. పిల్లలు అనవసరంగా దీర్ఘకాలం సంస్థాగత సంరక్షణలో ఉండకుండా, వారి పరిస్థితి మరియు అర్హతలను బట్టి Adoption, Foster Care, Sponsorship మరియు ఇతర పునరావాస సేవలకు అనుసంధానం చేయడానికి సంబంధిత అధికారులు మరియు హోమ్స్ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.క్షణ కార్యక్రమంలోని ప్రధాన అంశాలు.. ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ప్రధానంగా : జీజీ ాచ్, 2015 మరియు జీజీ =ules ç|ᶦ◡±s+ CCI/Child Care Homes "s˪V²◡D◞ CNCP పిల్లల ఝుతీవ ఒ ాతీశీవష్అశీఅ; జఔజ ఆదేశాల ప్రకారం పిల్లల ాఎఅంంఅశీఅ మరియు ఝువ మీఖుఖుప్రవఎవత్; పిల్లల వ్యక్తిగత ఫైళ్లు, రికార్డులు, రిజిస్టర్ల నిర్వహణ;– ఎealth, Education, Aadhaar, Birth Certificate తదితర డాక్యుమెంటేషన్; పిల్లల భద్రత మరియు Minimum Standards of Care◞ తల్లిదండ్రులు/గార్డియన్లకు Restoration ç|◡ç◞ᶦj◡T◞ Adoption, Sponsorship, Foster Care eT]j◡TT After Care◞ దీర్ఘకాలంగా హోమ్‌లో ఉన్న పిల్లలను గుర్తించి వారి కేసులను జఔజ దృష్టికి తీసుకురావడం; తల్లిదండ్రులు/గార్డియన్లతో కుటుంబ సంబంధాలను బలోపేతం చేయడం; Mission Vatsalya Portalలో పిల్లల వివరాలు, ప్రొఫైల్‌లు మరియు సంబంధిత డేటా అప్‌లోడ్ చేయడం;– పిల్లల కేసులపై జఔజ, ఐజూూ మరియు జప్త్రఅశ్రీఎ ఝుతీవ ఎశీఎవం మధ్య సమన్వయం వంటి అంశాలపై అవగాహన మరియు సాంకేతిక శిక్షణ అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి మంజునాథ్, ప్రొటెక్షన్ ఆఫీసర్ (×జ) ఎం.వెంకటేశ్వరి, అనలిస్ట్ శ్రీ సమీర్, ప్రభుత్వ బాలసదనం ప్రతినిధులు రఫీమున్నీసా, అకౌంటెంట్ ఫాతిమా, శిశు గృహం మేనేజర్ భాగ్య, ఆర్డీటీ ప్రతినిధి ఆదినారాయణ, చీ+ూ జప్త్రఅశ్రీఎ ఝుతీవ ఎశీఎవం ఇన్‌చార్జ్‌లు హనుమంతు, సరళ, రాజశేఖర్, సురేష్, పుష్ప, శేఖర్ తదితరులు మరియు సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు.పిల్లల హక్కులు, రక్షణ, పునరావాసం మరియు కుటుంబ ఆధారిత సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, చైల్డ్ కేర్ హోమ్స్ అన్నీ సంబంధిత చట్టాలు, నిబంధనలు మరియు నిర్దేశిత ప్రమాణాలను పాటిస్తూ పనిచేయాలని ఈ సందర్భంగా అధికారులు సూచించారు.

రహదారి భద్రతపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం

-ప్రభుత్వ పాఠశాలల వద్ద భద్రతా చర్యలు
-ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి
-e-DAR ద్వారా ప్రమాదాల సైంటిఫిక్ విశ్లేషణ
-జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్,జిల్లా ఎస్పీ సతీష్ కుమార్



పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్,29:
మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మరియు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అధ్యక్షతన జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణ, ప్రమాదకర ప్రాంతాల గుర్తింపు, రహదారి భద్రతా చర్యలు, స్కూల్ జోన్లలో భద్రత, ద్విచక్ర వాహనదారుల హెల్మెట్ వినియోగం, వ–ణూా= అమలు తదితర అంశాలపై విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. గత జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు పురోగతిని శాఖల వారీగా సమీక్షించారు. పంచాయతీ రోడ్లు -- హైవేల అనుసంధాన ప్రాంతాల్లో భద్రత పంచాయతీ రోడ్లు ప్రధాన రహదారులు, హైవేలకు కలిసే ప్రాంతాల్లో అవసరమైన చోట్ల స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారా లేదా అనే అంశంపై సమీక్ష నిర్వహించారు. ఇటువంటి ప్రమాద అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి, అవసరమైన స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు, రోడ్ మార్కింగ్స్ తదితర భద్రతా చర్యలు చేపట్టాలని పంచాయతీ రాజ్ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల వద్ద రహదారి భద్రత జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల సమీపంలో సుమారు 306 ప్రాంతాల్లో రోడ్ సైన్లు, స్పీడ్ బ్రేకర్లు, రోడ్ మార్కింగ్స్ తదితర భద్రతా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని జిల్లా విద్యాశాఖ అధికారి సమావేశంలో వివరించారు. విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఆయా ప్రాంతాల్లో అవసరమైన రహదారి భద్రతా చర్యలను త్వరితగతిన చేపట్టాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వ–ణూా= ద్వారా ప్రమాదాల విశ్లేషణ రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన సమాచారాన్ని వ–ణూా= (Electronic Detailed Accident Repor) వ్యవస్థలో సమగ్రంగా నమోదు చేసి, ప్రమాదాల కారణాలను విశ్లేషించడం ద్వారా భవిష్యత్తులో ప్రమాదాలు మరియు ప్రాణనష్టాన్ని తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. e-DAR కు సంబంధించిన ప్రమాద సమాచారాన్ని ప్రధానంగా పోలీస్ శాఖ ద్వారా పొందుతున్నట్లు వ–ణూా= ఇన్‌చార్జి సోమ్లా నాయక్ సమావేశంలో వివరించారు. ప్రమాదం ఎలా జరిగింది, ప్రమాద తీవ్రత ఎంత, ప్రమాదానికి దారితీసిన ప్రధాన కారణాలు ఏమిటి అనే అంశాలపై సమగ్రంగా, శాస్త్రీయంగా విచారణ జరగాలని జిల్లా ఎస్పీ సూచించారు. పోలీస్, వైద్య ఒ ఆరోగ్య శాఖలతో పాటు ఇతర సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి వ–ణూా= వివరాలను సకాలంలో అప్‌డేట్ చేయాలని తెలిపారు. e-DAR నమోదు లేదా సమాచార నవీకరణకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే ఇన్‌చార్జి సోమ్లా నాయక్‌ను సంప్రదించి పరిష్కరించుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. జాతీయ రహదారులపై అనధికార పార్కింగ్‌పై చర్యలు జాతీయ రహదారులపై ప్రమాదాలకు కారణమయ్యే విధంగా అనధికార పార్కింగ్ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చీనూ× పరిధిలో ప్రతి 40 కిలోమీటర్లకు పెట్రోలింగ్ వాహనాలను ఏర్పాటు చేసి, వాటి ద్వారా నిరంతర పర్యవేక్షణ నిర్వహిస్తున్నట్లు చీనూ× అధికారి శ్రావణ్ కుమార్ తెలిపారు. అలాగే చీఎ–44పై సోమందేపల్లి, కోడికొండ ప్రాంతాల్లో అంబులెన్స్ మరియు పెట్రోలింగ్ వాహనాల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు ఉన్నట్లు చీనూ× అధికారులు వివరించారు. గత సమావేశంలో చీఎ–44పై రోడ్డు పక్కన ఉన్న డాబాలు, గ్రామాలకు వెళ్లే అప్రోచ్ రోడ్ల వద్ద తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై ఇచ్చిన ఆదేశాల అమలును కూడా సమీక్షించారు. ప్రమాదకర ప్రాంతాల్లో భద్రతా చర్యలు రహదారి భద్రతకు ఆటంకం కలిగించేలా గుర్తించిన ప్రాంతాల్లో అవసరమైన స్పీడ్ బ్రేకర్లు, రోడ్ మార్కింగ్స్ మరియు ఇతర భద్రతా చర్యలు చేపట్టినట్లు ఇజు గిడ్డయ్య సమావేశంలో వివరించారు. అన్ని శాఖల సమన్వయం, సహకారంతో జిల్లాలో రోడ్డు ప్రమాదాలు మరియు ప్రాణనష్టాన్ని తగ్గించగలిగామని జిల్లా ఎస్పీ పేర్కొంటూ సంబంధిత అధికారులను అభినందించారు. హెల్మెట్ వినియోగం తప్పనిసరి రోడ్డు ప్రమాదాల్లో ద్విచక్ర వాహనదారులే అధికంగా గాయపడటం మరియు ప్రాణాలు కోల్పోవడం జరుగుతున్న నేపథ్యంలో హెల్మెట్ వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు. ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ ప్రమాణాలకు అనుగుణమైన హెల్మెట్ తప్పనిసరిగా ధరించేలా విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా హెల్మెట్ నిబంధనల అమలుపై పోలీస్ శాఖ ద్వారా క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. మత్తు పదార్థాలను సేవించి వాహనాలు నడిపే వారిపైన జిల్లా వ్యాప్తంగా 780 కేసు లు బుక్ చేసారు అందులో 27 మందికి కోర్ట్ ద్వారా జైలు శిక్ష విధించడం అయ్యింది, అలాగే సుమారు 68 లక్షలు అపరాధ రుసుము వసూలు చేసారని ్రూ తెలిపారు. ల్లాలో రోడ్డు ప్రమాదాలు మరియు ప్రాణనష్టాన్ని మరింత తగ్గించేందుకు పోలీస్, రవాణా, =ఊదీ, చీనూ×, పంచాయతీ రాజ్, వైద్య ఒ ఆరోగ్య, విద్యాశాఖలు మరియు ఇతర సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ సూచించారు. ఈ సమావేశంలో పోలీస్, రవాణా, చీనూ×, =ఊదీ, పంచాయతీ రాజ్, వైద్య ఒ ఆరోగ్య, విద్యాశాఖ, వ–ణూా=తో పాటు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.ంంం

అక్టోబర్ 2న మదనపల్లెలో సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, పలువురు ప్రముఖుల రాక





అన్నమయ్య జిల్లా, మదనపల్లె, క్రైమ్, కదిలించే వార్త, సెప్టెంబర్ 29 :
అక్టోబర్ 2న మదనపల్లెలో సీఎం శ్రీ నారా చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్, పలువురు ప్రముఖుల రాక నేపథ్యంలో కొండామారిపల్లి హెలిప్యాడ్, బీకే పల్లి కాలనీ సభా ప్రాంగణాల్లో జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్,.. భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. వీఐపీ కాన్వాయ్, రూట్ మ్యాప్‌లపై పోలీసు యంత్రాంగం అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా రెవిన్యూ ఇతర శాఖల సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పటిష్టమైన బందోబస్తు పక్కాగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ శ్రీ శివ్ నారాయణ శర్మ ఐఏఎస్, అదనపు ఎస్పీ శ్రీ ఎం.వెంకటాద్రి, డీఎస్పీ ఎం. బుచ్చిరాజు, పోలీస్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



ఉద్యాన పంటల సాగుపై కళాజాత చైతన్య ప్రచార కార్యక్రమాలు

అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 29 :
రాయలసీమ ,ప్రకాశం, మార్కాపురం ప్రాంతాలను భారతదేశంలోనే అత్యంత కీలకమైన గ్లోబల్ హార్టికల్చర్ హబ్ గా (ప్రపంచ ఉద్యాన కేంద్రం) రూపాంతరం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అడుగులు వేస్తోంది. బృహత్తర ప్రాజెక్టు ప్రాముఖ్యతను, ప్రతిపాదిత ప్రణాళికలను ప్రజలు, రైతులు, యువతకు విస్తృతంగా అవగాహన కల్పించేందుకు రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాలు శాఖ ఆధ్వర్యంలో ఉద్యాన శాఖ సమన్వయంతో కళాజాత బృందాల ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో క్షేత్రస్థాయి లో ప్రణాళిక బద్ధంగా రూపొందించిన ఆయా గ్రామాలలో ప్రజా చైతన్య అవగాహన కార్యక్రమాలు రోజువారీగా చేపట్టడం జరిగింది. ల్లావ్యాప్తంగా సెప్టెంబర్ 30 నుండి అక్టోబర్ 9 వరకు ప్రతిరోజు సాయంత్రం ఉద్యాన శాఖ క్లస్టర్లలోని గ్రామాలలో కార్యక్రమాలు జరుగుతాయి. అందువల్ల ఈ ప్రచార అవగాహన కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరడమైనది. ఈ నేపథ్యంలో జిల్లాలో హార్టికల్చర్ హబ్ అభివృద్ధి చెందే దిశగా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఉద్దేశంతో జిల్లాలోని అన్ని నియోజకవర్గ పరిధిలో ఆయా మండలాలలో ప్రతిరోజు రెండు గ్రామాలు చొప్పున కళాబృందాలు పర్యటించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. 30-9-2026 వ తేదీ జంతలూరు, 1-10-2026 వ తేది కేశేపల్లి, నార్పల, సూరేపల్లి 2-10-2026 పెద్దపప్పూరు ముచ్చుకోట 3-10-2026 ఈదులపల్లి పాల్యం 4-10-2026 గార్లదిన్నె ఎర్రగుంట్ల 5-10-2026 చెయ్యేడు, మన్నల 6-10-2026 హంపాపురము ప్రసన్నాయపురము 7-10-2026 గొల్లా, గంగవరము -10-2026 వి కౌకుంట్ల-1, చిన్నముస్తూరు 9-10-2026 కుడేరు, గొటుకూరు పై గ్రామాలలోఉద్యాన పంటల సాగుపై కళాజాత చైతన్య ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.

బిజినెస్

మళ్లీ పెరుగనున్న సిమెంట్ ధరలు..
అక్టోబర్‌లో బస్తాకు రూ.20 వరకు పెరిగే ఛాన్స్..!



సిమెంట్ ధరలు మళ్లీ పెరగనున్నాయి. సెప్టెంబర్‌లో దేశవ్యాప్తంగా సిమెంట్ బస్తా సగటు ధర రూ.7 పెరుగగా అక్టోబర్‌లో మరో రూ.20 వరకు పెంచే అవకాశం ఉందని సెంట్రమ్ బ్రోకింగ్ నివేదిక తెలిపింది. అయితే పెంచిన ధరలను కంపెనీలు ఎంతకాలం కొనసాగిస్తాయన్నది డిమాండ్ పరిస్థితులపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నది. సెప్టెంబర్‌లో దేశవ్యాప్తంగా సిమెంట్ బస్తా సగటు ట్రేడ్ ధర రూ.356 కు చేరింది. జూలై, ఆగస్టు నెలల్లో ధరలు దాదాపు స్థిరంగా ఉండగా సెప్టెంబర్‌లో మాత్రం ధరల పెరుగుదల కనిపించింది. ట్రేడ్ సెగ్మెంట్‌తోపాటు నాన్-ట్రేడ్ విభాగంలోనూ ధరలు పెరిగాయని సెంట్రమ్ తెలిపింది. అయితే కొన్ని ప్రాంతాల్లో కంపెనీలు పెంచిన ధరల భారాన్ని డీలర్లు పూర్తిగా వినియోగదారులపై మోపలేదు. ఇదిలావుంటే పెరిగిన ఇంధన ఖర్చులు సిమెంట్ కంపెనీలపై ఒత్తిడి పెంచుతున్నాయి. దాంతో అధిక ధరలను అమలు చేసి కొనసాగించడం కంపెనీలకు మరింత కీలకంగా మారొచ్చని నివేదిక పేర్కొన్నది. రెండో త్రైమాసికంలో సిమెంట్ డిమాండ్ సాధారణ స్థాయికంటే బలహీనంగా ఉన్నప్పటికీ సీజనల్ మందగమనంతో పోలిస్తే తగ్గుదల తక్కువగానే ఉందని సెంట్రమ్ తెలిపింది. త్రైమాసికం చివర్లో కొన్ని మార్కెట్లలో నిర్మాణ కార్యకలాపాలు పుంజుకోవడంతో అక్టోబర్‌లో మరోసారి ధరలు పెంచేందుకు కంపెనీలకు అవకాశం ఏర్పడిందని పేర్కొన్నది. ప్రాంతాల వారీగా చూస్తే సెప్టెంబర్‌లో దక్షిణ భారతదేశంలో సిమెంట్ ధరలు అత్యధికంగా రూ.11 పెరిగాయి. పశ్చిమ భారతంలో రూ.9, మధ్య, తూర్పు, ఉత్తర భారతంలో ఒక్కో బస్తాపై రూ.5 చొప్పున ధరలు పెరిగాయి.

నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్.. వరుసగా రెండో రోజూ పతనం.. సెన్సెక్స్ 243 పాయింట్లు లాస్



భారతీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 242 పాయింట్లు నష్టపోగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 64 పాయింట్ల నష్టాన్ని చవిచూసింది. సెన్సెక్స్ ఉదయం 72,633.68 పాయింట్ల వద్ద నష్టాల్లోనే మొదలైంది. ఒక దశలో 700 పాయింట్ల కనిష్ట నష్టాన్ని తాకింది. చివరకు కొంచెం కోలుకుంది. ట్రేడింగ్ ముగిసే సమయానికి 242.65 పాయింట్ల నష్టంతో 72,529.07 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ కూడా 64.05 పాయింట్లు నష్టపోయి, 22,716.20 వద్ద ముగిసింది. సెనెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, ఎన్టీపీసీ, సన్‌ఫార్మా, కోటక్ మహీంద్రా బ్యాంక్, టాటా స్టీల్ షేర్లు లాభాల్లో నడిచాయి. అదానీ పోర్ట్స్ ఏకంగా 4.39 శాతం లాభపడింది. మరోవైపు హిందుస్తాన్ యునీలీవర్, టీసీఎస్, అల్ట్రాటెక్ సిమెంట్, టైటాన్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. టైటాన్ అత్యధికంగా 2.72 శాతం నష్టపోయింది. 30 ఇండెక్స్‌లో 12 షేర్లు లాభపడగా, 18 కంపెనీల షేర్లు నష్టాల్లో సాగాయి. ఎన్ఎస్ఈ నిఫ్టీ 50లో 17 షేర్లు లాభపడగా, 32 నష్టాల్లో ముగిశాయి. ఒకటి లాభనష్టాలు లేకుండా ఉంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ ఫ్లాట్‌గా ముగిసింది. 0.10 శాతం లాభపడిన రూపాయి డాలర్‌తో 95.97 వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ఔన్స్ ధర 4419 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. మరోవైపు బ్రెంట్ క్రూడాయిల్ ధర భారీగా పెరిగింది. బ్యారెల్ క్రూడాయిల్ ధర 104 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఇరాన్-అమెరికా యుద్ధం ఇంకా కొనసాగే పరిస్థితులు చమురు ధరలు

పండుగల వేళ పప్పుల ధరలకు రెక్కలు..
సామాన్యులకు చుక్కలు..!



పండుగల వేళ పప్పుల ధరలు సామాన్య ప్రజలకు షాకిస్తున్నాయి. నిత్యావసరాలైన పప్పుధాన్యాల ధరలు అమాంతం పెరిగిపోయాయి. ముఖ్యంగా శనగ కంది పెసర లాంటి పప్పుల ధరలు గత కొన్ని వారాల్లోనే చుక్కలనంటాయి. 'ఇండియన్ పల్సెస్ అండ్ గ్రెయిన్స్ అసోసియేషన్ గణాంకాల ప్రకారం కొన్ని రకాల పప్పుల హోల్‌సేల్ ధరలు గడిచిన నెల రోజుల్లోనే 11 శాతానికిపైగా పెరిగాయి. దేశంలో అత్యధికంగా వినియోగించే శనగపప్పు ధర నెల రోజుల్లో 11 శాతం, వారం రోజుల్లో 5.5 శాతం పెరిగింది. పెసరపప్పు 10.6 శాతం, కందిపప్పు 6.5 శాతం, బఠాణీ 6 శాతం మేర పెరిగాయి. గడిచిన ఏడాదితో పోలిస్తే శనగపప్పు ధర 23 శాతం, బఠాణీ 47 శాతం, మినప పప్పు ధర 24 శాతం అధికంగా ఉన్నాయి. సోమవారం నాటి రిటైల్ మార్కెట్ సగటు ధరలను పరిశీలిస్తే కిలో శనగపప్పు రూ.88.72, కందిపప్పు రూ.125.72, పెసరపప్పు రూ.112.14, మసూర్ పప్పు రూ.90.43 గా నమోదయ్యాయి. పండుగ సీజన్ కావడంతో ఇళ్లలో నిత్యావసర సరుకుల నిల్వలు పెంచుకోవడం ఈ ధరల పెరుగుదలకు తక్షణ కారణంగా కనిపిస్తున్నప్పటికీ దీని వెనుక బలమైన సరఫరా ఆందోళనలు కూడా ఉన్నాయని వ్యాపారులు, పరిశ్రమ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ముఖ్యంగా పప్పుధాన్యాలను అధికంగా పండించే మహారాష్ట్ర, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో వర్షాభావ పరిస్థితులు, నేలలో తేమ తగ్గడం వంటి కారణాలతో ఖరీఫ్ పంట దిగుబడిపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇది ప్రత్యేకంగా కందిపప్పు ఉత్పత్తిపై ప్రభావం చూపనుంది.నేలలో తేమ తగ్గడం వంటి కారణాలతో ఖరీఫ్ పంట దిగుబడిపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇది ప్రత్యేకంగా కందిపప్పు ఉత్పత్తిపై

ఫిక్సుడ్ డిపాజిట్లపై కొత్త రూల్స్.. అక్టోబర్ 1 నుంచి అమల్లోకి..!



బ్యాంకులలో ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసే పెద్ద మొత్తపు డిపాజిటర్ల కోసం ఆర్‌బీఐ కొత్త నిబంధనలను తీసుకొచ్చింది. ఈ మార్పులు వచ్చే నెల 1వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. బ్యాంకులు అందించే వడ్డీ రేట్లలో మరింత పారదర్శకత, స్థిరత్వం తీసుకురావడమే ఈ కొత్త విధానం ప్రధాన లక్ష్యమని తెలుస్తున్నది. ముఖ్యంగా రూ.3 కోట్లు అంతకంటే ఎక్కువ విలువైన టర్మ్ డిపాజిట్లను 'బల్క్ డిపాజిట్లుగా పరిగణిస్తారు. ఈ కొత్త నిబంధనలు ప్రధానంగా ఇలాంటి పెద్ద డిపాజిటర్ల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించబడ్డాయి. వచ్చే నెల 1 నుంచి షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు సహా నిర్దేశిత ఆర్థిక సంస్థలన్నీ తమ బల్క్ డిపాజిట్లపై అందించే వడ్డీ రేట్లను ప్రతి పనిదినం ఉదయం 10 గంటలలోపు అధికారిక వెబ్‌సైట్లలో ప్రచురించాలి. ఒకవేళ ఏవైనా మార్పులు చేయాల్సి వస్తే అందుకు 10 నిమిషాల గ్రేస్ పీరియడ్ ఉంటుంది. ఇంకా ముఖ్యమైన విషయం ఏమిటంటే వెబ్‌సైట్‌లో ప్రకటించిన వడ్డీ రేటునే ఆ రోజు డిపాజిట్ చేసే కస్టమర్లకు తప్పనిసరిగా చెల్లించాలి. దీనివల్ల రేట్ల విషయంలో ఎలాంటి గందరగోళానికి తావుండదు. ఇప్పటివరకు ఒకే బ్యాంకుకు చెందిన వేర్వేరు బ్రాంచ్‌లలో ఒకే రకమైన బల్క్ డిపాజిట్‌కు స్వల్పంగా వేర్వేరు వడ్డీ రేట్లు ఇచ్చే అవకాశం ఉండేది. అయితే తాజా నిబంధనలతో ఆ పద్ధతికి తెరపడింది. కొత్త నిబంధన ప్రకారం.. ఇకపై ఒకేరోజు ఒకే బ్యాంకుకు చెందిన ఏ బ్రాంచ్‌లోనైనా ఒకే రకమైన డిపాజిట్‌కు ఒకే వడ్డీ రేటును అందించాల్సి ఉంటుంది. ఇది బ్రాంచ్‌ల మధ్య వివక్షను తొలగించి, డిపాజిటర్లకు ఏకరూపతను అందిస్తుంది. ఈ కొత్త నిబంధనల వల్ల చిన్న, మధ్యతరగతి రిటైల్ డిపాజిటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆర్‌బీఐ స్పష్టంచేసింది. ఈ మార్పులు కేవలం రూ.3 కోట్లు, ఆపైన చేసే బల్క్ డిపాజిట్లకు మాత్రమే వర్తిస్తాయి. సాధారణ ఎఫ్‌డీ కస్టమర్లకు ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనలు, వడ్డీ రేట్లు యథాతథంగా కొనసాగుతాయి. ఇప్పటికే చేసిన పాత ఎఫ్‌డీలపై వాటి కాలపరిమితి ముగిసే వరకు ఒప్పందం ప్రకారం పాత వడ్డీ రేట్లే వర్తిస్తాయి. ఈ నిబంధనలు వాణిజ్య బ్యాంకులు, స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, లోకల్ ఏరియా బ్యాంకులు, పేమెంట్ బ్యాంకులు, పట్టణ సహకార

బ్యాంకులకు వర్తిస్తాయి మాత్రమే వర్తిస్తాయి. సాధారణ ఎఫ్‌డీ కస్టమర్లకు ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనలు, వడ్డీ రేట్లు యథాతథంగా కొనసాగుతాయి. ఇప్పటికే చేసిన పాత ఎఫ్‌డీలపై వాటి కాలపరిమితి ముగిసే వరకు ఒప్పందం ప్రకారం పాత వడ్డీ రేట్లే వర్తిస్తాయి. ఈ నిబంధనలు వాణిజ్య బ్యాంకులు, స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, లోకల్

సీఎస్కే దూకుడు..
కొత్త బౌలింగ్ కోచ్‌గా మాజీ పేసర్..!



ఐపీఎల్ 20వ సీజన్ వేలానికి ముందే చెన్నై సూపర్ కింగ్స్ దూకుడు పెంచింది. సుదీర్ఘ కాలం హెడ్‌కోచ్‌గా సేవలందించిన స్టీఫెన్ ఫ్లెమింగ్‌కు బైబై చెప్పేసిన సీఎస్కే.. వరసగా కొత్త కోచ్‌లను ప్రకటిస్తోంది. ఇప్పటికే ప్రధాన కోచ్‌గా భారత మాజీ పేసర్ జహీర్ ఖాన్ ఎంపికవ్వగా.. తాజాగా బౌలింగ్ కోచ్‌ను దాదాపు ఖరారు చేసింది ఫ్రాంచైజీ. టీమిండియా మాజీ పేసర్ మోహిత్ శర్మకు తమ బౌలర్లను సానబెట్టే బాధ్యత అప్పగించనుందని సమాచారం. ఐపీఎల్ మేటి జట్లలో ఒకటైన చెన్నై సూపర్ కింగ్స్ కోచ్‌ల నియామకాల్లో వేగం చూపిస్తోంది. ఇరవయ్యో సీజన్ వేలానికి ముందే కోచింగ్ సిబ్బంది ఎంపిక పూర్తి చేయాలనే ఉద్దేశంతో ఉన్న సీఎస్కే.. ధోనీ సలహాలతో కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. స్టీఫెన్ ఫ్లెమింగ్ స్థానంలో వెటరన్ జహీర్ ఖాన్‌ను హెడ్‌కోచ్‌గా తీసుకుంది. ఇప్పుడు బౌలింగ్ కోచ్ వేటను ముగిస్తూ.. ఐపీఎల్‌లో సుదీర్ఘ అనుభవజ్ఞుడైన మోహిత్ శర్మను ఖరారు చేయనుంది చెన్నై. ఈ విషయంపై సీఈవో కాశీ విశ్వనాథన్ మీడియాతో మాట్లాడుతూ తమ కోచింగ్ సిబ్బందిలో మోహిత్ భాగం కానున్నాడనే ఈ విషయాన్ని వెల్లడించాడు... 'మా హెడ్‌కోచ్ జహీర్ ఖాన్ సహాయక సిబ్బందిని ఫైనల్ చేసే పనిలో ఉన్నాడు. అతడు మోహిత్ శర్మను బౌలింగ్ కోచ్‌గా ఎంపిక చేశాడు' అని ఆయన పేర్కొన్నాడు. అయితే.. అధికారికంగా మాత్రం మోహిత్ పేరు ప్రకటించలేదు. త్వరలోనే ఎరిక్ సిమన్స్ స్థానంలో నూతన బౌలింగ్ కోచ్‌గా మోహిత్ బాధ్యతలు చేపట్టే అవకాశముంది. సీఎస్కే తదుపరి బౌలింగ్ కోచ్‌గా దాదాపు ఖరారైన మోహిత్‌ను సంప్రదించగా.. మళ్లీ చెన్నై గూటికి చేరితే తాను చాలా సంతోషిస్తానని తెలిపాడు. 'సీఎస్కేలో కుటుంబంలో చేరుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది. నాకు ఆఫర్ రాగానే ఇంకేమీ ఆలోచించలేదు. వెంటనే ఎస్ అని చెప్పేశా. నాకు సీఎస్కే చాలా ప్రత్యేకం. ధోనీ ఉన్నప్పుడు అంతా మంచిగానే జరిగింది. ఇప్పుడు మరోసారి చెన్నై గూటికి చేరడానికి ఆతృతతో ఉన్నా. ఈసారి అందరం కలిసి గొప్ప ఫలితాలు సాధిస్తాం. సీఎస్కే అభిమానులారా.. మిమ్మల్ని త్వరలోనే కలుస్తా' అని మోహిత్ పేర్కొన్నాడు. ఐపీఎల్‌లో చెన్నై తరపున డెత్ ఓవర్ స్పెషలిస్ట్‌గా విజయవంతమైన మోహిత్.. భారత్ తరపున 8 టీ20లు ఆడాడు. 2013 నుంచి 2015 వరకూ.. ఆపై 2019లో సీఎస్కేకు వచ్చేశాడు మోహిత్. ధోనీ కెప్టెన్సీలో రాటుదేలిన అతడు.. 2014లో 23 వికెట్లతో పర్పుల్ క్యాప్ అందుకున్నాడు.

స్పోర్ట్స్

రీలేలో చిరస్మరణీయ పసిడి..
ఆసియా క్రీడల్లో భారత్ హాఫ్ సెంచరీ..!





ఆసియా క్రీడల్లో భారత బృందం హాఫ్ సెంచరీ కొట్టింది. షూటర్లు, అథ్లెట్లు విజృంభించి పతకాలు కొల్లగొట్టగా పదోరోజుకు పతకాల సంఖ్య యాభై దాటింది. మంగళవారం షూటర్ నీరూ ధండా ట్రాక్ విభాగంలో స్వర్ణం అందించగా.. అథ్లెటిక్స్‌లో మహిళల రీలే టీమ్ చిరస్మరణీయ పసిడితో గర్జించింది. వీరి స్ఫూర్తితో పురుషుల రీలే జట్టు కూడా కాంస్యం గెలుపొందగా భారత్ ఖాతాలో 52వ పతకం చేరింది. ఐచీ నగోయలో జరుగుతున్న ఆసియా క్రీడల్లో వంద పతకాలు లక్ష్యంగా సాగుతున్న భారత్ హాఫ్ సెంచరీ కొట్టింది. వరసగా వెండి, కాంస్యాలకే పరిమితమైన మన అథ్లెట్లు మంగళవారం పసిడితో మెరిశారు. మహిళల 4ఐ400మీ టీమ్ ఫైనల్లో పసిడి విద్య రామరాజ్, కిరణ్ పహల్ , ప్రాచీ, పూవమ్మల బృందం అగ్రస్థానంలో నిలిచింది. అంతకుముందు మహిళల హై జంప్‌లో పూజ, పురుషుల 5వేల మీటర్ల పరుగులో గుల్వీర్ సింగ్ కాంస్యంతో మెరిశారు.

గుల్వీర్ హ్యాట్రిక్

విద్య రామరాజ్ నేతృత్వంలోని మహిళల 4ఐ400మీ టీమ్ స్వర్ణ కాంతులు వెదలజల్లిన కాసేపటికే పురుషుల రీలే టీమ్ కూడా 4ఐ400మీ విభాగంలో కంచు మోత మోగించింది. ధరమ్‌వీర్ చౌదరీ, మను ధీక్కినిల్, జై కుమార్, విశాల్ ధీన్నరసులతో కూడిన చతుష్టయం అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి 3:00.32తో లక్ష్యాన్ని పూర్తి చేసింది. దాంతో.. భారత్ ఖాతాలో 52వ పతకం చేరింది. మారథాన్ రన్నర్ గుల్వీర్ హ్యాట్రిక్ మెడల్స్(1500మీ, 10000మీ, 5000మీ) సాధించగా.. ప్రస్తుతం ఇండియా ఆరు స్వర్ణాలు, 21 రజతాలు, 25 కాంస్యాలు గెలుపొందింది. నేతృత్వంలోని మహిళల 4ఐ400మీ టీమ్ స్వర్ణ కాంతులు వెదలజల్లిన కాసేపటికే పురుషుల రీలే టీమ్ కూడా 4ఐ400మీ విభాగంలో కంచు మోత మోగించింది. ధరమ్‌వీర్ చౌదరీ, మను ధీక్కినిల్, జై కుమార్, విశాల్ ధీన్నరసులతో కూడిన చతుష్టయం అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి 3:00.32తో లక్ష్యాన్ని పూర్తి చేసింది. దాంతో.. భారత్ ఖాతాలో 52వ పతకం చేరింది. మారథాన్ రన్నర్ గుల్వీర్ హ్యాట్రిక్ మెడల్స్(1500మీ, 10000మీ, 5000మీ) సాధించగా.. ప్రస్తుతం ఇండియా ఆరు స్వర్ణాలు, 21 రజతాలు, 25 కాంస్యాలు గెలుపొందింది.

టీ20ల్లో చరణి సంచలనం.. అత్యధిక రేటింగ్‌తో 'ఆల్‌టైమ్ రికార్డు' సొంతం..!



అంతర్జాతీయ టీ20ల్లో భారత స్పిన్నర్ శ్రీచరణి చరిత్ర సృష్టించింది. ఇప్పటికే నంబర్ 1బౌలర్‌గా కొనసాగుతున్న ఈ మిస్టరీ స్పిన్నర్ అత్యధిక బౌలింగ్ రేటింగ్‌తో ఆల్‌టైమ్ రికార్డు నెలకొల్పింది. ఏడాది కాలంగా నిలకడగా రాణిస్తున్న చరణి 817 పాయింట్లతో ఆస్ట్రేలియా పేసర్‌ను దాటేసింది. ఇదివరకు టీ20 బౌలర్లలో అత్యధిక రేటింగ్ మేగన్ షట్ పేరిట ఉండేది. కానీ.. ఇటీవల మహిళల ఆసియా కప్, ఆసియా క్రీడల్లో అదరగొడుతున్న ఈ తెలుగమ్మాయికి అగ్రస్థానం దక్కింది. అంతర్జాతీయ టీ20ల్లో తిప్పేస్తున్న శ్రీ చరణి మరోసారి అత్యధిక రేటింగ్ పాయింట్లతో చరిత్ర సృష్టించింది. ఈ మధ్యే నంబర్ 1 టీ20 బౌలర్‌గా అవతరించిన ఈ తెలుగమ్మాయి కొన్ని రోజుల క్రితమే 800 పాయింట్ల క్లబ్‌లో చేరింది. తద్వారా ఈ మైలురాయిని అందుకున్న టీమిండియా తొలి బౌలర్‌గా చరణి మరో రికార్డు సొంతం చేసుకుంది. ఆసియా క్రీడల్లో రాణించిన తను.. ఏకంగా 817 పాయింట్లతో ఆల్‌టైమ్ రికార్డు నెలకొల్పింది. దాంతో.. గతంలో అత్యధికంగా 807 రేటింగ్‌తో మేగన్ షట్(ఆస్ట్రేలియా) రికార్డు కనుమరుగైంది. 2018 నవంబర్‌లో ఆసీస్ పేసర్ ఇన్నేసి రేటింగ్ పాయింట్లు సాధించింది. ఎనిమిదేళ్లు తిరిగే సరికి శ్రీ చరణి ఆమెను రెండో స్థానానికి నెట్టేసింది.

ఏడాదిలోనే నంబర్ 1

ఏడాది క్రితం అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన శ్రీ చరణి నంబర్ 1 ర్యాంక్ పట్టేసింది. నిలకడగా రాణిస్తున్న ఈ తెలుగమ్మాయి అంతర్జాతీయ టీ20 బౌలర్ల ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం సొంతం చేసుకుంది. ఇంగ్లండ్ వేదికగా జరుగుతున్న పొట్టి వరల్డ్‌కప్‌లో తిప్పేసిన ఈ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ అందర్నీ ఆశ్చర్యపరుస్తూ టాప్ ర్యాంక్‌కు ఎగబాకింది. ఇంగ్లండ్‌పై (2025 జూన్ 28న) మ్యాచ్ ద్వారా అంతర్జాతీయ పొట్టి ఫార్మాట్లో అడుగుపెట్టిన చరణి.. తన స్పిన్ మ్యాజిక్‌తో టీమిండియా విజయాల్లో కీలకవుతూనే.. వ్యక్తిగతంగా తన ర్యాంక్‌ను మెరుగుపరుచుకుంది. గతేడాది స్వదేశంలో 14 వికెట్లతో హర్మన్‌ప్రీత్ కౌర్ సేన తొలిసారి వన్డే ప్రపంచకప్ గెలవడంలో కీలకమైంది కడప బిడ్డ. తాజాగా ఆసియా కప్‌లో 12, ఆసియా క్రీడల్లో ఎనిమిది వికెట్లతో మెరిసింది చరణి.